


www.voodayam.com
Estd :1999

# వుదయం

మంగళవారం, నవంబర్ 11, 2025 | హైదరాబాద్ | సంపుటి : 26 | సంచిక :246| వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal






మంత్రి అజహరుద్దీన్ బాధ్యతల స్వీకరణ

హైదరాబాద్, నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): రాష్ట్ర మైనారిటీ వెల్ఫర్, పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రిగా సోమవారం సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన అజారుద్దీన్. అభినందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఇతర మంత్రులు, ప్రజా ప్రతినిధులు.

# ప్రముఖ కవి అందెశ్రీ ఇకలేరు..

- అస్వస్థతతో హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో కన్నుమూత
- ప్రధాని మోడీ, సీఎం రేవంత్ సహా పలువురి సంతాపం
- నేడు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు





హైదరాబాద్, నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు... అంటూ తన కలం ద్వారా ఆవేదన వ్యక్తం చేసిన ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ (అందె ఎల్లయ్య) సోమవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన వయస్సు 64 సంవత్సరాలు. సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో తీవ్ర అస్వస్థతకు గురైన అందెశ్రీని కుటుంబ సభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆయన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆయన భౌతిక కాయాన్ని కుటుంబ సభ్యులు ఆసుపత్రి నుంచి లాలాపేటలోని ఇంటికి తరలించారు. అనంతరం స్థానిక జీహెచ్ఎంసీ ఇండోర్ స్టేడియంలో అభిమానుల సందర్శనార్థం ఉంచారు.

అందెశ్రీగా పేరుగాంచిన అందె ఎల్లయ్య 1961 జులై 18న సిద్దిపేట జిల్లా రేబర్తిలోజన్మించారు. గొర్రెల కాపరిగా జీవన ప్రస్థానం ప్రారంభించిన ఆయన.. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. కాకతీయ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ'ను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రగీతంగా గుర్తించింది. ఆయనకు ఇటీవల రేవంత్ సర్కారు రూ.కోటి పురస్కారం అందించింది. ఆశు కవిత్వం చెప్పడంలో అందెశ్రీ దిట్ట. 2006లో గంగ సినిమాకు ఆయనకు నంది పురస్కారం లభించింది. 2014లో అకాడమి ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్ వరించింది. 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం అందుకున్నారు. 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథీ కృష్ణమాచార్య సాహితీ పురస్కారం లభించింది. అందెశ్రీ లోక్‌నాయక్ పురస్కారాన్ని అందుకున్నారు.

అందెశ్రీ ఆకస్మిక మృతిపట్ల ప్రధాని నరేంద్రమోడీ తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. ఆయన మరణం సాహితీ లోకానికి తీరని లోటని పేర్కొన్నారు. అందెశ్రీ మరణం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందన్నారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామన్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ సీఎం సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అందెశ్రీ మృతి పట్ల స్పీకర్ ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు సంతాపం వ్యక్తం చేశారు.

అందెశ్రీ మృతి పట్ల భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర సాధన సాంస్కృతిక ఉద్యమంలో అందెశ్రీ పాల్గొన్నారని గుర్తుచేశారు. తన పాటలతో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని పేర్కొన్నారు. అందెశ్రీ మృతిపట్ల భారత రాష్ట్ర సమితి నేతలు కేటీఆర్, హరీశ్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. కాగా అందెశ్రీకి అంత్యక్రియలను పోలీసు అధికారిక లాంఛనాలతో జరపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈమేరకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. సీఎం ఆదేశాల మేరకు మంగళవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా ఘట్ కేసర్‌లో అంత్యక్రియలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- కొనుగోళ్లను వేగవంతం చేయడానికి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి
- మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మంత్రి తుమ్మల, సీఎస్‌తో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సులో పలు ఆదేశాలు

హైదరాబాద్, నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రం ధాన్యం కొనుగోళ్లలో కొత్త మైలురాయిని అధిగమించింది. ఖరీఫ్ 2025%-%26 సీజన్‌లో ఇప్పటి వరకు 8.54 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ఎమ్‌టీ) ధాన్యం కొనుగోలు చేయబడగా, ఇది గత సంవత్సరం ఇదే సమయంలో కొనుగోలు చేసిన 3.94 లక్షల మెట్రిక్ టన్నుల కంటే రెండింతలు ఎక్కువ. నీటి పారుదల మరియు పౌర సరఫరాల మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి సోమవారం ప్రధాన కార్యదర్శి ఎస్. రామకృష్ణారావు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు మరియు పౌర సరఫరాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వాతావరణ ప్రతికూల పరిస్థితుల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం కొనుగోళ్లపై తప్పుడు ప్రచారాన్ని అరికట్టాలని మంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశానికి పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మరియు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ధాన్యం ఉత్పత్తి మరియు కొనుగోళ్లలో చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో రికార్డు నెలకొల్పిందని తెలిపారు."దేశంలో తొలిసారిగా ఒక రాష్ట్ర ప్రభుత్వం ఒకే ఖరీఫ్ సీజన్‌లో 80 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని నిర్ణయించుకుందని తెలిపారు. ఇది తెలంగాణ వ్యవసాయ రంగ బలాన్ని, రైతుల పట్ల మా ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. ఇప్పటి వరకు 3.95 లక్షల మెట్రిక్ టన్నుల సన్నాలు, 4.59 లక్షల మెట్రిక్ టన్నుల పెద్ద ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం అమ్మిన రైతుల సంఖ్య గత సంవత్సరం



55,493 మందిగా ఉండగా, ఈ ఏడాది 1,21,960 మందికి చేరిందని చెప్పారు. మొత్తం ధాన్యం కొనుగోలు విలువ రూ. 2,041.44 కోట్లు కాగా, ఇది గత సంవత్సరం రూ. 915.05 కోట్లతో పోలిస్తే రెట్టింపు. ఇందులో రూ. 832.90 కోట్లు ఇప్పటికే రైతులకు చెల్లించగా, మిగిలిన రూ. 1,208.54 కోట్లు ఆన్‌లైన్ ప్రొక్యూర్‌మెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఓపీఎంఎస్) ద్వారా నమోదు తర్వాత 48 గంటల్లో చెల్లించనున్నట్లు తెలిపారు. సన్నాల బోనస్ మొత్తం గత సంవత్సరం రూ. 43.02 కోట్ల నుండి ఈ సంవత్సరం రూ. 197.73 కోట్లకు పెరిగిందని, అందులో రూ. 35.72 కోట్లు ఇప్పటి వరకు చెల్లించామని తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులు రైతులకు సమయానికి చెల్లింపులు చేయడమే కాకుండా, తగిన నిల్వలు, రవాణా సదుపాయాలు కల్పించి, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. "ధాన్యం కొనుగోలు ప్రక్రియ సున్నితమైనది. కొనుగోలు నుండి చెల్లింపు వరకు నిరంతరంగా సజావుగా సాగాలి. ప్రతి గింజను రక్షించాలి, ప్రతి రైతుకు సమయానికి చెల్లింపు జరగాలి," అని మంత్రి సూచించారు. మంత్రి కలెక్టర్లను ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేందుకు హై అలర్ట్‌లో ఉండాలని, ధాన్యం, మొక్కజొన్న, పత్తి పంటలు నష్టపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మొండా తుఫాన్ నుండి రైతులు కొంతవరకు కోలుకుంటున్న సమయంలోనే మరో వాతావరణ వ్యవస్థ ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. "అధికారులు వేగంగా, జాగ్రత్తగా వ్యవహరించాలి. వర్షాల వల్ల లేదా పరిపాలనా ఆలస్యాల వల్ల రైతులు నష్టపోవడానికి అవకాశం ఇవ్వకూడదు," అని ఆయన హితవు పలికారు. అన్ని జిల్లాలు ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి, నిల్వ ధాన్యాన్ని త్వరగా రైస్ మిల్లులకు తరలించాలని ఆయన ఆదేశించారు. ధాన్యం తడవకుండా రక్షించేందుకు ప్రతి కొనుగోలు కేంద్రంలో తార్పాలిన్ షీట్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ప్రతిరోజు వాతావరణ హెచ్చరికలు అందజేయాలని చెప్పారు. వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని తక్షణమే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించి, బాయిల్డ్ రైస్ కోటా కేటాయింపుల కోసం ప్రతిపాదనలు పంపాలని సూచించారు. అదనంగా తగిన గోదాంలు, స్థానిక హమాలీ సిబ్బందిని సమకూర్చి కొనుగోలు ప్రక్రియ అంతరాయం లేకుండా కొనసాగించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. కలెక్టర్లు కేంద్రాలను తరచుగా పరిశీలించి, వాస్తవాలను నిర్ధారించి, ప్రజలకు నిజమైన సమాచారం అందించాలన్నారు. "ఇది రైతుల ప్రభుత్వమని, ఎటువంటి తప్పుడు ప్రచారం కూడా మా పారదర్శకతను లేదా కట్టుబాటును దెబ్బతీయలేవన్నారు. ధాన్యం కొనుగోలు సమీక్షతో పాటు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పత్తి, మొక్కజొన్న, సోయాబీన్ కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో విస్తృతంగా చర్చించారు. నవంబర్ నెలను పంటల సేకరణకు అత్యంత కీలకమైన కాలంగా పేర్కొన్నారు. మొక్కజొన్న రైతులు ఎకరాకు కొనుగోలు పరిమితిని 18.5 క్వింటాళ్ల నుండి 25 క్వింటాళ్లకు పెంచిన ప్రభుత్వ నిర్ణయంపై సంతృప్తిగా ఉన్నారని కలెక్టర్లు తెలిపారు. పత్తి కొనుగోళ్ల విషయంలో సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కొత్త ఎల్1, ఎల్2 నిబంధనల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్లు వివరించారు. దీనిపై స్పందించిన తుమ్మల నాగేశ్వరరావు, పత్తి కొనుగోళ్ల పరిమితిని ఎకరాకు 7 క్వింటాళ్ల నుండి 12 క్వింటాళ్లకు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. వర్షాల కారణంగా రంగు మారిన సోయాబీన్ పంటను కూడా కొనుగోలు చేయడానికి అనుమతించాలంటూ కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన పంపిందని ఆయన తెలిపారు.

# టెక్నో కల్చరల్ ఫెస్టివల్‌కు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

- 55 లక్షల రూ. నిధులు మంజూరు
- హైదరాబాద్ వేదికగా 'కల్చరల్ సావరినిటీ త్రూ సినిమా' ఉత్సవం
- తెలంగాణను కళలకు నిలయంగా
- సినిమా కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్: ,నవంబర్ 10(వుదయం ప్రతినిధి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ%-%నార్త్ ఈస్ట్ ఇండియా కనెక్ట్, టెక్నో%-%కల్చరల్ ఫెస్టివల్ %-% కల్చరల్ సావరినిటీ త్రూ సినిమా" అనే విభిన్న సాంస్కృతిక%-%సినిమాటోగ్రఫీ ఉత్సవం నిర్వహణకు రూ. 55 లక్షల నిధులను మంజూరు చేసిందనీ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. జి.ఓ.ఆర్.టి.నెం.1551 ప్రకారం, ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీజీఎఫ్డీసీ) ఆధ్వర్యంలో ఈ నెలలో హైదరాబాద్‌లోని ప్రసాద్ మల్టీప్లెక్స్ మరియు హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి నాయకత్వం వహిస్తున్నారు. ఆయన సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర సినీ%-%సాంస్కృతిక రంగాన్ని దేశవ్యాప్తంగా విస్తరించాలనే దిశగా ముందడుగు వేస్తోంది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...

"తెలంగాణను దేశంలోని కళ, సంస్కృతి, సినిమాటోగ్రఫీ రంగాల కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ ఫెస్టివల్ ద్వారా ఈశాన్య రాష్ట్రాలతో



సాంస్కృతిక, సృజనాత్మక బంధాలు మరింత బలపడతాయి," అన్నారు. ఈ ఫెస్టివల్‌లో జాతీయ అవార్డు గెలుచుకున్న చిత్రాల ప్రదర్శనలు, ప్యానెల్ చర్చలు, సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయి. తెలంగాణ రాష్ట్రం కల్చరల్ ఎక్స్ఛేంజ్‌కి కేంద్ర బిందువుగా ఎదుగుతున్నదని తెలిపారు.

# రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్ల విక్రయం

- 163 ప్లాట్లకు బహిరంగ వేలం -17,18 తేదీల్లో నిర్వహణ
- రిజిస్ట్రేషన్ కు ఆఖరు తేదీ నవంబరు 15

హైదరాబాద్ , నవంబర్ 11: స్వగృహ కార్పొరేషన్ ద్వారా అభివృద్ధి చేసిన లే అవుట్లలో నివాస భవనాల నిర్మాణానికి అనువైన ప్లాట్లను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు. నగరానికి సమీపంలో ఉన్న తొర్రూర్, బహాదూర్ పల్లి, కుర్మల్ గూడ ప్రాంతాల్లోని 163 ఓపెన్ ప్లాట్లను నవంబర్ 17, 18 తేదీల్లో బహిరంగ వేలం ద్వారా విక్రయిస్తున్నట్లు తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం తెలిపారు.



అవుటర్ రింగ్ రోడ్ కు అతి చేరువలోని తొర్రూర్ ప్రాంతంలో 200 %-% నుంచి 500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న125 ప్లాట్లు, కుర్మల్ గూడ లో 200-300 చదరపు గజాల విస్తీర్ణంలోని 25 ప్లాట్లు, బహదూర్ పల్లిలో 200 -1000 గజాల్లోని 13 ప్లాట్లను విక్రయానికి నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎటువంటి వివాదాలు లేని, ఈ ప్లాట్లలో తమ అభిరుచులకు అనుగుణంగా ఇండ్లను నిర్మించుకోవచ్చని, ఈ లే అవుట్లలో ఇప్పటికే మౌలిక వసతుల కల్పన కూడా పూర్తి అయ్యింది. ఈ ప్లాట్ల కొనుగోలుకు ఆసక్తి ఉన్న వారు ఈ నెల 15 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మేనేజింగ్ డైరక్టర్ వివరించారు.

పెద్ద అంబర్ పేట్ లోని అవికా కన్వెన్షన్ లో నవంబరు 17,18 తేదీల్లో తొర్రూర్ ప్రాంతంలోని 125 ప్లాట్లకు, 18 వ తేదీ మధ్యాహ్నం నుంచి బహదూర్ పల్లి, కుర్మల్ గూడల్లోని ప్లాట్లకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎండి శ్రీ గౌతమ్ పేర్కొన్నారు.

**తొర్రూర్ లో సందడి ...తరలి వస్తున్న ప్రజలు**రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఆధ్వర్యంలోని ఓపెన్ ప్లాట్ల విక్రయాలపై అనేక మంది ఆసక్తి కనపరుస్తున్నారు. తొర్రూర్ లోని ప్రాజెక్టు సైట్ లోని ప్లాట్లను స్వయంగా చూసుకుని నచ్చిన ప్లాట్ల నెంబర్లను నోట్ చేసుకుంటున్నారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాల గురించి వాకబుచేస్తూ, ఇప్పటికే ఈ లే అవుట్ లో ఇండ్లు కట్టుకుని నివసిస్తున్న వారితో మాట్లాడటం తోపాటు, ప్లాట్ల వాస్తును చూసుకుంటూ సందడి చేస్తున్నారు. తొర్రూర్ లే అవుట్ లో ఉన్న885 ప్లాట్లలో విడతల వారీగా ఇప్పటివరకు 517 ప్లాట్లను విక్రయించారు. మిగిలిన వాటిలో ప్రస్తుతం 125 ప్లాట్లకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నారు. ఈ ప్రాంతంలో గృహావసరాల భూములకున్న డిమాండ్ ఉండటంతో, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కొనుగోలుదారులు ఆసక్తి కనపరుస్తున్నారు.

# దమ్మపేట పోలీస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమం



దమ్మపేట నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): సోమవారం ఉదయం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు చైతన్యం – డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నాకాబంది నిర్వహించడం జరిగింది. యొక్క నాకాబంది నందు అన్ని రకాల వాహన తనిఖీలు చేయడం జరిగింది. ఈ యొక్క నాకాబంది నందు దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మరియు అదనపు ఎస్సైలు బాలస్వామి, రాఘవయ్య మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ యొక్క నాకాబందిని మందలపల్లి క్రాస్ రోడ్ మరియు అచ్యుతాపురం క్రాస్ రోడ్ వద్ద నిర్వహించడం జరిగింది. దమ్మపేట మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎవరైనా గంజాయి వంటి మత్తు పదార్థాలను సేవించిన మరియు రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకోబడతాయి. ప్రజలందరూ కూడా డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడానికి తమ వంతు కృషి చేయవలసిందిగా దమ్మపేట పోలీస్ వారి తరఫున కోరుచున్నాము అని. వారు తెలియజేయడం జరిగింది

# తెలంగాణ రాష్ట్రగేయ రచయిత అందెశ్రీ కి ఘన నివాళులు





జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 10(వుదయం ప్రతినిధి): మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎంపిపిఎస్ మహాదేవపూర్–2 పాఠశాలలో డా.అందెశ్రీ(అందె ఎల్లయ్య) చిత్రపటానికి సోమవారం ఉపాధ్యాయులు పూలమాలలతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు తెలంగాణ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత మాట్లాడుతూ తెలంగాణ తెలుగు సాహిత్య ప్రపంచంలో ఒక చీకటి రోజుగా నిలిచిపోనుందని డాక్టర్ అందెశ్రీ మృతి తీరని లోటని తెలంగాణ తెలుగు సాహిత్యంలో ఎన్నో గేయాలను రచించిన గొప్ప కవిగా తాను రాసిన మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు నుండి మొదలెడితే నేటి తెలంగాణ ఉద్యమం కాలంలో ఉద్యమకారులను ఉర్రూతలూగించిన జయ జయహే తెలంగాణ జననీ జయకేతనంతో ఎంతోమంది తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమ స్ఫూర్తి నింపిందనడంలో ఎలాంటి సందేహం లేదు అని అన్నారు అందుకే అందెశ్రీ మరణించిన తెలంగాణ జాతి ఉన్నంతకాలం తాను స్థిరంగా ప్రజల నాలుకల యందు తెలంగాణ గేయంగా సజీవంగా తాను బ్రతికి ఉంటాడని మరణించినా కూడా ఉద్ధవతారగా రాబోయే తరాలకు సాహిత్య వెలుగును విరజిమ్ముతూనే ఉంటాడని తెలిపారు ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయుడు రత్న తిరుపతి, పి ఆర్ టి యు తెలంగాణ మండల శాఖ అధ్యక్షులు ఎల్కటి శరత్, రామచంద్ర మూర్తి, సునీత తోపాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నవంబర్10(వుదయం ప్రతినిధి): ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఎర్రుపాలెం మండలం రేమిడిచెర్ల గ్రామానికి చెందిన గరికపాటి సరోజిని, స్థానిక పంపింగ్ వెల్ రోడ్ నుండి కొండి రేఖ, తాను ఇంటర్ చదివి, కంప్యూటర్ కోర్సు చేసినట్లు, అవుట్ సోర్సింగ్ లో ఏదైనా ఉద్యోగం ఇప్పించగలందులకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం డీఆర్డీవో, పిడి మెప్మా, జిల్లా ఉపాధి అధికారులకు తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం గ్రామం సర్వే నెం. 396లో స్మశాన వాటిక స్థల పరిష్కారం కోరుతూ కుల వివక్ష పోరాట సంఘం, ఖమ్మం జిల్లా కమిటీ దరఖాస్తు చేసుకోగా ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ కి రాస్తూ పరిశీలించి సమస్య పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఏన్కూరు మండలం, ఏన్కూరు గ్రామానికి చెందిన నున్నా సావిత్రి, తన భర్త నున్నా వెంకయ్య పేర ఉన్నటువంటి వ్యవసాయ భూమిని తనకు తెలియకుండా ఇతరుల పేర పట్టా చేశారని, వారిపై చట్టపరమైన చర్యలు మధిర మండలం నాగవరప్పాడు కు చెందిన వాడకట్టుల నాగార్జున రావు, తన పొలం సర్వే పూర్తి చేసి, సరిహద్దులను గుర్తించాలని, గట్టురాళ్లను వేయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మధిర తహసీల్దార్ కు రాస్తూ తగుచర్యలకు కలెక్టర్ ఆదేశించారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామానికి చెందిన అమరనేని అప్పయ్య, తన కుమారుల నుండి మనోవర్తి కోరుతూ దరఖాస్తు చేయగా, జిల్లా సంక్షేమ అధికారికి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 10(వుదయం ప్రతినిధి): ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార నిమిత్తం ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 41 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. సమస్యలను విని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 41 మంది దరఖాస్తుదారులతో కలెక్టర్, మీ సమస్య చెప్పండని అడిగి తెలుసుకుని దరఖాస్తు పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను సమయానికి పరిష్కరించడం అన్ని శాఖల బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా నమోదు చేసి, పరిష్కారం వరకు అధికారులు పర్యవేక్షించాలని, అవసరమైతే ఫీల్డ్ పరిశీలనలు కూడా చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ రవి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన పంటలు కొనుగోలు చేయుటకు సిద్ధంగా ఉన్నాం

-వ్యవసాయ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు.



మధిర,నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): మార్కెట్ యార్డ్ పరిధిలో మూడు మండలాల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో 40 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించుటకు కావలసిన సామాగ్రి ప్యాడి క్లీనర్,పట్టాలు, కాటాలు,మ్యాయచర్ (తేమశాతం) మెషిన్ లు పి ఎ సి ఎస్ సీఈఓ లకు,డ్వాక్రా సంఘాలకు చైర్మన్ నరసింహారావు మరియు సెక్రటరీ చంద్రశేఖర్ అందజేశారు.

# హై కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి పంపిణీ



మధిర, నవంబర్ 10 (వుదయం ప్రతినిధి):ఈ నెల 12, 13 తేదీలలో మధిర టీవీఎం పాఠశాలలో జరగనున్న ఖమ్మం జిల్లా స్థాయి పాఠశాలల వాలీబాల్ క్రీడా పోటీలకు సంబంధించిన వాలీబాల్ పోల్స్, వాలీబాల్స్‌తో పాటు విజేతలకు మెమెంటో లు ను స్థానిక హై కేర్ హాస్పిటల్స్‌కు చెందిన డాక్టర్ నవీన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి లు సోమవారం నిర్వాహకులకు అందజేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఈ పోటీల్లో ఖమ్మం జిల్లాలోని 21 మండలాల నుండి అండర్14, అండర్17 బాల,బాలికల విభాగాల్లో సుమారు 800 మంది విద్యార్థులు100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొంటున్నారని తెలిపారు. హై కేర్ హాస్పిటల్స్ క్రీడాభివృద్ధికి చేసిన సహకారాని కి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాటూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, సి. హెచ్. శ్రీహరి,మధిర మండల వ్యాయామ ఉపాధ్యాయులు వై. చిన్ని, జి. నరసింహారావు,బి. చైతన్య,డాక్టర్ వై. కోటారెడ్డి పాల్గొన్నారు.

# మర్లపాడు రింగ్ సెంటర్లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి



సత్తుపల్లి నవంబర్ 10 (వుదయం ప్రతినిధి) వేంసూర్ మండల పరిధిలోని మర్లపాడులో సెంటర్లో ఇటీవలే ప్రమాదాలు చోటు చేసుకుంటున్న సంఘటనలు కనిపిస్తున్నాయి. మండల ప్రజలు ప్రయాణించాలంటే భయభ్రాంతులకు గురవుతున్నార ని వాపోతున్నారు ఎక్కువ శాతం ప్రజలు సత్తుపల్లి నుంచి వెంకటాపురం చనుబండ నర్సాపేట విస్సన్నపేట నూజివీడు విజయవాడ ప్రాంతాలకు వెళ్లాలన్నా , అదేవిధంగా తిరువూరు నుండి సత్తుపల్లి వెళ్లాలన్నా మర్లపాడు రింగ్ సెంటర్ మీదుగా ప్రయాణిస్తుంటారు. ఉదయం సాయంత్రం మర్లపాడు రింగ్ సెంటర్ ప్రయాణికులతో రద్దీగా ఉంటుందని దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయని భయాందోళనలకు గురవుతున్నారని ప్రజలు వాపోతున్నారు. ఈ సందర్భంగా మర్లపాడు రింగ్ సెంటర్లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలని ప్రజలు పోలీసులను కోరుతున్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులను జయలక్ష్మికి అందజేసిన ఎమ్మెల్యే



గద్వాల నవంబర్ 10 (వుదయం ప్రతినిధి) సోమవారం రోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా గట్టు మండలం పరిధిలోని మాచర్ల గ్రామానికి చెందిన యం.జయలక్ష్మి %ఉ% యం. దౌలప్పకు చికిత్స నిమిత్తం మీదుగా సీఎంఆర్‌ఎఫ్ సహాయ నిధి క్రింద 60,000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సవారన్న, మాజీ సర్పంచ్ సిద్ది రామప్ప, నాయకులు ఆలీ, శ్రీనివాస్ రెడ్డి, సురేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి తవ్వకాల్లో జెసిబి సీజ్ టాక్టర్లపై చర్యలేవి.?



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 10(వుదయం ప్రతినిధి):అటవీ శాఖ భూమిలో అనుమతులు లేకుండా భారీ యంత్రాలతో మట్టి తవ్వకాలు జరిపి తరలిస్తుండగా సంబంధిత శాఖ అధికారి జెసిబి ని సీజ్ చేశారని,మట్టి రవాణా చేసిన ట్రాక్టర్ లపై చర్యలు తీసుకోవడం లేదని స్థానికంగా చర్చలు జరుగుతున్నాయి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ రేంజ్ పరిధిలోని అన్నారం బీట్ అటవీ ప్రాంతంలో గత రెండు రోజులుగా జెసిబి ద్వారా మట్టిని తవ్వకాలు జరిపి ట్రాక్టర్ల ద్వారా తరలించి గ్రామంలోని ఓ ప్రైవేటు భూమిలో డంపు చేసినట్లు సమాచారం. ఆదివారం అటవీశాఖ ఉన్నత స్థాయి అధికారులకు సమాచారం అందడంతో స్థానికంగా ఉన్న అధికారులు వెంటనే అప్రమత్తమై సంఘటన స్థలానికి వెళ్లి జెసిబి ని సీజ్ చేసి మహాదేవపూర్ ప్రభుత్వ కలప డిపోకు తరలించినట్లు సమాచారం.ఇలా ఉంటే మట్టి తవ్వకాల్లో జెసిబి తో పాటు దాదాపు 14 ట్రాక్టర్లు మట్టిని తరలించాయని ట్రాక్టర్ లపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలలో చర్చలు జరుగుతున్నాయి ఇదే కాక గత వారం రోజుల క్రితం అన్నారం బ్యారేజ్ వద్ద గల భూములలో జెసిబి ద్వారా మట్టి తవ్వకాలు జరిపి 9 ట్రాక్టర్లతో మట్టిని తరలించి అదే ప్రైవేట్ భూమిలో డంపు చేసినట్లు సమాచారం ఈ విషయం పై వుదయం ప్రతినిధి మహాదేవపూర్ రేంజ్ అధికారికి వివరణ కోరగా జెసిబిని సీజ్ చేసినట్లు తవ్వకాలు జరిపిన మట్టిపై మెజర్మెంట్ వేయడం జరుగుతుందని టక్టర్లపై విచారణ చేపడతామని సమాధానం ఇచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వ్యతిరేక వార్తల పై చర్యలను వెంటనే చేపట్టాలి
- ధాన్యం, పత్తి, మొక్కజొన్న సేకరణ సజావుగా జరగాలి
- వ్యతిరేక వార్తలు, గ్రీవెన్స్ పరిష్కారం, ధాన్య సేకరణ, వసతి గృహాల సందర్శన, ఎర్లీ చైల్డ్ రీడ్స్, రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపులపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం నవంబర్10(వుదయం ప్రతినిధి): ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, దినపత్రికలలో ప్రచురితమవుతున్న వ్యతిరేక వార్తలకు సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలపై నివేదికలు సమర్పించాలన్నారు. 83 వ్యతిరేక వార్తలకు వివిధ శాఖల నుండి తీసుకున్న చర్యల నివేదికలు రావాల్సి ఉందని, వారాంతంలోగా నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కి సంబంధించి మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ గురుకులాల, పాఠశాలల సందర్శన చేయాలన్నారు. అధికారులు మధ్యాహ్న భోజనం అక్కడే చేయాలని భోజన నాణ్యత ను పరిశీలించాలని అన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, అధికారులు ఈ దిశగా పర్యవేక్షణ చేయాలని, సమస్యలు ఉంటే దృష్టికి తేవాలని అన్నారు. భారతి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు 1 నుండి 5వ తరగతి పిల్లల్లో పఠనా శక్తిని పెంపొందించడానికి ఎర్లీ చైల్డ్ రీడ్ కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేస్తున్నామన్నారు. పిల్లల పురోగతిని యాప్ ద్వారా ప్రతి బుధవారం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు పాఠశాలల్లో ఎర్లీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ అమలు, యాప్ లో ప్రతి బుధవారం నమోదుకు పర్యవేక్షించాలని, పిల్లల పురోగతిని పరిశీలించాలని అన్నారు. ఎంత మంది పిల్లలు వర్డ్, లెటర్, వాక్యం స్థాయిలో ఉన్నది పరిశీలించి, ప్రతి పిల్లవాడు వాక్యం చదివే స్థాయికి చేరుకునేలా కార్యాచరణ చేయాలన్నారు. ఈ సమీక్ష లో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ స్థాయి క్రీడల్లో ముదిగొండ విద్యార్థుల ప్రతిభ





మధిర నవంబర్ 10(వుదయం ప్రతినిధి): ఈ నెల 6 నుండి 8 వరకు మహబూబాబాద్ జిల్లా మరిపెడలో జరిగిన 11వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల జోనల్ స్థాయి ఆటల పోటీలలో మధిర మండలం కృష్ణాపురం గ్రామంలో ఉన్న ముదిగొండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా సోమవారం గురుకులంలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.టి.రాములు అధ్యాపక ఉపాధ్యాయులతో కలిసి కబడ్డీ అండర్ 19 విభాగంలో మొదటి స్థానం, అండర్17 విభాగంలో రెండవ స్థానం, ఫుట్ బాల్ అండర్ 17 విభాగంలో మొదటి స్థానం, అథ్లెటిక్స్ విభాగం లో రెండవ స్థానం, క్యారమ్స్ లో మొదటిస్థానం లో సాధించిన విద్యార్థులకు మెడల్స్,సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బనాల సైదులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఆర్. సతీష్, ఎస్ కె మౌలాలి సీనియర్ అధ్యాపక ఉపాధ్యాయులు రామయ్య,సుధాకర్, రామాచారి, అంజయ్య, బుచ్చయ్య,శ్యామ్ సన్,కృష్ణమూర్తి, హరీ నవీన్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలో విద్యార్థినికి రెండవ బహుమతి



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 10(వుదయం ప్రతినిధి): జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలో మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని రెండవ బహుమతి పొందడం జరిగిందని పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తెలంగాణ గెజిటెడ్ హెడ్ మాస్టర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని సాగర్ల సాయి ప్రదీప్తిక జిల్లా స్థాయిలో రెండవ బహుమతి పొందడం జరిగిందని తెలిపారు పాఠశాల కు రెండవ బహుమతి వచ్చేవిధంగా పోటీలో ఇచ్చిన సాయి ప్రదీప్తిక ను గైడ్ టీచర్ గా వ్యవహరించిన ఉపాధ్యాయుడు మడక మధు ను ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి తోపాటు ఉపాధ్యాయ బృందం అభినందించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.



# ఢిల్లీ కాలుష్యంపై దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఆందోళన

న్యూఢిల్లీ: దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ జాంటీ రోడ్స్ ఢిల్లీ వాయి కాలుష్యంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో ట్వీట్ చేశారు. తన ట్వీట్ లో... ఢిల్లీ నుండి రాంచీ మార్గంలో ప్రయాణిస్తున్నానని పేర్కొన్నారు. ఢిల్లీలో ఎల్లప్పుడూ తక్కువ నాణ్యత కలిగిన గాలి ఉండటం తనను ఆందోళన పెట్టిస్తోందని చెప్పారు. సౌత్ గోవా దగ్గరలోని ఓ చిన్న మత్స్యకార గ్రామంలో నివసిస్తున్నందుకు చాలా గొప్పగా భావిస్తున్నానని పేర్కొన్నారు. అంతేకాకుండా బీచ్ లో తన పిల్లలు ఫుట్ బాల్ ఆడుతున్న మరో ఫోటోను సైతం జాంటీ రోడ్స్ షేర్ చేశారు. ఈ విధంగా మా ఇంటివద్ద సూర్యాస్తమయం ఉంటుందని పేర్కొన్నారు. తన పిల్లలు ఫుట్ బాల్ ఆడుకుంటున్నారని, కానీ ఢిల్లీలో ఇళ్లకే పరిమితం అవ్వాలని చెబుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకున్న సంగతి తెలిసిందే. దీంతో ప్రభుత్వం ఎయిర్ ఎమర్జెన్సీ ప్రకటించింది. అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని ఆదేశించింది. ప్రస్తుతం అక్కడ సగటున ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 606 పాయింట్లు నమోదవ్వగా, కొన్ని ప్రాంతాల్లో అత్యధికంగా 900 పాయింట్లకు చేరుకుంది.

# ట్రంప్ సంచలన ప్రకటన.. ప్రతి అమెరికన్‌కు 2వేల డాలర్లు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దూకుడైన టారిఫ్ విధానాన్ని సమర్థించుకుంటూ సంచలన ప్రకటన చేశారు. తన ప్రభుత్వం టారిఫ్ పన్నుల ద్వారా వసూలు చేస్తున్న ఆదాయం నుంచి త్వరలోనే ప్రతి అమెరికన్‌కు కనీసం 2వేల డాలర్ల చొప్పున పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. అయితే, అధిక ఆదాయం ఉన్న సంపన్నులకు ఈ పథకం వర్తించదని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఈ ప్రకటన చేశారు. తన టారిఫ్ విధానాన్ని విమర్శిస్తున్న వారిపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ''టారిఫ్‌లను వ్యతిరేకించేవాళ్లు మూర్ఖులు!' ' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. తన హయాంలోనే అమెరికా ప్రపంచంలోనే అత్యంత సంపన్న, గౌరవనీయమైన దేశంగా మారిందని, ద్రవ్యోల్బణం దాదాపు లేదని, స్టాక్ మార్కెట్ రికార్డు



స్థాయిలో ఉందని ఆయన చెప్పుకొచ్చారు. టారిఫ్ పన్నుల ద్వారా దేశానికి ట్రిలియన్ల కొద్దీ డాలర్ల ఆదాయం వస్తోందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ నిధులతో 37 ట్రిలియన్ డాలర్ల జాతీయ రుణాన్ని తగ్గించడం ప్రారంభిస్తామని తెలిపారు.

అదే సమయంలో ప్రజలకు డివిడెండ్ రూపంలో ఈ నగదును అందిస్తామని వివరించారు. అయితే, ఈ 2వేల డాలర్ల డివిడెండ్‌ను ప్రజలకు ఎలా పంపిణీ చేస్తారు? ఎప్పటి నుంచి ఈ పథకం అమల్లోకి వస్తుంది? వంటి వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. గత ఆగస్టులో అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ మాట్లాడుతూ.. టారిఫ్ ఆదాయాన్ని ప్రధానంగా 38.12 ట్రిలియన్ డాలర్ల జాతీయ రుణాన్ని చెల్లించేందుకే వినియోగిస్తామని చెప్పిన విషయం తెలిసిందే. మరోవైపు దాదాపు అన్ని ప్రధాన వాణిజ్య భాగస్వామ్య దేశాల నుంచి దిగుమతులపై భారీ టారిఫ్‌లను విధించడం ద్వారా ట్రంప్ తన కార్యనిర్వాహక అధికారాలను అతిక్రమించారనే ఆరోపణలపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న తరుణంలో ఈ ప్రకటన రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, ఈ న్యాయపరమైన సవాళ్లను ట్రంప్ తోసిపుచ్చారు. టారిఫ్‌లే తన బలమైన ఆర్థిక ఆయుధమని, ఈ విధానం అమెరికాను మరింత బలంగా, సంపన్నంగా, స్వతంత్రంగా మార్చిందని ఆయన పునరుద్ఘాటించారు.

# 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

పిల్లల ఆన్‌లైన్ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆస్ట్రేలియా ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 16 సంవత్సరాలలోపు వయసున్న పిల్లలు సోషల్ మీడియాను వినియోగించడంపై నిషేధం విధిస్తున్నట్లు ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ప్రకటించారు. ఈ కొత్త నిబంధన ఈ ఏడాది డిసెంబర్ 10వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. ఈ మేరకు 'ఆన్‌లైన్ సేఫ్టీ అమెండ్‌మెంట్ (సోషల్ మీడియా మినిమమ్ ఏజ్) బిల్ 2024' పేరుతో ప్రభుత్వం ఒక కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రకారం 16 ఏళ్లలోపు మైనర్లు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్, స్నాప్‌చాట్, ఎక్స్ (గతంలో ట్విట్టర్), యూట్యూబ్, రెడ్డిట్, కిక్ వంటి ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో అకౌంట్లు తెరవడం లేదా వాటిని వినియోగించడం చట్టవిరుద్ధం అవుతుంది. ఆన్‌లైన్‌లో పిల్లలు ఎదుర్కొంటున్న ప్రమాదాల నుంచి వారిని రక్షించేందుకే ఈ కఠినమైన నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ముఖ్యంగా సైబర్ బుల్లీయింగ్, హానికరమైన కంటెంట్ ప్రభావం, సోషల్ మీడియా అల్గారిథమ్‌ల వల్ల కలిగే వ్యసనం వంటి సమస్యల నుంచి పిల్లలను కాపాడటమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వ వర్గాలు వివరించాయి. ఈ నిర్ణయం ద్వారా పిల్లలకు సురక్షితమైన డిజిటల్ వాతావరణాన్ని అందించాలని ఆస్ట్రేలియా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# మా బిడ్డలెలా బతకాలి?




న్యూఢిల్లీ: దేశ రాజధానిలో కాలుష్య తీవ్రతతో గాలి నాణ్యత రోజు రోజుకూ దిగజారుతోంది. బీజేపీ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తూ ఢిల్లీ వాసులు ఆందోళనకు దిగారు. వివిధ వర్గాల ప్రజలు, తల్లిదండ్రులు, పర్యావరణ కార్యకర్తలు ఇండియా గేట్ వద్ద భారీ నిరసన చేపట్టారు. చిన్నారులతో కలిసి అనేక మంది మహిళలు హాజరై.. ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. "ప్రజా ప్రతినిధులతో సమావేశం కావాలని కోరుతున్నాం. ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కోరినప్పటికీ నిరాకరించారు. కాలుష్య తీవ్రత వల్ల చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అందుకే తల్లిదండ్రులు భారీ స్థాయిలో వీధుల్లోకి వచ్చి నిరసన చేపట్టారు" అని పర్యావరణవేత్త భావ్రీన్ ఖండారీ పేర్కొన్నారు. ప్రతి ముగ్గురు చిన్నారుల్లో ఒకరి ఊపిరితిత్తులు దెబ్బతింటున్నాయని, స్వచ్ఛమైన గాలిలో పెరిగే పిల్లలతో పోలిస్తే వీరి జీవితకాలం దాదాపు పదేండ్లు తక్కువగా ఉంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛమైన గాలిని అందించడంలో ప్రభుత్వం విఫలమైందని మరో నిరసనకారుడు ఆరోపించారు. మాజీ సీఎం షీలా దీక్షిత్ హయాంలో ఢిల్లీ 'గ్రీన్ క్యాపిటల్'గా ఉండేదని, ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాల్లో చేరిందన్నారు.

రాజకీయ నాయకులు మాత్రం బాధ్యత వహించకుండా ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారని దుయ్యబట్టారు. ఈ క్రమంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇండియా గేట్ వద్ద నిరసనలకు దిగారని పేర్కొంటూ పలువురు నిరసనకారులను అదుపులోకి తీసుకున్నట్టు పోలీసులు వెల్లడించారు.

# గాజాలో ఆగని రక్తపాతం

ఇజ్రాయిల్ తన ఉన్మాద చర్యలతో గాజాలో మళ్లీ అలజడిని సృష్టించింది. ఇజ్రాయిల్ సైన్యం దాడులను కొనసాగించింది. తాజా దాడుల్లో ముగ్గురు పాలస్తీనియన్లు మృతి చెందారు. ఇప్పటి వరకు జరిగిన దాడుల్లో మరణించిన వారి సంఖ్య 69 వేలకు పైగా చేరుకున్నది. గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ విషయాన్నివెల్లడించింది. అమెరికా మధ్యవర్తిత్వంతో గతనెల 10న కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. అయితే ఇజ్రాయిల్ మాత్రం ఈ ఒప్పందాన్ని పదేపదే ఉల్లంఘిస్తూ గాజాలో మానవహౌమానికి పాల్పడుతున్నది. గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ సమాచారం ప్రకారం.. ఇజ్రాయిల్ శనివారం జరిపిన దాడుల్లో బురైజ్ శరణార్థ శిబిరంలో ఒక పాలస్తీనా వ్యక్తి, అలాగే ఉత్తర, దక్షిణ గాజాలో మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఇక 2023 అక్టోబర్ 7 నుంచి ఇప్పటి వరకు గాజాలో మరణించిన వారి సంఖ్య 69,169కి చేరింది. కాల్పుల విరమణ అనంతరం కూడా ఇజ్రాయిల్ బలగాలు కనీసం 240 మందిని పొట్టనబెట్టుకున్నాయి. హమాస్ 2014లో గాజా యుద్ధ సమయంలో మృతి చెందిన



ఇజ్రాయిల్ అధికారి హాదర్ గోల్డిన్ మృతదేహాన్ని రఫా నగరంలో ఒక సొరంగం నుంచి వెలికి తీశారు. అదే ప్రాంతంలో ఆరుగురు పాలస్తీనా భద్రతా సభ్యుల మృతదేహాలు కూడా లభించాయని హమాస్ తెలిపింది. గాజా, ఈజిప్ట్ మధ్యనున్న రఫా సరిహద్దును అత్యవసర వైద్య సేవల కోసం తిరిగి తెరవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) పిలుపునిచ్చిన నేపథ్యంలో ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోవడం గమనార్హం. డబ్ల్యూహెచ్‌ఓ సమాచారం ప్రకారం.. ఇప్పటివరకు 4000 మంది పాలస్తీనియన్ రోగులు రఫా సరిహద్దు ద్వారా గాజాను విడిచి ఈజిప్ట్, ఇతర దేశాల్లో చికిత్స పొందారు. 16,500 మంది పేషెంట్లు విదేశాల్లో వైద్యం పొందేందుకు ఎదురు చూస్తున్నారు. ఇక పశ్చిమ తీర ప్రాంతంలో కూడా పరిస్థితులు ఉద్రిక్తంగా ఉన్నాయి. ఇజ్రాయిల్ సైనికులు, వలసదారుల దాడులు పెరిగాయి. పశ్చిమ నాబ్లస్ సమీపంలోని బీటా పట్టణంలో ఆలివ్ పంట కోయడానికి వెళ్లిన పాలస్తీనా రైతులపై ఇజ్రాయిల్ సెటిలర్లు దాడికి దిగారు. ఈ ఘటనలో రైతులతో పాటు పలువురు కార్యకర్తలు, జర్నలిస్టులపై ఇజ్రాయిల్ వలసదారులు దాడి చేశారు.

# విద్యాసంస్థల్లో వందేమాతరం గీతాలాపన తప్పనిసరి..

## యూపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం

లక్నో: రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల్లో వందేమాతరం గీతాలపన తప్పనిసరి చేస్తూ యూపీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రకటన చేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. గోరఖ్‌పూర్‌లోని గోరఖ్‌నాథ్ ఆలయంలో జనతా దర్శనం నిర్వహించిన అనంతరం యోగి సభలో ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ... వందేమాతరాన్ని వ్యతిరేకించడంలో అర్థం లేదన్నారు. దానిని వ్యతిరేకించడమే భారతదేశ విభజనకు కారణం అవుతుందని వ్యాఖ్యానించారు. వందేమాతరం పాడటం వల్ల మాతృభూమి పట్ల పౌరుల్లో భక్తి, ప్రేమ పెరుగుతాయన్నారు. వందేమాతరం గీతం పట్ల గౌరవ భావం ఉండాలని తెలిపారు. కులం, మతం, భాష పేరుతో విభజించే అంశాలను గుర్తించడం ముఖ్యం అని చెప్పారు. విభజన ఉద్దేశం రాకముందే ఆ ఆలోచనలను పూడ్చిపెట్టాలన్నారు. ఇదిలా ఉంటే 1937లో



వందేమాతరంలోని ముఖ్యమైన శ్లోకాలను తొలగించారని, ఇది దేశ విభజనకు బీజాలు వేసిందని శుక్రవారం ప్రధాని మోడీ ఆరోపించారు. మోడీ చేసిన వ్యాఖ్యల తరవాత యూపీ విద్యాసంస్థల్లో వందేమాతరం తప్పనిసరి చేయడం ఆసక్తికరంగా మారింది.

# జీ-20 సదస్సుకు అమెరికా డుమ్మా

దక్షిణాఫ్రికాలో జరిగే జీ-20 సదస్సుకు తమ అధికారులెవ్వరూ హాజరుకాబోరని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. శ్వేత జాతీయులైన రైతుల విషయంలో దక్షిణాఫ్రికా వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా తాము ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అభివృద్ధి చెందిన, వర్ధమాన ఆర్థిక వ్యవస్థల నేతలు ఈ నెల 22, 23 తేదీల్లో దక్షిణాఫ్రియాలోని జొహెన్నెస్‌బర్గ్‌లో సమావేశమవుతారు. దీనికి తాను హాజరు కావడం లేదని, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ హాజరు కావచ్చునని ట్రంప్ గతంలో చెప్పారు. అయితే వాన్స్‌తో సన్నిహితంగా ఉండే వ్యక్తి ఒకరు అసోసియేటెడ్ ప్రెస్‌తో మాట్లాడారు. దక్షిణాఫ్రికాలో జరిగే జీ-20 సదస్సుకు వాన్స్ వెళ్లడం లేదని ఆయన తెలియజేశారు. 'దక్షిణాఫ్రికాలో జీ-20 సదస్సు జరగడం పూర్తిగా అవమానకరం. డచ్, ఫ్రెంచ్, జర్మన్ సెటిలర్ల వారసులైన ఆఫ్రికన్లను చంపేస్తున్నారు. వారి భూములు, వ్యవసాయ క్షేత్రాలను చట్టవిరుద్ధంగా జప్తు చేస్తున్నారు' అని ట్రంప్ తన సామాజిక మాధ్యమ వేదికలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధంగా మానవ హక్కుల ఉల్లంఘనలు జరిగినంత కాలం అమెరికా నేతలు, అధికారులెవ్వరూ దక్షిణాఫ్రికాలో జరిగే సదస్సులకు హాజరు కాబోరని చెప్పారు. వచ్చే సంవత్సరం ఫ్లోరిడాలోని మియామీలో జీ-20 సదస్సును ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. దక్షిణాఫ్రికాను జీ-20 నుంచి తొలగించాలని ఈ వారం ప్రారంభంలో మయామీలో చేసిన ప్రసంగంలో ఆయన డిమాండ్ చేశారు. శ్వేత జాతీయులైన మైనారిటీ రైతుల పట్ల జరుగుతున్న వివక్ష, హింసను దక్షిణాఫ్రికా ప్రభుత్వం వెనకేసుకొ స్తోందని ట్రంప్ ప్రభుత్వం పదే పదే ఆరోపిస్తోంది. దేశంలోకి శరణార్థుల ప్రవేశాన్ని 7,500కు తగ్గించిన అమెరికా ప్రభుత్వం వారిలో శ్వేత జాతీయులైన దక్షిణాఫ్రికా ప్రజలకు ప్రాధాన్యత ఇస్తామని ఈ ఏడాది ప్రారంభంలో ప్రకటించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన జీ-20 విదేశాంగ మంత్రుల సమావేశాన్ని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో బహిష్కరించారు. వైవిధ్యం, సమ్మిళితం, వాతావరణ మార్పులపై దృష్టి సారించిన ఆ సమావేశపు అజెండాపై రుబియో అభ్యంతరం వ్యక్తం చేశారు.

## సంచలన ఆపరేషన్.. భారీ ఎత్తున ఉగ్ర సామాగ్రి స్వాధీనం

కశ్మీర్: జమ్మూ కశ్మీర్ పోలీసులు మరోసారి ఉగ్రవాద నెట్‌వర్క్‌పై పెద్ద దెబ్బ కొట్టారు. దేశ భద్రతను కదిలించే కుట్రను భగ్నం చేస్తూ.. ఫరీదాబాద్‌లో నిర్వహించిన ఆపరేషన్‌లో భారీ మొత్తంలో పేలుడు పదార్థం, ఆయుధాలు, మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై ఫరీదాబాద్ పోలీస్ కమిషనర్ సతేందర్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒక అసాల్ట్ రైఫిల్‌తో పాటు మూడు మ్యాగజైన్లు, 83 లైవ్ రౌండ్లు, అదనంగా ఒక పిస్టల్, ఎనిమిది లైవ్ రౌండ్లు, రెండు ఖాళీ కార్ట్రిడ్జ్‌లు, రెండు అదనపు మ్యాగజైన్లు, ఎనిమిది పెద్ద సూట్‌కేసులు, నాలుగు చిన్న సూట్‌కేసులు, ఒక బకెట్‌లో సుమారు 360 కిలోల జ్వలన పదార్థం (అమ్మోనియం నైట్రేట్ అనుమానం)లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అలాగే 20 టైమర్లు, బ్యాటరీలు, 24 రిమోట్లు, 5 కిలోల హేవీ మెటల్, వాకీటాకీ సెట్లు, ఎలక్ట్రిక్ వైర్లు, బ్యాటరీలు, ఇతర కాంట్రాబాండ్ వస్తువులు కూడా పోలీసులు గుర్తించారు. కమిషనర్ సతేందర్ కుమార్ మాట్లాడుతూ, "ఇది ఆర్‌డిఎక్స్ కాదు, అలాగే స్వాధీనం చేసిన రైఫిల్ కూడా ఎకె 47 కాదు,ది ఎకె 47లా కనిపించినా కాస్త చిన్న పరిమాణంలో ఉంటుంది," అని వివరించారు. ఈ ఆపరేషన్ ఉగ్రవాద గ్రూపులు పెద్ద కుట్రకు సిద్ధమయ్యారనే అనుమానాలను మరింత బలపరుస్తోంది. జమ్మూ కశ్మీర్ పోలీసులు, కేంద్ర ఏజెన్సీలు సంయుక్తంగా ఈ కేసులో దర్యాప్తు కొనసాగిస్తున్నాయి. భవిష్యత్తులో దేశ వ్యాప్తంగా మరిన్ని దాడులను అడ్డుకునేందుకు ఈ స్వాధీనం కీలక ఆధారాలు అందించనున్నాయని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.

## అమెరికా చేరిన సిరియా అధ్యక్షుడు

చారిత్రక అధికార పర్యటన నిమిత్తం సిరియా అధ్యక్షుడు అహ్మద్ అల్-షరా శనివారం అమెరికా చేరుకున్నారు. 1946లో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత సిరియా అధ్యక్షుడు అమెరికాలో పర్యటించడం ఇదే మొదటిసారి. షరా పర్యటనకు ముందే ఆయనను 'ఉగ్రవాదుల జాబితా' నుంచి అమెరికా తొలగించింది. షరా నేతృత్వంలోని తిరుగుబాటు దళాలు గత సంవత్సరం దేశాధ్యక్షుడు బషర్ అల్-అసాద్‌ను పదవీచ్యుతుడిని చేశాయి. షరా తన పర్యటనలో భాగంగా నేడు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో సమావేశమవుతారు.

మేలో ప్రాంతీయ పర్యటనకు వచ్చిన ట్రంప్‌ను రియాద్‌లో షరా కలుసుకున్నారు. ఇస్లామిక్ దేశాలకు (ఐఎస్) వ్యతిరేకంగా అమెరికా నేతృత్వంలో ఏర్పడిన కూటమిలో చేరేందుకు ఉద్దేశించిన ఒప్పందంపై షరా సంతకం చేస్తారని సిరియాలో అమెరికా రాయబారిగా పనిచేస్తున్న టామ్ బారక్ ఆశాభావం వ్యక్తం చేశారు. సిరియా, ఇజ్రాయిల్ మధ్య మానవతా సాయాన్ని సమన్వయం చేసేందుకు, పరిణామాలను నిశితంగా పరిశీలించేందుకు డెమాస్కస్ సమీపంలో సైనిక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అమెరికా భావిస్తోంది. కాగా తమ అవసరాలను షరా తీర్చినందున ఆయనను బ్లాక్‌లిస్ట్ నుంచి తొలగించామని అమెరికా విదేశాంగ ప్రతినిధి టామీ పిగాట్ ధృవీకరించారు.

## శాసనసభతో కూడిన యూటీ కావాలి

న్యూఢిల్లీ : కేంద్ర హౌం వ్యవహారాల మంత్రిత్వ శాఖతో తాము చర్చలు జరిపామని మణిపూర్‌లోని కుకీ-జో తిరుగుబాటు గ్రూపులు తెలిపాయి. తమకు శాసనసభతో కూడిన కేంద్ర పాలిత ప్రాంత(యూటీ) హౌదా ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశాయి. మణిపూర్ రాష్ట్ర వ్యవస్థలో తాము ఉండటం ఇక సాధ్యం కాదని స్పష్టం చేశాయి. అయితే కేంద్ర హౌంమంత్రిత్వ శాఖ (ఎంహెచ్‌ఏ) ఈ డిమాండ్‌ను తిరస్కరించింది. ఈనెల 6,7 తేదీల్లో జరిగిన చర్చల్లో కుకీ నేషనల్ ఆర్గనైజేషన్ (కేఎన్‌ఓ), యునైటెడ్ పీపుల్స్ ఫ్రంట్ (యూపీఎఫ్) ప్రతినిధులు పాల్గొన్నారు. కేంద్రం తరఫున ఈశాన్య సలహాదారు ఎ.కె మిశ్రా హాజరయ్యారు. కేంద్రం కుకీ-జో ప్రజల కష్టాలను అర్థం చేసుకుంటున్నప్పటికీ.. ప్రస్తుతం కొత్త యూటీలను సృష్టించే విధానం లేదని ఎంహెచ్‌ఏ వర్గాలు తెలిపాయి. మణిపూర్‌లోని అన్ని వర్గాలతో కలిసి రాజకీయ పరిష్కారం కోసం చర్చలు కొనసాగిస్తామని హామీ ఇచ్చింది. కాగా తిరుగుబాటు గ్రూపులు గిరిజన చీఫ్‌ల భూస్వామ్య హక్కులు, స్థానిక పరిపాలన రక్షణ, ఇంఫాల్‌లో పరిపాలనా ప్రక్రియల సరళతపై కేంద్రం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. సెప్టెంబర్4న సస్పెన్షన్ ఆఫ్ ఆపరేషన్స్ (ఎస్‌ఓఓ) ఒప్పందం పునరుద్ధరించబడనప్పటికీ.. 2023 మణిపూర్ హింస తర్వాత కుకీ-జో గ్రూపులు తమ డిమాండ్లను 'స్వయం పరిపాలన' నుంచి యూటీ హౌదా వరకు పెంచడం గమనార్హం. అయితే కేంద్రం మాత్రం రాజ్యాంగ పరిధిలో పరిష్కారం సాధ్యమని చెప్తూ.. యూటీ హౌదాను తిరస్కరిస్తున్నది.

## సెక్యులరిజాన్ని ఆచరణలో చూపాలి

న్యూఢిల్లీ : సెక్యులరిజాన్ని నిజ జీవితంలో అమలు చేయాలని, ఆచరణలో చూపాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కుమార్ అన్నారు. మతపరమైన అణచివేత, సెక్యులరిజం వంటి విషయాల్లో ప్రభుత్వం పారదర్శకత, న్యాయపరమైన నిష్పాక్షికత చూపాలని చెప్పారు. భారత్‌లో సెక్యులరిజమంటే ప్రభుత్వం ఏ మతానికీ అనుకూలంగా లేకుండా, ఏ మతాన్నీ శిక్షించకుండా ఉండడమని చెప్పారు. అయితే ప్రభుత్వ యంత్రాంగాన్ని నడిపే అధికారులు, సిబ్బంది వేర్వేరు మతాలు, సమాజాలకు చెందినవారనీ, కాబట్టి వారి చర్యలు పూర్తి పారదర్శకంగా ఉండాలని న్యాయమూర్తి సూచించారు.

మహారాష్ట్ర ప్రభుత్వ రివ్యూ పిటిషన్‌పై తీర్పులో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో సెక్యులరిజం అంటే ప్రభుత్వం అన్ని మతాల పట్ల తటస్థంగా ఉండడమని చెప్పారు. భారత్ తనకంటూ ప్రత్యేకమైన సెక్యులరిజం భావనను అభివృద్ధి చేసుకున్నదనీ, ప్రభుత్వం ఏ మతాన్నీ ప్రోత్సహించదు, అలాగే ఏ మతాన్నీ ఆచరించడాన్ని శిక్షించదని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం తన చర్యలను ఆదర్శ భావానికి అనుగుణంగా మార్చుకోవాలని చెప్పారు.


# సంపాదకీయం

## అమెరికాలో షట్‌డౌన్ కార్పొరేట్ ప్రయోజనాలు

ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తి అయిన అమెరికాలో, ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేని విధంగా ఒక వింత సమస్య తరచుగా తలెత్తుతున్నది. అదే ప్రభుత్వ కార్యకలాపాల నిలుపుదల లేదా షట్ డౌన్. ఇలా ఎందుకు జరుగుతున్నది? అమెరికాలో ప్రభుత్వ కార్యకలాపాలు సజావుగా సాగాలంటే అవసరమైన ఖర్చు పెట్టడానికి అక్కడి పార్లమెంటు చట్టపరమైన అనుమతి కావాలి. దేశం అప్పుల పాలు కాకుండా ప్రభుత్వ దుబారా ఖర్చులను నిరోధించేందుకు 1870వ సంవత్సరంలో యాంటీ డెఫిషియన్సీ చట్టం (ఏడీఏ)ద్వారా ఈ విధానం ప్రవేశపెట్టారు. ఫెడరల్ ప్రభుత్వ కార్యకలాపాలకు నిధులందించేందుకు పార్లమెంట్ తప్పనిసరిగా ప్రతి ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి ముందే బడ్జెట్ ఆమోదించాలి. అందులో విఫలమైతే, దేశంలోని పలు విభాగాల సేవలు మూసివేయబడతాయి. దీనినే ప్రభుత్వ షట్ డౌన్ అంటారు. వందమంది సభ్యులున్న సెనేట్‌లో మెజారిటీకి అవసరమైన అరవై ఓట్లు పొందలేని కారణంగా ఈ బిల్లు ఆమోదం పొందలేకపోయింది. దీంతో పాటు ఆమోదం పొందాల్సిన రిపబ్లికన్ ఫండింగ్ బిల్లుకూడా వీగిపోయింది. అందువలన అక్టోబర్ ఒకటి 2015 నుండి అమెరికాలో షట్ డౌన్ మొదలైంది. అధికార రిపబ్లికన్ పార్టీ (డోనాల్డ్ ట్రంప్), ప్రతిపక్ష డెమొక్రటిక్ పార్టీ మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఈ సంక్షోభానికి దారితీసింది. ఆరోగ్య సంరక్షణ నిధులు కొనసాగించాలని, వలస విధానాలు వంటి కీలక రాజకీయ డిమాండ్లను నిధుల బిల్లుకు జతచేయాలని డెమోక్రాట్లు డిమాండ్. డెమోక్రాట్ల పాలనలో రాష్ట్రాలకు కేటాయించిన అభివృద్ధి నిధులను నిలిపివేయడం, అలాగే ప్రభుత్వ ఉద్యోగుల్లో తనకు వ్యతిరేకంగా ఉన్న వారిని తొలగిస్తానని బహిరంగంగా ట్రంప్ బెదిరించడం ఈ షట్‌డౌన్‌కి ప్రధాన కారణాలుగా మీడియా, పరిశీలకులు చెబుతున్న విషయాలు. పాలకవర్గాలకు దేశ ప్రజలకంటే కార్పొరేట్ ప్రయోజనాలే ప్రధానంగా తెరమీదకి రావడంతో షట్‌డౌన్ దుస్థితి పదే పదే దాపురిస్తున్నది. అమెరికాలోని రెండు ప్రధాన పాలకవర్గ పార్టీలైన రిపబ్లిక్, డెమొక్రాట్ పార్టీలు రెండు పైకి నినాదాలు ఏమిచ్చినప్పటికీ ఆచరణలో కార్పొరట్ ప్రయోజనాలే లక్ష్యంగా పని చేస్తున్నాయడంలో సందేహం లేదు. షట్‌డౌన్ కారణంగా లక్షలాది మంది ఉద్యోగులు, కార్మికులు జీతంలేని బలవంతపు సెలవులకు నెట్టివేయబడుతున్నారు. షట్ డౌన్ ఎత్తివేసిన తర్వాత వారిలో కొందరికి కొంతమేర జీతాలిచ్చే అవకాశం ఉంది. కానీ అనేక డిపార్ట్‌మెం ట్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు తిరిగి విధుల్లోకి తీసుకోబడినప్పటికీ షట్‌డౌన్ కాలంగా కోల్పోయిన వేతనాలు మాత్రం తిరిగి పొందడం లేదు. ఇది అడ్మినిస్ట్రేటివ్ డిఫాల్ట్ కాదు, వర్గ ప్రయోజనాల రాజకీయ కారణంగా జరిగింది. బడ్జెట్ ఆమోదించకపోవడం అనేది కార్పొరేట్ల కనుసన్నల్లో నడిచే పార్టీలకు వారి రాజకీయ కోర్కెలు తీర్చుకునే ఆయుధంగా మారింది. ఎవరు అధికారంలో ఉన్న తరచూ ఈ ఆయుధం ప్రయోగిస్తూనే ఉండటం వల్ల అనేకసార్లు ఇలాంటి షట్‌డౌన్ సంక్షోభాలు తలెత్తాయి. ట్రంప్ హయాం లో అది మరింత ప్రమాదకరంగా మారింది. అందువల్ల నేడు అమెరికాలో నేషనల్ సెక్యూరిటీ, పబ్లిక్ సేఫ్టీ, ప్రొటెక్షన్ ఆఫ్ ప్రాపర్టీ ఇబ్బందిగా మారింది. అమెరికాలో 65 నుండి 75శాతం ఉద్యోగులు, కార్మికులు ఈ నెల జీతం అయిపోయి మరుసటి నెల జీతం కోసం ఎదురు చూస్తూ జీవిస్తారు. అందువల్ల ఇంటి అద్దెలు, కరెంటు, వాటర్, గ్యాస్, నిత్యావసర సరుకులు, విద్య, వైద్యం లాంటి యుటిలిటీ బిల్స్ చెల్లించలేని స్థితికి చేరుకున్నారు. అనేకమంది ఎసెన్షియల్ వర్కర్స్ యొక్క ఉద్యోగాలు పోవడం వల్ల వారి కుటుంబాలకు తిండి పెట్టలేక ఫుడ్ బ్యాంకులకు తరలించాల్సిన దారుణమైన పరిస్థితి వచ్చింది. అలాగే స్కిల్డ్ ప్రొఫెషనల్ కూడా రీతీఆరశీఅ స్త్రబ%ఝ%తీసర గాను, ఉబర్ డ్రైవర్స్ గాను, లిఫ్ట్ ఆపరేటర్స్‌గాను పనిచేయాల్సి వస్తున్నది. సకాలంలో ఈఎంఐలు చెల్లించ లేకపోవడం వలన వారి సిబిల్ స్కోర్‌లు పడిపోయాయి. అలాగే రోజువారి అవసరాలకు క్రెడిట్ కార్డులు వాడి సకాలంలో ఆయా మొత్తాలను చెల్లించకపోవడం వలన, వాటిపై వడ్డీల భారం పెరిగి అప్పు మరింత పెరిగిపోతున్నది. ఉద్యోగాలు లేక జీతాలు లేక కొనుగోలు శక్తి తగ్గటం వలన అనేక పలు వ్యాపారాలు మూతపడ్డాయి. అందువలన కాఫీ షాపులలో, ఐటీ సంస్థలలో పనిచేసే తాత్కాలిక ఉద్యోగులు, అలబామా, హంట్ విల్లే ప్రాంతాలలో నివసించే వ్యవసాయ పరిశోధకులు, ఓహాయోలో ఉండే వీఏ నర్సులు, కాలిఫోర్నియాలో ఉండే ఫారెస్ట్ ఫైర్ ఫైటర్స్, టెక్సాస్‌లో ఉండే బోర్డర్ ఏజెంట్స్ లాంటి అసంఘటిత రంగ కార్మికులు ఉద్యోగాలు, జీతాలు కోల్పోయారు. అంతేగాకుండా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ (ఏటిసి), ట్రాన్స్‌పోర్ట్ స్టేషన్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్ (టిఎస్ఏ)లలో జీతం లేకుండా పనిచేయాల్సి రావడం వలన వారిలో తీవ్ర ఒత్తిడి పెరిగింది. ఈ రంగాల్లో ఔట్‌సోర్సింగ్ స్టాఫ్‌ను తీసివేయడం వల్ల ఎయిర్ ట్రాఫిక్ జామ్స్ ఏర్పడుతున్నాయి. లాస్‌ఏంజిల్స్ లాంటి ముఖ్యమైన చోట టర్మినల్స్ మూసివేశారు. ఇలా ఉద్యోగాలు కోల్పోయిన వారు నేడు అమెరికాలో 14లక్షల వరకు ఉంటారు. వీరందరూ వాషింగ్టన్ డిసి లాంటి మెట్రోపాలిటన్ సిటీలలో 15శాతం నివసిస్తుండగా మిగతా 85శాతం వివిధ రాష్ట్రాలు, టెరిటరీలలో ఉంటున్నారు. అందువలన ఇది ప్రాంతీయ సమస్య కాదు. మొత్తం అమెరికా దేశ సమస్యగా మారింది. అంతేగాకుండా షట్ డౌన్ వల్ల ప్రభుత్వ (ఎస్ఎన్ఏపి) సప్లిమెంటల్ న్యూట్రిషన్ అసిస్టెంట్ ప్రోగ్రాంకి నిధులు సమకూర్చడం ఆపివేసింది. ఈ పథకం ద్వారా 42 లక్షల పేద ప్రజలకు అమెరికా ఫుడ్ అందిస్తూ ఆదుకుంటున్నది. ఇది దేశ జనాభాలో పది శాతం. దీనివల్ల పిల్లలు, పేదలు, ముసలివారే ఎనభై శాతం ప్రయోజనం పొందుతున్నారు. ఎస్ఎన్ఏపి పథకం ఆగిపోవడం వలన అగ్రికల్చరల్ వస్తువుల అమ్మకం దెబ్బతిన్నది. ఈ పథకం అనేది ఈబీటి (ఎలక్ట్రానిక్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) కార్డు ద్వారా బదిలీ చేయబడి పేదలకు ఆసరాగా ఉండేది. ఇలా ఫెడరల్ ప్రభుత్వ ఉద్యోగులు, తాత్కాలిక ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోయి జీతాలు లేక, పేదల ఎస్ఎన్ఏపీ పథకం ఆగిపోవడం వలన ప్రజలు డబ్బు ఖర్చు చేయలేని స్థితికి వచ్చారు. అందువల్ల రెస్టారెంట్లు, కాఫీ షాపులు, చిన్నచిన్న రిటైలర్స్, ప్రభుత్వ ఆఫీసులు, మిలటరీ బేసిన్‌లలో కస్టమర్స్ పూర్తిగా తగ్గిపోయారు. ఇది స్థానిక ప్రభుత్వాల ఆర్థిక వ్యవస్థపై పడింది. ఈషట్‌డౌన్ అమెరికా ఆర్థిక వ్యవస్థని చిన్నాభిన్నం చేసింది. దేశానికి ఊహించని నష్టాన్ని తెచ్చింది. ఇక్కడి ఆర్థిక అనిశ్చితి వల్ల ప్రపంచ స్టాక్ మార్కెట్లు, విదేశీ మార్కెట్లు తీవ్ర ఒత్తిడికి లోనయ్యాయి. అమెరికా తన దేశ బడ్జెట్ ఆమోదింప చేసుకోలేక పోవడం, ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడుదారుల విశ్వాసాన్ని దెబ్బతీ స్తున్నది. ఇది ప్రపంచ పెట్టుబడుల ప్రవాహాన్ని తగ్గిస్తుంది. అంతేకాక అనేక కీలకాంశాల సమాచారాన్ని సేకరించే సంస్థల కార్యకలాపాలు ఆగిపోయాయి. ఈ సమాచారం లేకపోవడం వల్ల ప్రపంచ బ్యాంకులతో సహా అంతర్జాతీయ సంస్థలు, ఫెడరల్ రిజర్వ్ వంటివి సరైన నిర్ణయాలు తీసుకోలేవు. షట్‌డౌన్ ఎక్కువకాలం కొనసాగితే అమెరికన్ కంపెనీలు ఖర్చులను తగ్గించుకుం టాయి. దీనివల్ల మన దేశ ఐటీ సేవల ఎగుమతులు తగ్గిపోయే ప్రమాదం ఉంది.

# విద్యా హక్కు పరిరక్షణ అందరి బాధ్యత

ప్రతి సంవత్సరం నవంబర్ 11న దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపు కుంటున్నాం. దీన్నే రాష్ట్రీయ శిక్షా దివస్ అని కూడా పిలుస్తారు. దేశంలో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్సవంగా పాటిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చాక మన దేశానికి మొదటి విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ పనిచేశారు. 1947 నుంచి 1958 వరకు తన బాధ్యతల్ని సమర్థంగా నిర్వహించారు. భారతదేశానికి మొదటి ఉప రాష్ట్రపతిగా కూడా ఆయన సేవలందించారు. జాతీయ విద్యా దినోత్సవాన్ని 2008 నుంచి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టినరోజు సందర్భంగా విద్యా హక్కు పరి రక్షణ గురించి ఆలోచించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. విద్యను ప్రాథమిక హక్కుగా చేశారు. విద్యా హక్కు చట్టం హామీ ఇచ్చినవిధంగా వీరందరికీ వాళ్ల వయసుకు తగిన తరగతిలో చేర్పించి విద్యనందించడమూ ఒక సవాలే. యునిసెఫ్ ప్రకారం దాదాపు సగంమందిబీ ప్రణాళికా సంఘం అంచనా ప్రకారం సుమారు 43 శాతం మంది బాలబాలికలు ఎనిమిదో తరగతిలోపే బడి మాని వేస్తున్నారు. షెడ్యూల్డ్ కులాల్లో ఇది 55% షెడ్యూల్డ్ తెగల్లో 63% దాకా ఉందని అంచనా. విద్యను పొందడం మాత్రమే హక్కు కాదు, సరైన ఉపాధ్యాయుడి వద్ద విద్యను అభ్యసించడం కూడా హక్కే. కాలం ఎంతగా మారినా మన సమాజం ఉత్తమ ఉపాధ్యాయులను అధికంగా తయారు చేయలేక పోతుందనేది సత్యం. సాధారణ ఉపాధ్యాయుడు పాఠాల్ని బోధిస్తాడు. మంచి ఉపాధ్యాయుడు వాటిని వివరిస్తాడు. ఉత్తమ ఉపాధ్యా యుడు విశదీకరిస్తాడు. గొప్ప ఉపాధ్యాయుడు స్ఫూర్తిని అందిస్తాడు. గురువుల బోధనతోనే విద్యార్థులు ప్రపంచాన్ని తెలుసు కుంటారు, ఉన్నత వ్యక్తులుగా ఎదుగుతారు. ప్రపంచంలో సుమారు 80కోట్ల మంది నిరక్షరాస్యులు ఉండగా అందులో 23.8 కోట్ల మంది మనదేశం లోనే ఉన్నట్లు వెల్లడైంది. నాణ్యమైన విద్యనందించడం ద్వారా ప్రతి ఒక్కరూ అవసరమైన స్థాయిలో చదువు నేర్చుకుని, తర్వాతి తరగతిలోకి ప్రవేశించ గలిగేలా చేయాల్సిన బాధ్యత పాఠశాలపై ఉంటుందనీ చట్టం పేర్కొంటోంది. న్యూటన్, పైథాగరస్, సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదలైన వారు ఆదర్శంగా నిలిచారు. విశ్వామిత్రుడు, సాందీపుడు, పరశు రాముడు, ఆదిశంకరాచార్యులు, ద్రోణాచార్యులు, పరమహంస మొదలైన వారంతా పేరొందిన గురువులు. విద్య అనే ఆస్తిని సమానంగా పంచగల శక్తి ఒక ఉపాధ్యాయుడికే ఉంది. ప్రజాదరణ, అపారమైన గౌరవం ఉన్న కారణంగానే ఎంతోమంది




ఉపాధ్యాయులు నాయకులయ్యారు. వీరిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఒక అధ్యాపకుడు భారత దేశానికి రాష్ట్రపతిగా పనిచేసిన ఘనత ఆయనకే చెల్లింది. ఆయన పుట్టిన రోజును మన దేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపు కుంటాము. ప్రఖ్యాత శాస్త్రవేత్త అబ్దుల్ కలాం రాష్టపతిగా పదవీకాలం ముగియ గానే చెన్నైలోని అన్నా విశ్వ విద్యాలయంలో అధ్యాపకుడిగా చేరారు. బోధన చేస్తూనే ఆయన తుదిశ్వాస విడిచారు. యావత్ ప్రపంచానికి ఆయన గొప్ప సందేశాన్ని అందించారు. జ్ఞాన సముపార్జన గురువు బోధన వలనే సంపూర్ణంగా సిద్ధిస్తుంది. 'గు'శబ్దంధకారే స్యాత్/ 'రు'శబ్దంతి నిరోధతః, అంధకార నిరోధితం/ గురురీత్య బిదీయతే... అనే ఆర్యుల మాటలను పరికించి చూస్తే 'అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి జ్ఞానమనే కాంతులను వెలిగించే వారినే నిజమైన గురువులుగా భావించవచ్చు. నీతివంతమైన జీవనానికి అలవాటుపడే విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్ద గలగాలి. సమాజాలు మారొచ్చు, సిద్ధాంతాలు మారొచ్చు. కానీ విద్యార్థి, ఉపాధ్యాయుల మధ్య సంబంధం శాశ్వతమైనది. ఈ విషయాన్ని యువ ఉపాధ్యా యులు గుర్తుంచు కోవాలి. విద్యార్థుల భవిష్యత్‌పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. సమాచారం అందివ్వడంతోనే ఉపాధ్యాయుడి పాత్ర ముగియదని నిజానికి ఉపాధ్యాయుడు రకరకాల నైపుణ్యాల్ని విద్యార్థులకు అందించ వలసి ఉంటుందని కొఠారి కమిషన్ పేర్కొంది. జాతి నిర్మాణంలో తల్లిదండ్రుల తర్వాత కీలకపాత్ర పోషించేది గురువే అవుతాడు. అనేక మంది గురువులు విద్యార్థుల మదిలో ప్రముఖ స్థానాన్ని ఏర్పరుచు కున్నారు. ఇందుకు ఉదాహరణ లుగా శ్రీరాముడు- విశ్వామిత్రుడు, శ్రీకృష్ణుడు- సాందీపుడు, శివాజీ- సమర్థ రామదాసు, వివేకానంద- రామకృష్ణ పరమ హంసలను పేర్కొనవచ్చు. మాతృదేవోభవ- పితృదేవోభవ- ఆచార్య దేవోభవ అన్నారు పెద్దలు. తల్లిదండ్రుల తరువాతి స్థానం గురువుదే అని స్పష్టం చేశారు. ఉపాధ్యాయ వృత్తిలో అడుగు పెట్టేవారు తమ వృత్తిని ప్రేమించే లక్షణం కలిగి ఉండాలి. తాము భావి పౌరులను తీర్చిదిద్దు తున్నామనే భావన ఉండాలి. విద్యార్థి ఎగిరే గాలిపటం అయితే దానికి ఆధారమైన దారం గురువు. ఉపాధ్యాయులు తమ మేధో సంపత్తిని పెంపొందించు కోవాలి. తమ జీవిత కాలంలో కనీసం నాలుగు తరాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గమనించాలి. వృత్తి నైపుణ్యాల పెంపు, కంప్యూటర్ వినియోగం, డిజిటల్ లిటరసీ కార్యక్రమాలను నిర్వహించాలి. బాలబాలికల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కృషిచేయాలి. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 'మార్చలేని గతాన్ని గురించి ఆలోచించవద్దు.. చేతిలోఉన్న భవిష్యత్తు కోసం శ్రమించు' అనేవారు. ఉపాధ్యాయ లోకం కానీ రిమోట్ లెర్నింగ్ అందించడానికి, వెనక బడుతున్న విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి, అభ్యాస అంతరాలను తగ్గించేలా ఉపాధ్యాయుల కృషి పరంగా ఇది చాలా కీలక సమయం. విద్య యొక్క భవిష్యత్తును మరియు బోధనా వృత్తిని రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యం. ఉపాధ్యాయుడు తన బోధనా పద్ధతుల్ని పునః సమీక్షించుకొని తదనుగుణంగా విద్యార్థులను నవ సమాజానికి అందించాలి. ఒకప్పుడు గుమాస్తాలను తయారుచేసే విధంగా విద్యాలక్ష్యం వుండేది. నేడు సామాజిక ప్రాధాన్యతలు మారి పోయాయి. దేశానికి పరిశోధకులు కావాలి. వ్యక్తుల స్వభావాన్ని, సామర్థ్యాన్ని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ప్రవచించిన అబ్దుల్ కలాం పలుకులకు సార్థకత చేకూర్చాలి. నేటి యువ ఉపాధ్యాయులు అందుకు కంకణ బద్ధులై వృత్తిని నిబద్ధతతో నిర్వర్తించాలి.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# తెలంగాణ ముస్లిం మైనారిటీల స్థితిగతులు.




2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించినప్పుడు, ముస్లిం మైనారిటీలలో అనేక కొత్త ఆశలు, ఆకాంక్షలు చిగురించాయి. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ముస్లిం జనాభా సాంద్రత, చారిత్రకంగా ఏర్పడిన సామాజిక, సాంస్కృతిక ప్రభావం, ఆ తర్వాతి కాలంలో ఎదురైన వెనుకబాటుతనం, ఇవన్నీ కలసి తెలంగాణ ముస్లింల స్థితిగతులకు ప్రత్యేక గుర్తింపునిచ్చాయి, వారి సామాజిక పరిస్థితిని ప్రత్యేకంగా తీర్చిదిద్దాయి. 2011 జనగణన ప్రకారం తెలంగాణ జనాభాలో ముస్లింలు 12.7 శాతం, అంటే దాదాపు 44.62 లక్షల మంది. 2024లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, విద్యా, ఉపాధి, ఆర్థిక, రాజకీయ, కులాల సర్వే ప్రకారం ముస్లిం జనాభా 12.56 శాతం, అంటే సుమారు 50 లక్షలు అని తెలుస్తోంది. ఈ రెండు గణాంకాలు చూపుతున్నదేమిటంటే, గత పదేళ్లలో ముస్లిం జనాభా వృద్ధి సహజమైన పెరుగుదల రేటుతో ఉన్నప్పటికీ, శాతం పరంగా దాదాపు స్థిరంగా కొనసాగింది. దీని అర్థం ముస్లింల సామాజిక స్థితి, అభివృద్ధి సూచీలు కేవలం సంఖ్యల రూపంలో కాకుండా, వారి విద్య, ఉపాధి, జీవన ప్రమాణాల వంటి నాణ్యతా అంశాల ఆధారంగానే అంచనా వేయాల్సిన అవసరం ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో ముస్లింల స్థితి సచార్ కమిటీ నివేదికలో స్పష్టంగా ఉటంకించబడింది. చదువులో వెనుకబాటుతనం, నిరుద్యోగం, పేదరికం ముస్లింలను సామాజిక వెనుకబాటుకు గురిచేయగా, 2004లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముస్లిం వర్గాలకు సామాజిక, విద్యా వెనుకబాటుతనం ఆధారంగా రిజర్వేషన్ కల్పించింది. ఆ సమయంలో 4 శాతం రిజర్వేషన్ అమల్లోకి వచ్చింది. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత కూడా అదే విధానం కొనసాగించబడింది. ఈ రిజర్వేషన్ వల్ల వేలాది ముస్లిం విద్యార్థులు, అభ్యర్థులు విద్య, ఉపాధి రంగాల్లో అవకాశాలు పొందినట్లు ప్రభుత్వ నివేదికలు సూచిస్తున్నాయి. అయినప్పటికీ, ఉన్నత స్థాయి ఉపాధి అవకాశాల్లో ముస్లింల ప్రాతినిధ్యం ఇంకా పరిమితంగానే ఉంది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముస్లింల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం విశేష బడ్జెట్ కేటాయింపులు చేసింది. 2014 - 15 లో మైనారిటీ సంక్షేమ బడ్జెట్ సుమారు వెయ్యి కోట్ల రూపాయలలోపు ఉండగా, 2023 - 24లో అది 2200 కోట్లకు పైగా చేరుకుంది. 2024 - 25లో 2262 కోట్లు, 2025 - 26లో 3591 కోట్లు కేటాయించడం ద్వారా ముస్లింల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చినట్లు ప్రభుత్వాలు చెబుతున్నాయి. షాదీ ముబారక్ పథకం ద్వారా పేద ముస్లిం అమ్మాయిల వివాహానికి 1,00,116 ఆర్థిక సహాయం అందించబడగా, వేలాది కుటుంబాలు లబ్ధిపొందాయి. మైనారిటీ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్యా రుణ సబ్సిడీలు అనేకమందికి అవకాశాలను కల్పించాయి. ముఖ్యంగా తెలంగాణ మైనారిటీ గురుకులాల స్థాపన ద్వారా వేలాది ముస్లిం పిల్లలకు నాణ్యమైన ఆంగ్లమాధ్యమ విద్య అందుబాటులోకి వచ్చింది. 2014లో ఒకే పాఠశాలతో ప్రారంభమైన ఈ యోజన ప్రస్తుతం రెండు వందలకు పైగా పాఠశాలలుగా విస్తరించింది. అయినప్పటికీ, ఈ విద్యాసంస్థలలో బోధనా నాణ్యత, ఉపాధ్యాయుల నియామకాలు, మౌలిక సదుపాయాల లోపాలు తరచూ విమర్శలకు గురవుతున్నాయి. హైదరాబాద్‌లో ముస్లింల జనాభా సాంద్రత ప్రత్యేకంగా గమనించదగినది. పాతనగరంలోని అనేక నియోజకవర్గాల్లో ముస్లింల శాతం 40 శాతం దాటగా, నగరవ్యాప్తంగా అది 30 శాతం వరకు ఉంటుంది. ఈ ప్రాతిపదిక పార్టీకి బలమైన రాజకీయ స్థావరాన్ని ఇచ్చింది. తెలంగాణ అసెంబ్లీలో %ూ×వీ×వీ%కు 7 స్థానాలు ఉన్నప్పటికీ, రాష్ట్ర వ్యాప్తంగా చూసుకుంటే, ముస్లింల జనాభా శాతానికి సరిపోయే ప్రాతినిధ్యం కనబడడం లేదు. వాస్తవానికి తెలంగాణ అసెంబ్లీలో కనీసం 15 - 18 మంది ముస్లిం ఎమ్మెల్యేలు ఉండాలని అంచనా, కానీ అది జరగడంలేదు. రాజకీయంగా హైదరాబాద్ ముస్లింల ఓటు అధికశాతం కు వెళుతుంది. హైదరాబాదు వరకు కొంతమంది ముస్లిం ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, రాష్ట్ర స్థాయిలో ముస్లింల ప్రాతినిధ్యం లేదు. ఫలితంగా అన్నిరకాల విధానపర నిర్ణయాల్లో ముస్లింల స్వరం పరిమితమైపోయింది. గతంలో బీఆరెస్ తో అనుబంధం కలిగిఉన్న ఎం ఐ ఎం, ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ తో ఉన్నట్లు కనబడుతోంది. ఈవిధంగా బీఆరెస్ , కాంగ్రెస్ , బీజేపీ పార్టీల వైఖరులు ముస్లింల రాజకీయ దిశను నిర్దేశిస్తున్నాయి. రాష్ట్రంలో బీజేపీ విస్తరణ, హిందుత్వ రాజకీయాల పెరుగుదల ముస్లింలలో భయాన్ని, అభద్రతను, అనిశ్చితిని పెంచుతున్నాయి. కాంగ్రెస్ హామీలు ఇంకా అమలుకు నోచుకోని పరిస్థితిలోనే ఉన్నాయి. గతంలో కేసీఆర్ 12% రిజర్వేషన్ హామీ ఇచ్చినా, అది అమలులోకి రాకపోవడం ముస్లింలలో నిరాశను కలిగించింది. కాంగ్రెస్ కూడా ఆ హామీని నెరవేర్చుతామని చెప్పినా, ఇప్పటివరకు ఏవిధమైన పురోగతీ కనిపించడం లేదు. సామాజిక స్థాయిలో ముస్లింల వెనుకబాటుతనం ఇంకా స్పష్టంగా ఉంది. 2024 - 25 సర్వే ప్రకారం తెలంగాణలో బీసీ వర్గాల వెనుకబాటుతనం సూచీ గా ఉన్న ముస్లింలు తీవ్ర వెనుకబాటులో ఉన్నారని తేలింది. ముస్లింలు మొత్తం రాష్ట్ర జనాభాలో 10.08 శాతం ఉండగా, వీరిలో అధికశాతం పేదరిక రేఖ కంటే దిగువనే జీవిస్తున్నారు. ఆరోగ్యం, గృహావసరం, స్వచ్ఛత వంటి మౌలిక అవసరాల్లో ఈ వర్గం ఇతర కులాలతో పోల్చితే బాగా వెనుకబడి ఉంది. వక్ఫ్ భూముల అక్రమ ఆక్రమణ, వాటి సంరక్షణలో ప్రభుత్వ నిర్లక్ష్యం ముస్లింల ఆర్థిక స్వావలంబనను దెబ్బతీస్తున్న మరో ప్రధాన సమస్య. హైదరాబాద్ లోని చార్మినార్ , మక్కా మస్జిద్ వంటి చారిత్రక ఆస్తులతో పాటు వేలాది వక్ఫ్ ఎస్టేట్లు సరైన సంరక్షణ లేక నష్టపోతున్నాయి. ఈ సమస్య పరిష్కారమైతే ముస్లింల ఆర్థిక అభివృద్ధికి పెద్ద మూలధనం లభించవచ్చు. ముస్లిం మహిళల పరిస్థితి కూడా ప్రత్యేక ప్రస్తావనీయ అంశమే. షాదీ ముబారక్ పథకం ఆర్థికంగా ఉపశమనం ఇచ్చినా, విద్యలో భాగస్వామ్యం, ఉపాధి అవకాశాల పరంగా మహిళలు ఇంకా వెనుకబడి ఉన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బాల్యవివాహాలు, పాఠశాల మధ్యలోనే విడిచిపెట్టడం వంటి సమస్యలు కనిపిస్తున్నాయి. మరోవైపు, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివిన ముస్లిం బాలికలు ఉన్నత విద్యలో చేరుతున్నప్పటికీ అదింకా కావలసిన స్థాయికి చేరుకోలేక పోతోంది. ఈ మొత్తం దృశ్యంలో తెలంగాణ ముస్లింల అభివృద్ధి ఒక మిశ్రమ చిత్రాన్ని చూపిస్తోంది. ఒకవైపు బడ్జెట్ కేటాయింపులు, పథకాల విస్తృతి, విద్యావకాశాలు పెరగడం ద్వారా అనేక కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి. మరోవైపు ప్రాతినిధ్యం లోపం, పేదరికం, నిరుద్యోగం, వక్ఫ్ ఆస్తుల సమస్యలు, సామాజిక అసమానతలు ఇంకా ముస్లిం సమాజాన్ని వెనుకబాటు దిశలోనే నడిపిస్తున్నాయి. 2011 జనగణన గణాంకాల నుండి 2024 సర్వే వరకు ముస్లింల జనాభా దాదాపు స్థిరంగా ఉన్నప్పటికీ, వారి జీవన ప్రమాణాలు ఇంకా అభివృద్ధి చెందలేదని స్పష్టమవుతున్నది. భవిష్యత్తులో ముస్లింల సాధికారత కోసం 4 శాతం రిజర్వేషన్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయడం, సచార్ కమిటీ సూచన మేరకు 12% పెంచడం, విద్యలో నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టడం, వక్ఫ్ ఆస్తుల సంరక్షణ, మహిళా సాధికారతకు ప్రత్యేక పథకాలు, సబ్ ప్లాన్ అమలు, రాజకీయ ప్రాతినిధ్యం పెంపు తప్పనిసరి. ఈ విధంగా ప్రతి ఒక్కరూ సమాన అవకాశాలతో ముందుకు సాగే రాష్ట్ర నిర్మాణమే ప్రజాస్వామ్య విజయానికి అసలైన ప్రమాణం. ఈ దిశగా తెలంగాణ ముస్లింల సాధికారత ఒక సామాజిక బాధ్యత, ఒక న్యాయపర కర్తవ్యంగా మిగిలిపోవాలి.



యండి. ఉస్మాన్ ఖాన్

# దేశ తొలి విద్యా మంత్రి అబుల్ కలాం

దేశంలో విద్య అభివృద్ధికి తొలి బాట వేసిన విద్యాధికుడు అబుల్ కలాం ఆజాదే. ఆయన భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా పని చేశాడు. నవంబర్ 11న ఆయన జన్మదినం సందర్భంగా మన దేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపు కుంటారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ (నవంబర్ 11, 1888 ౧ ఫిబ్రవరి 22, 1958) స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖా మంత్రి, మౌలానా అబుల్ కలాం ఆజాద్. ఆయన అసలుపేరు 'మొహియుద్దీన్ అహ్మద్', 'అబుల్ కలాం' అనేది బిరుదు, 'ఆజాద్' కలంపేరు. ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మక్కాలో జన్మించాడు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ మక్కా నగరంలో 1888 నవంబర్ 11 న జన్మించారు. ఆయన వంశస్తులు బాబర్ రోజుల్లో హేరాత్ (ఆఫ్ఘనిస్తాన్ లో ఒక నగరం) కు చెందిన వారు. ఆజాద్ ముస్లిం పండితులు/ మౌలానాల వంశం నుండి వచ్చాడు. ఆయన తల్లి అరబ్, షేక్ మహ్మద్ జహీర్ వత్రి, తండ్రి మౌలానా ఖైరుద్దీన్ ఆఫ్ఘన్ మూలాలు గల ఒక బెంగాలీ ముస్లిం. ఖైరుద్దీన్ సిపాయి తిరుగుబాటు సమయంలో భారతదేశం నుండి మక్కా వెళ్ళి అక్కడే స్థిరపడ్డాడు. 1890 లో అయన తన కుటుంబంతో కలకత్తా వచ్చాడు. ఆజాద్ సంప్రదాయ ఇస్లామిక్ విద్య అభ్యసించాడు. ఆయన విద్య ఇంట్లో సాగింది. మొదట తండ్రి పిదప ఉపాధ్యాయులు ఇంట్లోనే



బోధించాడు. ఆజాద్ మొదట అరబిక్, పెర్షియన్ తరువాత తత్వశాస్త్రం, రేఖాగణితం, గణితం, బీజగణితం నేర్చుకున్నాడు. స్వీయ అధ్యయనం ద్వారా ఇంగ్లీష్, ప్రపంచ చరిత్ర, రాజకీయాలు నేర్చుకున్నాడు. ఆజాద్ మౌలానా అగుటకు కావలసిన మత శిక్షణ పొందాడు. ఆయన దివ్య ఖురాన్ పై భాష్యం రాశాడు. విదేశాల నుంచి తిరిగి వచ్చాక ఆజాద్, బెంగాల్ కు చెందిన అరవింద ఘోష్, శ్యాం సుందర్ చక్రవర్తి వంటి ప్రముఖ విప్లవకారులను కలుసు కున్నాడు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమాన్ని చేపట్టాడు. విప్లవాత్మక చర్యలు బెంగాల్, బీహార్ లకు పరిమితం అయిన విషయం ఆజాద్ కు తెలిసి రెండు సంవత్సరాలలో, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉత్తర భారతదేశం, బాంబే లాంటి ప్రాంతాలలో రహస్య విప్లవ కేంద్రాలు ఏర్పాటుచేసాడు. ఆ సమయంలో విప్లవ వాదులు ముస్లింల విప్లవ వ్యతిరేకులుగా భావించ సాగారు. ఎందుకంటే బ్రిటిష్ ప్రభుత్వం భారత దేశం యొక్క స్వాతంత్ర్య పోరాటానికి వ్యతిరేకంగా ముస్లిం కమ్యూనిటీని ఉపయోగిస్తున్నాదని భావించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ తన సహచరులను ముస్లింల పట్ల వారి పగను పోగొట్టటానికి ప్రయత్నించాడు. 1912 లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూలో '

అల్ హిలాల్' వార పత్రిక ముస్లింల మధ్య విప్లవాత్మక భావాలను పెంచడానికి ప్రారంభించాడు. ఆజాద్ భారతీయ జాతీయ వాదం, హిందూ -ముస్లిం ఐక్యత ఆధారంగా విప్లవాత్మక ఆలోచనలతో మరో పత్రికను "అల్ బలఘ్" ప్రారంభించాడు.

# బాలుడిని బలిగొన్న టిప్పర్

చార్మినార్, నవంబర్ 10(ఎ.ఎం.ఎస్): ఆడుకునేందుకు ఇంటి నుంచి బయటకు వెళ్లిన బాలుడిని టిప్పర్ ఢీకొని ప్రాణాలు తీసింది. మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ నరేందర్ కథనం ప్రకారం.. శాస్త్రిపురంకు చెందిన జుబేరుద్దీన్ కుమారుడు సయ్యద్ రియాన్(8) స్థానిక ప్రైవేట్ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్నాడు. ఆడుకుంటానని ఉదయం నుంచి మారాం చేశాడు. సాయంత్రం 5 గంటలకు మిత్రులతో కలిసి సమీపంలోని పార్కులో క్రికెట్ ఆడేందుకు తల్లి అనుమతి తీసుకున్నాడు. స్నేహితులతో కలిసి రోడ్డుకు ఎడమ పక్క నుంచి వెళుతున్నాడు. మలుపు వద్ద వెనుక నుంచి వస్తున్న టిప్పర్ డ్రైవర్ గమనించక రియాన్‌పై వెనుక టైరు ఎక్కించాడు. తల ఛిద్రమై అక్కడికక్కడే మృతి చెందాడు.

# ఎమ్మెల్యే సహకారంతో ఐమాక్స్ లైట్లు ప్రారంభం



వెల్దండ నవంబర్ 10 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని పోచమ్మ గడ్డ తండ గ్రామపంచాయతీకి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరు చేసిన ఐమాక్స్ లైట్లు సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా పోచమ్మ తండా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుబ్బ తండ శ్రీను నాయక్ బాలునాయక్ విమల్ నాయక్ గోపి నాయక్ గోవర్ధన్ సంధ్య దావు దేశ కిషన్ పెంట్యా జైపాల్ మొత్య వాళ్ల పవన్ శంకర్ . నాయకులు పాల్గొన్నారు

# జాబు మేళాకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థుల ను సన్మానించిన ప్రిన్సిపాల్




భూపాలపల్లి,నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల కళాశాలలో జాబ్ మేళాకు ఎంపికైనటువంటి విద్యార్థిని విద్యార్థులను ప్రిన్సిపల్ వేశాల రమేష్ సన్మానించారు వివరాల్లోకి వెళితే ఆదివారం రోజున సమగ్ర శిక్ష వారి ఆధ్వర్యంలో వృత్తి విద్యా విద్యార్థులకు హన్మకొండ గౌట్ ప్రాక్టీసింగ్ హై స్కూల్ జాబ్ మేళా నిర్వహించారు దీనికి పాఠశాల కళాశాల కి సంబంధించిన నాగిరెడ్డి విక్రమ్ సెకండ్ ఇయర్ ఎంపిసి రిటైల్ ట్రేడ్ అపోలో ఫార్మసీ ఎంపికైనారు అదేవిధంగా కందికొండ శ్రీదివ్య రిటైల్ ట్రేడ్ టాటా కంపెనీకి ఎంపికైనట్టు వృత్తి విద్య ట్రైనర్ దుంధ్రా శ్రీకాంత్ తెలిపారు. వీరికి పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ ట్రైనర్ మరియు ఉపాధ్యాయుని బృందం అభినందనలు తెలియజేశారు.


**దక్షిణ మధ్య రైల్వే**
మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia ద.మ.రైల్వే యొక్క టెండర్ ప్రకటనల యొక్క వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**ఇ-టెండరు నెం. ఇఎల్ఎస్/బిజడ్ఎ-ఇటిఎస్-14-2025-26 తేది: 07-11-2025** PUB/1405
దిగువ సంతకందారుచే దిగువ పని కొరకు 28-11-2025న 15.00గం.ల వరకు ఇ-టెండరు ఆహ్వానించబడుచున్నది.
1. టెండరు నెం: బి/ఇ.221/టిఆర్ఎస్/ఆర్‌సి/557 ఇ-టెండరు నెం. ఇఎల్ఎస్-బిజడ్ఎ-ఇటిఎస్- 14-2025-26 తేది: 07.11.2025, **పని పేరు:** ఎలక్ట్రిక్ లోకోషెడ్, విజయవాడ వద్ద సిబి పై వెల్డెడ్ ఎంఎస్ షీట్ తొలగించుట మరియు క్యాబ్ ఎసి యూనిట్ ఏర్పాటు చేయుటకు ట్రే యొక్క స్థాపన, క్యాబ్ ఎసి యూనిట్ యొక్క ఫిట్‌మెంట్ కొరకు తగిన క్యాబ్ ప్రొఫైల్ పై అవసరమైన మోడిఫికేషన్ చేయుట. **పూర్తి చేయు కాలం:** 12 నెలలు. **టెండరు విలువ: (₹) 15,19,840, ఇ.ఎం.డి: (₹) 30,400.00, టెండరు డాక్యుమెంట్ ధర: (₹) 0, టెండరు ముగింపు తేది& సమయం:** 28-11-2025న 15.00గం.లు.
1. టెండరు షరతులు / పూర్తి పని యొక్క వివరాలు, పై పనుల యొక్క ఇదే తరహా స్వభావం, అర్హతా ప్రాతిపదిక మొదలగు వంటి ఇతర వివరాలు www.ireps.gov.in వద్ద వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన టెండరు డాక్యుమెంట్లలో లభిస్తాయి.
2. ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పులు/సవరణ గమనించుటకు టెండరు ముగింపు తేదీ ముందు వరకు వెబ్‌సైట్ www.ireps.gov.in దర్శించవలసిందిగా భావి టెండరుదారులకు సలహా ఇవ్వబడుచున్నది.
**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (టిఆర్ఎస్), ఎలక్ట్రిక్ లోకో షెడ్, విజయవాడ**

**టెండరు నెం. ఎం243-బోగి-20 తేది: 08-11-25** PUB/1406
భారత రాష్ట్రపతి తరఫున డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్/ ఆర్‌వైఎస్, దక్షిణ మధ్య రైల్వే, వ్యాగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి, 521241 వారు ఇ-టెండరు ఆహ్వానిస్తున్నారు.
1. పనిపేరు: ద.మ. రైల్వే, రాయనపాడు, వ్యాగన్ వర్క్‌షాప్ యొక్క ఆవరణల వద్ద "24 నెలల కాల వ్యవధి కొరకు బోగీ షాప్‌లో సిఎఎస్ఎన్‌యుబి బోగీల యొక్క క్లీనింగ్ స్ట్రిప్పింగ్, బోగీ స్ప్రింగ్‌ల సిఎఎస్ఎన్‌యుబి బోగీల యొక్క హెలిక్స్‌ప్రింగ్స్ యొక్క షాట్‌బ్లాస్టింగ్, స్క్రాపింగ్, క్లీనింగ్ & పెయింటింగ్ మరియు బివిజడ్ఐ ట్రాలీల యొక్క క్లీనింగ్". **పరిమాణం:** టెండరు డాక్యుమెంట్‌లో ఇవ్వబడిన విధంగా. **పూర్తి చేయు కాలం:** 24 నెలలు. **టెండరు విలువ: (₹) 5,07,68,252.80** (ఐదు కోట్ల ఏడు లక్షల అరవై ఎనిమిది వేల రెండు వందల యాభై రెండు రూపాయలు మరియు ఎనభై పైసలు మాత్రమే). **ఇఎండి: (₹) 4,03,900.00** (నాలుగు లక్షల మూడు వేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే). **టెండరు డాక్యుమెంట్ ధర:** ఉచితం. **ఆఫరు చెల్లుబాటు:** తెరచు తేదీ నుండి 60 రోజులు. **టెండరు రకం:** ఐఆర్‌జిసిసి-2022 వారిచే పేర్కొనబడిన విధంగా పనుల టెండరు. **టెండరింగ్ యొక్క విధానం:** ఓపెన్ టెండరు - సింగిల్ ప్యాకెట్. **బిడ్ ముగింపు సమయం & తేది:** 15.00 గం.లు తేది: 02-12-2025. **టెండరు డాక్యుమెంట్ & సవరణ:** వెబ్‌సైట్ http://www.ireps.gov.in దర్శించండి. **ఉత్తర ప్రత్యుత్తరాల కొరకు పోస్టల్ చిరునామా:** చీఫ్ వర్క్స్ షాప్ మేనేజర్, వ్యాగన్ వర్క్స్ షాప్, గుంటుపల్లి,-521241.
**డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్, వ్యాగన్ వర్క్‌షాప్/గుంటుపల్లి**

**బహిరంగ ఇ-టెండరు ప్రకటన నెం. ఎన్/ఇ.29/టిఆర్‌డి/టెండరు/21/ 2025-26 తేది: 06-11-2025** PUB/1407
దిగువ సంతకందారుచే దిగువ పనులకు కొరకు సీలువేసిన టెండర్లు ఆహ్వానించబడుచున్నవి.
1. **టెండరు నెం. :** ఎన్/ఇ.29/టిఆర్‌డి/టెండరు/21 /2025-26. **పనుల వివరణ :** నాందేడ్ డివిజన్: టిబిడి మరియు ప్రీ ఎన్ఐ/ఎన్ఐ పనుల మార్పు దృష్ట్యా ఆదిలాబాద్ యార్డులో ప్రస్తుత బాండింగ్ ప్లాన్‌కు చేర్పులు మరియు మార్పులు. **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **సుమారు విలువ:** 2610410.00, **బిడ్ సెక్యూరిటీ: (₹)** 52200.00, **ముగింపు తేది:** రూ.: 27-11-2025న 11.00గం.లు.
గమనిక: ఒకవేళ తెరచు తేది సెలవుదినం అయితే టెండరు మరుసటి పని దినమున తెరవబడును.
**డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ టిఆర్‌డి/ నాందేడ్**

**టెండరు ప్రకటన నెం.ఎల్‌జిడి/ఎల్/ 13/2025-26-ఓటి తేది: 10-11-2025** PUB/1409
భారత రాష్ట్రపతి తరఫున మరియు కొరకు వ్యవహరిస్తున్న డిప్యూటీ సిఇఇ/ఎల్‌జిడిఎస్ వారు టెండరు నెం. **ఎల్‌జిడి/ఎల్/13/ 2025-26/** ఓటి-ఇ-టెండరులో ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు- ముగింపు తేది 09-12-2025 న 15.00 గం.లకు. బిడ్డర్లు ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే వారి అసలు/సవరించిన బిడ్లను సమర్పించగలరు. ఈ టెండరులో మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు ఏవేని అటువంటి మాన్యువల్ ఆఫర్లు స్వీకరించిన విస్మరించబడును.
కాంట్రాక్టర్లు బయానా సొమ్ము (బిడ్ సెక్యూరిటీ) కొరకు ఈ టెండరులో చెల్లింపులు చేయుటకు ఇ-చెల్లింపు గేట్‌వే ద్వారా నగదు రూపంలో కాని లేదా భారతదేశం యొక్క షెడ్యూల్డు కమర్షియల్ బ్యాంక్ నుండి బ్యాంకు గ్యారంటీ బాండ్‌గా సమర్పించుట లేదా టెండరు డాక్యుమెంట్లలో పేర్కొన్న విధంగా చేయుటకు అనుమతించబడతారు.
బ్యాంకు గ్యారంటీ బాండ్ అనుబంధం-VI ఎ ప్రకారం ఉండాలి మరియు బిడ్ చెల్లుబాటు కాల వ్యవధి తరువాత 60 రోజుల కాల వ్యవధి కొరకు చెల్లుబాటవ్వాలి. ఒరిజినల్ బ్యాంక్ గ్యారంటీ బిడ్లు సమర్పించుటకు గడువు తేదీ యొక్క 5 పనిరోజులలోపు టెండరు డాక్యుమెంట్‌లో సూచించిన విధంగా ఎంపిక చేయబడిన అధికారిక వ్యయంగా అందజేయవలెను. ఇ-టెండరింగ్ పోర్టల్ (ఐఆర్ఇపిఎస్) లో బిడ్‌తోపాటు బిజి యొక్క స్కాన్ చేసిన ప్రతి సమర్పించక పోవుట మరియు / లేదా నిర్దేశిత కాల వ్యవధిలోపు ఒరిజినల్ బిజి సమర్పించని కారణంగా బిడ్ పూర్తిగా తిరస్కరించబడును.
01. **టెండరు నెం.:** ఎల్‌జిడి/ఎల్/13/2025-26/ఓటి **పని వివరణ:** రెండు సంవత్సరాల కాలవ్యవధి కొరకు సిడబ్ల్యుఎస్/ఎల్‌జిడి వద్ద కన్వెన్షనల్ ఎసి కోచ్ ఆర్ఎంపియుల యొక్క ఓటిహెచ్ కార్యకలాపాల కొరకు సమగ్రనిర్వహణ కాంట్రాక్టు. **ప్రకటిత విలువ (₹):** 7,16,74,217.71 (ఏడు కోట్ల పదహారు లక్షల డెబ్బై నాలుగు వేల రెండు వందల పదిహేడు రూపాయలు మరియు డెబ్బై ఒక పైసలు మాత్రమే). **బిడ్ సెక్యూరిటీ (₹)** 5,08,400/-. **పూర్తి చేయు కాలం:** అంగీకారపత్రం జారీ తేదీ నుండి 24 నెలలు. **ముగింపు తేది:** 09.12.2025న 15.00 గం.లకు. వెబ్‌సైట్ వివరాలు www.ireps.gov.in.
తదుపరి టెండరు షరతులు / వివరాలు (టెండరు డాక్యుమెంట్లలో లభించును) మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్, సవరణ కొరకు మా వెబ్‌సైట్ http://www.ireps.gov.inను దర్శించగలరు.
**డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, క్యారేజ్ వర్క్‌షాప్, లాలాగూడ**


# రాయపట్నం వద్ద గంజాయి స్వాధీనం

**-ఎస్సై ఉదయ్ కుమార్**



ధర్మపురి ,నవంబర్ 10(వుదయం ప్రతినిధి): మండలంలోని రాయపట్నం శివా రులో ఎస్సై ఉదయ్ కుమార్, పోలీస్ సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన తగర వు.రాజు అనే వ్యక్తి తన స్కూటీలో గంజాయి తరలిస్తు అనుమానస్పదంగా కనిపించగా ఆ వ్యక్తిని తని ఖీ చేయగా,అతని వద్ద నిషేధిత 130 గ్రాముల గంజాయి దొరికినది.ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉద య్ కుమార్ తెలిపారు.ఈ సంద ర్భంగా ఎస్సై మాట్లాడుతూ యు వత ఎలాంటి మత్తు పదార్థాలు, గంజాయి,మాదాకద్రవ్యాలకు బానిస కాకూడదని, నిషేధిత గంజాయి, మాదాకద్రవ్యాలను ఎవరైనా వినియోగించిన,సరఫరా చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని,గంజా యి గురించి ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు సమాచారం అందించాలని,వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్సై తెలిపారు.

# తెలంగాణ ప్రభుత్వ సహకారం రైతులకు అవగాహన



దమ్మపేట నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): తెలంగాణా ప్రభుత్వం సహకారంతో ఎం/యస్ క్రిష్ వ్యాస్ ఏ ఐ, తో అనుసందానం చేసే ప్రక్రియలో ఈ క్రింది గ్రామాల రైతులు అవగాహన కల్పించుటకు వీటి ప్రయోజనాలు : క్రిషివాస్ ఎయి, ద్వారా చీడపీడలు, తెగుళ్లు మరియు పోషకలోపాలు ముందుగా గుర్తించి సమస్య జటిలం కాకుండా సమస్యను ముందుగానే నివారించుకోవడంవలన రైతులు తక్కువ ఖర్చు తో లబ్ది పొందవచ్చు. దీనికి అణుగుణంగా ఈ క్రింద తెలపిన తేదీలలో ఆయా గ్రామాల రైతులు మల్లారం రైతు వేధిక యందు హాజరు కాగలరు. 1) తేదీ 12-11-25 మధ్యాహ్నం 2.30 కు మల్లారం, శాయనరావు పేట రెవెన్యూ గ్రామల రైతులు 2) తేదీ 13-11-25 మధ్యాహ్నం 2.30 ధమ్మపేట రెవెన్యూ గ్రామం రైతులు దీనికి అణుగుణంగా ధమ్మపేట ఏ డి ఏ, అశ్వరావుపేట, ఏవో, ఏ ఈ ఓ, హెచ్ ఈ ఓ, దమ్మపేట తూగోయిలఫెడ్ దమ్మపేట మండల సిబ్బంది, ఆయా గ్రామాల క్రిష్ వ్యాస్, ఎయి వాలంటీర్లు రైతులకు ముందుగా తెలియపరిచి అవగాహన సమావేశాన్ని విజయవంతం చేయగలరు. అని మండల వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు

# వడ్ల కొనుగోలు కేంద్రంలో కుంభకోణంపై జిల్లా అదనపు కలెక్టర్ కు పిర్యాదు



గద్వాల నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలోని రేవులపల్లి గ్రామంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నడుస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రంలో భారీ ఆర్థిక అక్రమాలు చోటు చేసుకున్నాయ అన్ని.ఈ కేంద్రంలో పనిచేస్తున్న వివోఏ సమాఖ్య నిధులు మరియు కమిషన్లను అక్రమంగా తన కుటుంబ సభ్యుల ఖాతాలకు మళ్లించినట్లు సమాఖ్య రికార్డుల ప్రకారం ప్రతి సీజన్‌లో వంద నుండి 125 రోజులపాటు పనిచేసినట్లు తప్పుడు లెక్కలు చూపించి, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లక్షల్లో రూపాయలు స్వాధీనం చేసుకున్నాడని గ్రామ రైతులు ఆరోపిస్తున్నారు ,రైతుల వద్ద నుండి నూటికి రెండు రూపాయల కమిషన్ వసూలు చేస్తూ, మహిళా సంఘాల పేరుతో తప్పుడు తీర్మానాలు, ఫోర్జరీ సంతకాలు, చెక్కులు మరియు స్టాంపులు తన నియంత్రణలో ఉంచి దుర్వినియోగం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి అంతేకాక, కొత్త మహిళా సంఘాలు, వికలాంగుల సంఘాలు ఏర్పాటుకు ప్రయత్నం చేయకపోవడం, శ్రీనిధి నిధుల లెక్కలు చూపకపోవడం వంటి అంశాలు కూడా విమర్శల కేంద్ర బిందువుగా మారాయి. గ్రామ మహిళా సంఘానికి రావలసిన సుమారు 16 లక్షల రూపాయలు అక్రమంగా వేరే ఖాతాలకు మళ్లించారని ఈ ఆరోపణలపై అధికారులు తక్షణమే విచారణ జరిపి, వివోఏ పై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావుకు వినతి పత్రం అందజేశారు

# ప్రజా వాగ్గేయకారుడు అందెశ్రీకి జోహారు

**-సిపిఐ(ఎమ్ ఎల్) మాస్ లైన్**



దమ్మపేట నవంబర్ 10 (వు దయం ప్రతినిధి ):తెలంగాణా రాష్ట్ర గీత రచయిత, ప్రజా వాగ్గేయకారుడు అందెశ్రీ ఆకస్మిక మరణం తెలంగాణా పల్లె పాటకు, ప్రజా గీతానికి తీరని లోటని సిపిఐ (ఎమ్ ఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ అభిప్రాయ పడింది. అందెశ్రీకి జోహార్లు అర్పించింది. ఆయన కుటుంబానికి, తోటి ప్రజా వాగ్గేయకారులకు సంతాపం తెలియచేస్తున్నది.అందెశ్రీ శ్రామిక వర్గం నుంచి ఎదిగిన ఆసువు ప్రజా గేయ రచయిత. ప్రజా పాటకు ఒక ప్రతినిధి. దిక్కార కవి. పాటను ప్రభువుల మెప్పుకు అప్పగించనీ కవి. పేదరికం భరించిన ప్రజా పాటకు చిరునామాగా నిలిచిన కవి.. అరుదైన పాటగాడు. మాయమై పోతున్న మనిషిని పట్టుక రావాలని తపించిన వాడు. కొమ్మ చెక్కితే బొమ్మరా.. కొలిచి మొక్కితే అమ్మరా అని తాత్వికతను చాటిన వాడు, తెలంగాణా మట్టి పరిమాలాలను పోరాట గాథలను పట్టి చెప్పిన మట్టి మనుషుల కవి.శ్రమజీవి జీవితం నుంచి ఆవిర్భవించిన ప్రజా గీతాకారుడు అందెశ్రీకి జోహార్లు అందజేసిన అమర్లపూడి రాము

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**-నేటి ప్రజావాణికి 51 ఫిర్యాదులు**
**-కలెక్టర్ బాదావత్ సంతోష్**



నాగర్ కర్నూల్ నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్లు పి అమరేందర్, దేవ సహాయం తో కలిసి దరఖాస్తుదారుల నుంచి అర్జీలు స్వీకరించారు,వివిధ సమస్యలపై సమస్యలపై 51 అర్జీలు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మకంతో ఎంతో దూరం నుంచి వ్యయప్రయాసాలకోర్చి వస్తుంటారని ఈ విషయంలో అధికారులు సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించేలా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. జిల్లా అధికారులు జాప్యం లేకుండా దరఖాస్తులను పరిష్కరించి దరఖాస్తుదారునికి సమాచారం తెలియపరచాలని జిల్లా అధికారులను కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం డిప్యూటీ కలెక్టర్లు హర్షవర్ధన్, అశోక్ కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పనిచేస్తుండగా, బ్రహ్మయ్య రియల్ ఎస్టేట్ వ్యాపారి

. ఇంటర్ చదివే పాప, ఎనిమిదో తరగతి చదువుతున్న బాబు ఉన్నారు. భార్యభర్తలకు ఒకరిపై ఒకరికి అనుమానం ఉంది. ఈ విషయమై తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఉదయం ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. కోపంతో బ్రహ్మయ్య.. ఇంట్లో ఉన్న క్రికెట్ బ్యాట్‌తో క్రిష్ణవేణి తలపై కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


**టెండరు ప్రకటన నెం.107_డిఆర్ఎం_డబ్ల్యు _హెచ్‌వైబి_25 తేది: 07-11-2025** PUB/1408
భారత రాష్ట్రపతి తరఫున మరియు కొరకు డివిజనల్ రైల్వే మేనేజర్/ పనులు, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు 03-12-2025న 15.00గం.ల వరకు. ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా దిగువ పనుల కొరకు బహిరంగ టెండర్లు ఆహ్వానిస్తున్నారు.
1.టెండరు నెం.: 107_డిఆర్ఎం_డబ్ల్యు _హెచ్‌వైబి _25 పని పేరు: హెచ్‌వైబి డివిజన్: ఎస్‌సి-ఎంయుజి సెక్షన్: ఎ) పిఎఫ్ నెం. 1 పై 25 మీ.లు మరియు పిఎఫ్ నెం. 2/3 పై 160 మీ.ల పొడవు కొరకు ఎస్‌జడ్‌బి, బి) పిఎఫ్ నెం. 2/3 పై 200 మీ.ల పొడవు కొరకు మరియు పిఎఫ్ నెం. 1 పై 300 మీ.ల పొడవు కొరకు కెఎంసి మరియు సి) పిఎఫ్ నెం. 2 పై 160 మీ.లు మరియు పిఎఫ్ నెం. 1 పై 210 మీ.ల పొడవు కొరకు బిఎస్ఎక్స్ వద్ద సిఓపి ఏర్పాటు చేయుట. సుమారు విలువ (₹): 16,86,18,809/-, ఇఎండి: (₹) 9,93,100/-.
**సీనియర్ డిఇఎన్/కో-ఆర్డ్/ హైదరాబాద్**
A1782
తదుపరి టెండరు షరతులు/వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు దయచేసి వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways. gov.in వద్ద దర్శించండి.


# ప్రభుత్వ భూములు విక్రయిస్తే ఉద్యమం:

ముషీరాబాద్, నవంబర్ 10(ఎ.ఎం.ఎస్): ప్రభుత్వ భూములను విక్రయిస్తే ఉద్యమిస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. ఆయా స్థలాల్లో బీసీ సంక్షేమ వసతిగృహాలు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు నీల వెంకటేశ్, బీసీ యువజన సంఘం అధ్యక్షుడు జిల్లపల్లి అంజి ఆధ్వర్యంలో..

# హజ్రత్ అమీనోద్దీన్ ఔలియా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన కాంగ్రెస్ నాయకులు నిఖిల్ రెడ్డి




ఊర్కొండపేట,నవంబర్ 10(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం మండలంలోని ఊర్కొండపేట హజ్రత్ అమీనోద్దీన్ ఔలియా ఉర్స్ షరీఫ్ వేడుకల్లో మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ ద్యాప నిఖిల్ రెడ్డి (DNR) పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వారి వెంట జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు

# పేటలో ఘనంగా మాజీ కౌన్సిలర్ మహేష్ జన్మదిన వేడుకలు



నారాయణపేట నవంబర్ 10( వుదయం ప్రతినిధి): నారాయణపేట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అంబేద్కర్ జిల్లా జాతర కమిటీ అధ్యక్షులు యు మహేష్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ప్రతి సంవత్సరం మిత్రులు,అభిమానులు కలిసి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న పేద రోగులకు పండ్లు,భోజనం పంపిణీ చేశారు. 4 అంగన్వాడీ స్కూల్ లో చిన్న పిల్లలకు పలకలు,బుక్స్,చాక్లేట్,ప్లేట్స్, గ్లాస్ లు పంపిణీ చేశారు.నారాయణ పేట జిల్లా లోని వివిధ గ్రామాల నుండి జన్మదిన వేడుకలకు హాజరయ్యారు.కర్ణాటక నుండి కూడా మహేష్ ఆత్మీయులు ఫ్రెండ్స్,అభిమానులు పెద్ద ఎత్తున నారాయపేటకు వచ్చి పెద్ద పులమలతో శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రముఖ కవి డాక్టర్ అందె శ్రీ అకాల మరణంపై ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి సంతాపం



మహబూబ్ నగర్,నవంబర్ 10(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ రచయిత, ప్రముఖ కవి డాక్టర్ అందె శ్రీ అకాల మరణం పట్ల మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డాక్టర్ అందె శ్రీ గారి మరణంతో తెలంగాణ సాహిత్యరంగానికి, రాష్ట్రానికి తీరని లోటు ఏర్పడిందని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన రచనలు, పాటలు ప్రజలకు అపారమైన ప్రేరణగా నిలిచి కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు

# ప్రజావాణికి 27 ఫిర్యాదులు



నారాయణపేట టౌన్ నవంబర్ 10( వుదయం ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 27 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జేవీఆర్ఓసిలో టాటా హిటాచి షావల్ ను ప్రారంభించిన సింగరేణి అధికారులు



సత్తుపల్లిజి, నవంబర్ 10 (వుదయం ప్రతినిధి) జె.వి.ఆర్ ఓసి బేస్ వర్క్ షాప్ లో 4.51 కోట్ల రూపాయలు విలువ కలిగిన 6.5 క్యూబిక్ మీటర్లు సామర్థ్యం కలిగిన టాటా హిటాచి షావల్ ను ఓపెన్ క్యాస్ట్ ల జనరల్ మేనేజర్ డి వి ఎస్ సూర్యనారాయణ రాజు ముఖ్య అతిధిగా హాజరై సత్తుపల్లి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు . తదుపరి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్వీఆర్ ప్రహ్లాద్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో జనరల్ మేనేజర్ గారు మాట్లాడుతు సింగరేణి లో 72 మిలియన్ టన్నుల బొగ్గు టార్గెట్ కు గాను, సింహభాగం బొగ్గు కేవలం సత్తుపల్లి నుండే ఉత్పత్తి అవుతుంది. కావున ఇటువంటి షావెల్స్ జె వి ఆర్ ఓ సి కి చాలా అవసరం అని తెలిపారు. జె వి ఆర్ ఓ సి ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ ప్రహ్లాద్ మాట్లాడుతూ ఇంత పెద్ద సామర్థ్యం కలిగిన యంత్రాలను వినియోగించడం వలన యాజమాన్యం నిర్దేశించిన టార్గెట్ ను త్వరగా చేరుకోవచ్చని అన్నారు. అదే విధంగా అతిథులు మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగి ఎటువంటి తొందరపాటు లేకుండా రక్షణ సూత్రాలు పాటిస్తూ రక్షణ తో కూడిన ఉత్పత్తి తీయాలని ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సూర్య నారాయణ రాజు సూపరింటెండెంట్ అఫ్ మైన్స్ రాజేశ్వర రావు,ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాస రావు, మేనేజర్ ఆపరేషన్స్ కళ్యాణ్ రామ్, వెల్ఫేర్ ఆఫీసర్ దేవదాన్, యూనియన్ ప్రతినిధులు సముద్రాల సుధాకర్ నరసింహ రావు నీలపాల రామారావు మరియు ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి సీఐ సదన్‌కుమార్



హుస్నాబాద్ చిగురుమామిడి,నవంబర్ 10(వుదయం ప్రతినిధి): చిగురుమామిడి, మత్తు పదార్థాలు, ఆన్లైన్ బెట్టింగ్‌ల నిర్మూలన ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని తిమ్మాపూర్ సీఐ గడ్డం సదన్‌కుమార్ అన్నారు. సోమవారం చిగురుమామిడి పోలీస్‌స్టేషన్‌లో "మన ఊరుమన బాధ్యత" గోడపత్రికలను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ పేర్కొన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను సేవించడం, అమ్మడం, రవాణా చేయడం, సాగు చేయడం, అలాగే ఆన్లైన్ బెట్టింగ్ ఆడడం లేదా ఇతరులను ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఇలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.మండలంలోని ప్రతి గ్రామానికి విలేజ్ పోలీస్ ఆఫీసర్లను కేటాయించామని, గ్రామాల్లో జరిగే అనుమానాస్పద కదలికలపై సమాచారం అందించి సామాజిక బాధ్యతను నెరవేర్చాలని ఆయన సూచించారు.మత్తు పదార్థాల వలన విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు సీఐ విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలు, ఆన్లైన్ బెట్టింగ్ వల్ల కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని పోలీస్ సిబ్బందిని ఆయన ఆదేశించారు. పాఠశాలలు, కాలేజీల్లో విద్యార్థులకు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మత్తు పదార్థాలు సేవించిన వారిని యూరిన్ పరీక్షల ద్వారా నిమిషాల్లోనే గుర్తించే సదుపాయం ఉందని, ఎవరూ తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రేణికుంట సాయికృష్ణ, ఏఎస్ఐ తిరుపతి, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**-మండల వ్యవసాయ అధికారి స్వామి నాయక్**



పెద్దవంగర, నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామి నాయక్, ఏపీఎం ఎండీ పాషా అన్నారు. మండలంలోని బొమ్మకల్, కొరిపల్లి, ఉప్పెరగూడెం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్రింటాలుకు రూ.2389, సాధారణ రకానికి రూ.2369గా ధర నిర్ణయించిందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. సరైన తేమశాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలన్నారు. రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఏఈవో లు యశస్విని, రాజు, సీసీ లు సుధాకర్, సుజాత, ఉమా, కంప్యూటర్ ఆపరేటర్ నూకల అనిల్, వీవోఏ లు, సెంటర్ నిర్వాహకులు, రైతులు రంగు శ్రీనివాస్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుడి బరితెగింపు మద్యం మత్తులో చిందులు



చెన్నరావుపేట ,నవంబర్ 10(వుదయం ప్రతినిధి): నెక్కొండ మండలానికి చెందిన ఓ ఉపాధ్యాయుడు నిన్న వరంగల్ లో జరిగిన ఒక ప్రైవేటు కార్యక్రమానికి ఫంక్షన్ హాల్ లో హాజరై ఒక సంఘానికి నాయకుడు అయిన ఉపాధ్యాయుడు ఫుల్లుగా మద్యం సేవించి తోటి ఉపాధ్యాయులను నానా బూతులు తిడుతూ నేను సంఘానికి నాయకుడిని నన్ను ఎవరేం చేస్తారు.నాకు అందరి అండ దండలు ఉన్నాయి అని వీరంగం సృష్టించి అదే సంఘానికి చెందిన జిల్లా నాయకుని పై దాడి చేయబోయాడని తెలిసింది. ఆ ఉపాధ్యాయుడు నెలల తరబడి పాఠశాలకు హాజరుకాడు పాఠశాలలోని విద్యార్థుల చదువులు నాశనం చేయడమే కాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తూ నన్ను ఎవరు ఏం చేస్తారు నేను అంతే హాజరుకాను అని బహిరంగంగానే గొప్పలు చెప్పుకుంటాడు. ఈయన గారి గురించి ఇటీవల తరచుగా దినపత్రికలలో వచ్చినప్పటికీ అధికారులు కానీ కలెక్టర్ కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు .చదువులు చెప్పవలసిన గురువులు ఇలా విధులకు నెలలు తరబడి హాజరుకాకుండా మద్యం సేవించి అందర్నీ తిట్టడం సమాజంలో చులకనవటం ఎంతవరకు సబబు సదరు ఉపాధ్యాయునిపై జిల్లా మండల అధికారులు ఇప్పటివరకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు ఇప్పటికైనా వరంగల్ జిల్లా కలెక్టర్ స్పందించి సదరు ఉపాధ్యాయునిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

వుదయం

మంగళవారం, నవంబర్ 11, 2025

# వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆలంపూర్ శాసనసభ్యులు



అలంపూర్ నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): జోగులంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ%శీ%లో నేడు ఎర్రవల్లి మండలం బీచుపల్లి గ్రామంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు అనంతరం ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు, అలాగే రైతులు కష్టపడి పండించిన పంటలను మధ్య దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మార్కెట్లలో పండించిన పంట ధాన్యాలను విక్రయించాలని రైతులకు ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా 10వ తరగతి విద్యార్థుల పరీక్షా ఫీజులు చెల్లించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



హుస్నాబాద్ నవంబర్10(వుదయం ప్రతినిధి): కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులందరి పరీక్షా ఫీజులను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ తన వేతన డబ్బులతో చెల్లించారు.సిద్దిపేట జిల్లాలోని విద్యార్థుల పరీక్షా ఫీజు కోసం రూ.1,41,025 మొత్తాన్ని బండి సంజయ్ తరపున బీజేపీ నాయకులు సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమవతికి చెక్కు రూపంలో అందజేశారు. 'మోదీ గిఫ్ట్' పేరుతో బండి సంజయ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు గంగిడి మోహన్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని సిద్దిపేట జిల్లాలో మొత్తం 1,118 మంది 10వ తరగతి విద్యార్థులు ఉన్నారని, వీరందరి ఫీజును బండి సంజయ్ భరించారని చెప్పారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనకూడదన్న ఉద్దేశ్యంతో మంత్రి స్వచ్ఛందంగా ముందుకొచ్చారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు సహాయహస్తం అందించిన బండి సంజయ్ కుమార్‌కు బీజేపీ తరఫున గంగిడి మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగిడి మోహన్ రెడ్డి, హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, బీజేపీ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు భూక్యా సంపత్ నాయక్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నీలం దినేష్, నాయకులు సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి కోసం....

- పేటలో నేడు బిజెపి అర్ధనగ్న నిరసన ప్రదర్శన
- బిజెపి జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్




నారాయణపేట నవంబర్ 10(వుదయం ప్రతినిధి): నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రజలకు కనీస వైద్యం అందించేందుకు ఆస్పత్రి ఏర్పాటు చేయక పోవడాన్ని నిరసిస్తూ ఈ నెల 11న పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో అర్ధనగ్న నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ తెలిపారు.సోమవారం ఆయన జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ,పట్టణ బిజెపి మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో 70 వేల జనాభా ఉన్నా పట్టణంలో ఉన్న ఆస్పత్రిని 12 కిలో మీటర్లు దూరంలో ఉన్న మెడికల్ కాలేజీ కి తరలించారని అన్నారు.ఆస్పత్రిని తరలించి 6 నెలలు గడిచిందని అప్పటి నుంచి పట్టణ ప్రజలతో పాటు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు కనీస వైద్యానికి నోచుకోక ఇప్పటి వరకు తమ దృష్టికి వచ్చిన 20 మంది సకాలంలో వైద్యం అందక మరణించారని తెలిపారు.ఆస్పత్రిని తరలించినప్పటి నుంచి బిజెపి అనేక ఉద్యమాలు చేపట్టిందని అయినా కాంగ్రెస్ ప్రభుత్వంలో స్పందన లేదని అన్నారు.బిజెపి ఉద్యమం చేసినప్పుడు మాజీ డిసిసి అధ్యక్షుడు ప్రెస్ మీట్ పెట్టి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో 8 కోట్లతో ఏరియా ఆస్పత్రి నిర్మిస్తామని అంతేకాకుండా ఎమ్మెల్యే చొరవతో మరో కోటి పెంచి నిర్మిస్తామని ప్రకటించారని ఇప్పటికీ ఒక్క అడుగు ముందుకు పడలేదని అన్నారు.ఇప్పటికే 20 మంది చనిపోయారని అక్కడ చ చ్చిన వాటిని మాత్రం పోస్టు మార్టం కోసం పాత ఆస్పత్రికి తీసుకు వస్తున్నారని అన్నారు.ఇంకెంత మంది చనిపోతే ఏరియా ఆస్పత్రి ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు.తక్షణమే ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ఇది వరకు పాత బస్టాండ్ లో ఉన్న చిన్న పిల్లల ఆస్పత్రిలో వెంటనే ఏరియా ఆస్పత్రిని ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ప్రజల వెంబడి బిజెపి ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు.మంగళవారం ఆస్పత్రి ఏర్పాటు కోసం బిజెపి నిర్వంచే అర్ధనగ్న నిరసన ప్రదర్శన లో బిజెపి కార్యకర్తలు,ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మహబూబ్ నగర్ లో జిల్లాస్థాయి స్టీరింగ్ కమిటీ సమావేశం కమిటీ సమావేశం



మహబూబ్నగర్ నవంబర్10 (వుదయం ప్రతినిధి): రాష్ట్ర ఆర్థిక, గణాంక శాఖ డైరెక్టరేట్ ఆదేశాల ననుసరించి 7 వ చిన్న నీటి పారుదల గణన,రెండవ నీటి వనరుల గణన 2023- 24 సంవత్సరం కు జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో ప్రజావాణి అనంతరం జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చైర్మన్ గా,జిల్లా రెవెన్యూ అధికారి,జిల్లా సాగునీటి పారుదల అధికారి,ఎస్.ఈ, విద్యుత్ శాఖ ,ఎస్.ఈ.పంచాయతీ రాజ్,డి.డి.భూగర్భ నీటి పారుదల శాఖ,డి.ఆర్.డి. ఓ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, ఈ.ఈ,ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ సభ్యులుగా, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మెంబర్ కన్వీనర్ గా జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా ఇరిగేషన్ గణన అధికారిగా జిల్లా కలెక్టర్,అదనపు ఇరిగేషన్ గణన అధికారిగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి,మున్సిపల్ గణన అధికారిగా మున్సిపల్ కమిషనర్ ,తహాశీల్దార్ మండల ఛార్జీ అధికారిగా ఉంటారని తెలిపారు. గ్రామ ఎన్యూమరేటర్ లుగా వ్యవసాయ విస్తరణ అధికారులు,గ్రామ పాలన అధికారులు,పంచాయతీ కార్యదర్శి,టెక్నికల్ అసిస్టెంట్,ఫీల్డ్ అసిస్టెంట్ లు గా పని చేస్తారని తెలిపారు. ఇరిగేషన్ ఏ. ఈ. ఈ,మండల ప్రణాళిక గణాంక అధికారి సూపర్వైజర్ లుగా ఉంటారని తెలిపారు.తహాశీల్దార్ లు వారం రోజుల్లో చార్జి రిజిస్టర్ తయారు చేసి శిక్షణ తరగతులు పూర్తి చేయాలని ఆదేశించారు.శిక్షణ అనంతరం చిన్న నీటి వనరుల గణన ప్రారంభం కానుందని తెలిపారు.సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ మృతికి నివాళులు



మరికల్ నవంబర్ 10 ( వుదయం ప్రతినిధి):మరికల్ మండల కేంద్రంలోని సోమవారం రాష్ట్ర గీత రచయిత కవి అందెశ్రీ కి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ఉపాధ్యాయులు విద్యార్థులు నివాళులు అనిపించి రెండు నిమిషాలు మౌనం పాటించారు కవి రాష్ట్ర గీతం ఎంతో మధురంగా పాడారని ఆయన మన రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారని తెలంగాణ ఉద్యమంలో ఆయన రాసిన పాటలు తెలంగాణ ఉద్యమానికి ఎంతో తోడు పడ్డదని వాళ్లు అన్నారు ఈ కార్యక్రమంలో నోబెల్ టాలెంట్ కరస్పాండెంట్ అనిల్ కుమార్ నవనీత వెంకటేశ్వర్లు వినీతమ్మ జ్యోతి అనిల్ కుమార్ రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలలో అక్షయపాత్ర వెంటనే రద్దు చేయాలి



ధన్వాడనవంబర్ 10 ( వుదయం ప్రతినిధి): ధన్వాడ మండల కేంద్రంలోని సోమవారం సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు టి వెంకటేష్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పాఠశాలల్లో అక్షయపాత్ర వద్దు వంటశాలలో ముద్దని ఆయన అన్నారు మధ్యాహ్న భోజనం కార్మికుల ఆధ్వర్యంలో నల్ల బీడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు అదేవిధంగా తదితర మండలాలలో మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం మండల విద్యాశాఖ అధికారి కి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద బలహీనులు పేద విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు మంచి భోజనం అందిస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలన్నీ వేతనాలు పెంచాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న అక్షయపాత్ర పథకాన్ని వెంటనే తొలగించాలని ఆయన అన్నారు 11వ తేదీన నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర సరేనా ఆందోళన చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు సునీతమ్మ ఎల్లమ్మ అనురాధ అంజమ్మ రేఖ శాయిదా బేగం నూర్జనా బేగం తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ అయిన సింగరేణి అధికారులకు ఘనంగా సన్మానం

- ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్.




సత్తుపల్లి నవంబర్ 10 (వుదయం ప్రతినిధి ): సత్తుపల్లి పట్టణం సింగరేణిలో కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు బదిలీపై కొత్తగూడెం ఏరియా వీ.కే ఓసి ప్రాజెక్ట్ కు ప్రాజెక్ట్ ఆఫీసర్ గా వెళ్తున్న సందర్భంగా మరియు అదేవిధంగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ సునీల్ వర్మ ను ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో సత్తుపల్లి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలతో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభ్యున్నతికి కార్మిక వర్గంతో కలిసిమెలిసి ఉత్పత్తి , ఉత్పాదకతలో కీలక పాత్ర పోషించినటువంటి ఆఫీసర్ నరసింహారావు అని కొనియాడారు. సింగరేణి సంస్థ సత్తుపల్లిలో ప్రప్రదమంగా నిర్వహించినటువంటి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కీలకపాత్ర పోషించినటువంటి నరసింహారావు ని అభినందించారు. సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించినటువంటి ఉత్పత్తి లక్ష్యం 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి మరియు సత్తుపల్లి కిష్టారం ఓసి కి నిర్దేశించినటువంటి ఉత్పత్తి లక్ష్యం 28 లక్షల ఉత్పత్తి , రవాణాకు ఐఎన్టియుసి యూనియన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుంది అని తెలియజేస్తూ కిష్టారం ఓసి అధికారులు , ఉద్యోగుల సహాయ సహకారాలతో ఉత్పత్తి సాధనకు కృషి చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు అఫ్రోజ్ రాజశేఖర్ గాడల రాజశేఖర్ అవునూరీ రాజేశ్వరరావుసందిరి శ్రీనివాస్ ,సంపత్ రాజశేఖర్, ఎం.డి అఫ్రోచ్ హేమంత్ మేడిపల్లి శ్రీనివాస్ రంగనేని శ్రీనాథ్ వామనమూర్తి నజీర్ గుడిపల్లి శ్రీనివాస్ సుక్రు కేడం కోటేశ్వర్ యాకూబ్ బొక్క శ్రీనివాస్ హమీద్ బాజీ సాహెబ్ మాలోత్ శంకర్ డి.ఎల్.ఆర్ కార్మిక సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంటపై అవగాహన కార్యక్రమం



పెద్దపల్లి జిల్లా: నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగును మరింత విస్తరించే దిశగా వ్యవసాయ సహకార సంఘాలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఆయిల్ పామ్ పంటపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలో రైతులు అధిక లాభాలను పొందే మార్గంగా ఆయిల్ పామ్ పంటను స్వీకరించాలని, సహకార సంఘాలు రైతులను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పరిధిలో కనీసం 100 ఎకరాలలో రాబోయే యాసంగి సీజన్‌లో ఆయిల్ పామ్ పంటను సాగు చేయాలని, మొత్తం జిల్లాలో 2000 ఎకరాల వరకు విస్తరించేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. శ్రీరాంపూర్ మండలంలో నిర్మాణం జరుగుతున్న తిరుమల ఆయిల్ కమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, వచ్చే 6 నుండి 8 నెలల్లో పూర్తవుతుందని తెలిపారు. ప్రతి ఎకరానికి మొక్కలు నాటడానికి, డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సబ్సిడీతో పాటు, మొదటి నాలుగు సంవత్సరాల వరకు ప్రోత్సాహకాలు అందిస్తోందని వివరించారు. మొదటి మూడు సంవత్సరాలు రైతులు మొక్కజొన్న, మిరప, కూరగాయలు, వేరుశనగ వంటి అంతర్ పంటల ద్వారా ఆదాయం పొందవచ్చని చెప్పారు. నాలుగవ సంవత్సరం నుండి ప్రతి ఎకరానికి లక్ష రూపాయల వరకు లాభం లభిస్తుందని, ఆయిల్ పామ్ మొక్క ఒకసారి నాటితే 30 సంవత్సరాల పాటు స్థిరమైన ఆదాయం వస్తుందని కలెక్టర్ వివరించారు. వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ పంట రైతులకు దీర్ఘకాల లాభదాయకమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి మాల, జిల్లా ఉద్యానవన అధికారి జగన్మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి


- జిల్లా కలెక్టర్ విజయేందిరా బోయ



మహబూబ్ నగర్ నవంబర్ 10(వుదయం ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలపై అందచేసిన దరఖాస్తులు సంబంధిత అధికారులు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు సమర్పించారు.ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న కలెక్టర్ దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి, పరిధిలో పరిష్కరించగలిగిన వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు.ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలను,కె.జి. వి లను,గురుకుల పాఠశాలలను సంబంధిత జిల్లా అధికారులు తనిఖీ లు నిర్వహించి విద్యా ఐ అప్ లో నమోదు చేయాలని సూచించారు.

# 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం ప్రభుత్వ చర్యలు.

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్



పెద్దపల్లి, నవంబర్ -10(వుదయం ప్రతినిధి): 2025 వానాకాలం పంట సీజన్ సంబంధించి రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా తో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం 2025 వానాకాలం పంట కొనుగోలు పై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , సీఎస్ కే.రామ కృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ పెద్దపల్లి నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి ఈ వీసి లో పాల్గోన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, 1640 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ఓపెన్ చేయలేదని, వీటిని తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు కమిట్మెంట్ ఇచ్చిందని, దీనికి అనుగుణంగా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా వేస్తూ అవసరమైన మేర వాహనాలు , ఇతర ఏర్పాట్లు సిద్ధం చేయాలని అన్నారు. దేశం చరిత్ర లోనే మొదటిసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఒకే సీజన్ లో కొనుగోలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించి పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని మంత్రి తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా లక్ష 10 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కట్టుదిట్టంగా జరుగుతూ, రైతులకు కొంత మేర ఉపశమనం లభించేలా పని చేయాలని అన్నారు. తేమ శాతం లేకపోయినా కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం రావడం లేదని అన్నారు. పత్తి, ధాన్యం పంటల ఆర బెట్టుకుని నిర్ణీత తేమశాతం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్తే రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని మంత్రి తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా సమీపంలో గల జిన్నింగ్ మిల్లు కు మ్యాప్ చేసి పత్తి పంట విక్రయం జరిగేలా చూడాలని అన్నారు. సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ,. నవంబర్ నెలలో అధికంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని సీఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 3 లక్షల 41 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంతో జిల్లాలో 394 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేశామని తెలిపారు. రాబోయే 20 రోజులలో 1.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్,జిల్లా సహకార అధికారి శ్రీమాల జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు,

**–జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**





నాగర్ కర్నూల్ నవంబర్ 10(వుదయం ప్రతినిధి) సోమ వారం హైదరాబాద్ నుండి వరి, మొక్కజొన్న , పత్తి సేకరణ" పైన సెక్రటేరియట్ లో ప్రధాన పంటల కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, అన్ని జిల్లాల కలెక్టర్లు, తో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి అదనపు కలెక్టర్ పి అమరేందర్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూలుజిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుంచి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, మాట్లాడుతూ......, రైతులకు ఎలాంటి నష్టమూ జరగకుండా అన్ని చర్యలూ చేపట్టాలని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో రైతులకు కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలనీ, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా కొనుగోళ్లు జరగేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల నుండి రానున్న నాలుగు వారాల్లో 100% ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఇటీవల కురిసిన వర్షాలతో రైతులు పండించిన ధాన్యం తడవడంతో చాలా ఇబ్బందుల్లో ఉన్నారని, రైతులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులు పండించిన వివిధ రకాల పంటలకు ప్రక్రియలను అత్యంత పారదర్శకంగా వేగవంతంగా పూర్తి చేయాలని, కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రులు కలెక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ మంత్రులకు వివరించారు. జిల్లావ్యాప్తంగా 1,62,690 ఎకరాల్లో 4,55,532 క్వింటాళ్ల వారి దిగుబడి కానుందని, 58,516 ఎకరాల్లో 1,63,848 క్వింటాళ్ల మొక్కజొన్న దిగుబడి కానని, 2,81,466 ఎకరాల్లో 3,37,759 క్వింటాళ్ల పత్తి దిగుబడి కానున్నట్లు వ్యవసాయ అధికారులు అంచనాల ప్రకారం అవసరమైన కొనుగోలు కేంద్రాలను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని, వరి కొనుగోళ్లకు 236 కొనుగోలు కేంద్రాలు, మొక్కజొన్న కొనుగోళ్లకు 15 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటివరకు 13 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పత్తి కొనుగోళ్లకు 17 కేంద్రాలుగా ఇప్పటివరకు 12 కొనుగోలు కేంద్రాల ద్వారా 27377 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసి 21 కోట్ల రూపాయలను 1295 మంది రైతులకు చెల్లించినట్లు వివరించారు. జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాల వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని, అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించి కొనుగోలు కేంద్రాల వివరాలను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా పౌరసరఫరాల అధికారి నరసింహారావు, డిఎం సివిల్ సప్లై రాజేందర్ , జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, జిల్లా కో–ఆపరేటివ్ అధికారి రఘునాథ్ రావు, డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేసు పార్టీ అధికారి అనుఫ్ రెడ్డి, మార్క్ ఫైడ్ అధికారి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

- సమిష్టిగా ఉండిసమస్యలపై పోరాడి ఇండ్ల స్థలాలు ఇండ్లు సాధించుకోవాలి.
- జర్నలిస్టుల సంక్షేమమే టీడబ్ల్యూజే ఎఫ్ ప్రధాన లక్ష్యం
- రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్.




భూపాలపల్లి,నవంబర్ 10(వుదయం ప్రతినిధి): జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలనీ, సమిష్టిగా ఉండి... సమస్యలపై పోరాడి ఇండ్ల స్థలాలు, ఇండ్లు సాధించుకోవాలనీ,జర్నలిస్టుల సంక్షేమమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రధాన లక్ష్యం అని ఆ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్ అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటేశ్వర్లు తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందన్నారు.జర్నలిస్టులకు జీతభత్యాలు లేకుండా 24 గంటలు నిద్రాహారాలు మాని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ పనిచేస్తున్నారన్నారు. జర్నలిస్టులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం లేదని , జర్నలిస్టు ఆరోగ్య భద్రత లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు మరణిస్తే వారి కుటుంబానికి మీడియా అకాడమీ నుండి కేవలం లక్ష రూపాయలు మాత్రమే అందించి చేతులు దులుపుకుంటున్నారని ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . మృతిచెందిన జర్నలిస్టు భార్యకు కేవలం 3వేల పెన్షన్ అందిస్తున్నారని ఇకనుండి 5వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు జారీ చేసిన హెల్త్ కార్డులు పనిచేయకుండా పోయాయని పని ఒత్తిడి వలన అనేక మంది జర్నలిస్టులు అనారోగ్యం పాలవుతురనితెలిపారు.జర్నలిస్టులతో పాటు వారి కుటుంబాల ఆరోగ్య పరిస్థితులు గాలిలో దీపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన జర్నలిస్టుల కు అక్రిడిటేషన్ కార్డ్స్ అందించటం లో ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు నివేశ స్థలాలను సంబంధించి పాలసీ ప్రకటించి ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీడియా గడ్డు పరిస్థితులను అవగాహన చేసుకుంటూ ముందుకు వెళ్లాల్సిన బాధ్యత జర్నలిస్టు యూనియన్ల భుజస్కందాలపై ఉందన్నారు. జర్నలిస్టు సమస్యల సాధన కోసం యూనియన్లకు అతీతంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని,రానున్న రోజులలో మీడియాస్థితిగతులు మరింత జటిలంగా మారనున్నాయని తెలిపారు. జర్నలిస్టుల హక్కులు సాధించేవరకు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులంతా సమన్వయంతో సమిష్టిగా ఉండాలని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడాలని సూచించారు. జిల్లా కమిటీలలో ఉన్న బాధ్యులు, సభ్యులు యూనియన్ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని, అదే విధంగా బాధ్యతతో వ్యవహరించి స్థానిక జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. అందరూ ఐక్యతతో హక్కుల సాధనకు కృషి చేయాలని కోరారు. సమన్వయంతో పని చేసి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి గుజ్జ సారేశ్వరరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు కొలుగూరి సంజీవరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతల కుమార్ యాదవ్, గాదె రమేష్, కోశాధికారి మండల రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ములకల లక్ష్మారెడ్డి, కొండ్ర రమేష్, జాయింట్ సెక్రటరీలు తూటిచెర్ల దుర్గయ్య, సుంకరి శ్రీధర్, సామల ధనుంజయ, తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ప్రవీణ్ కుమార్, కార్యదర్శి బండి కమలాకర్, కోశాధికారి ఏనుగుల భాస్కర్, ఉపాధ్యక్షులు తిరుపతి, జిల్లా మీడియా కన్వీనర్ పుల్ల సృజన్, కార్యవర్గ సభ్యులు రహీం పాషా, నామాల రమేష్,మంద జోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించండి

**–హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**–ప్రజావాణి కార్యక్రమానికి 158 అర్జీలు**



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

హనుమకొండ, నవంబర్ 10 (వుదయం జిల్లా ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలకు అర్జీలను అందజేశారు. ప్రజలు వినతి పత్రాలను అందజేస్తూ సమస్యలను కలెక్టర్ కు తెలియజేయగా ఓపిగ్గా విన్నారు. వెంటనే సంబంధిత అధికారులను ప్రజలు అందించిన వినతులపై పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలు పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, హౌసింగ్, ఇతర శాఖలకు సంబంధించి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు 158 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, డి ఆర్ డి ఓ మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, సిపిఓ సత్యనారాయణరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ తరహాలో, బీసీ రిజర్వేషన్ల ఉద్యమం

**–బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ జరగాల్సిందే**

**–వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**




బీసీ రిజర్వేషన్ల కోసం దీక్ష చేస్తున్న బీసీ సంఘం

హనుమకొండ, నవంబర్ 10 (వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి పురుడు పోసుకున్న కాకతీయ యూనివర్సిటీ గడ్డ మీద మళ్లీ బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్పించి, బీసీలకు సత్వర న్యాయం చేయాలని, మేమెంతో మాకంతా వాటా అంటూ ధర్మంగా పోరాడుతున్న బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటే కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజ్యాంగ సవరణ చేయాలని బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీలోని ఎస్డీఎల్సీ ప్రాంగణంలో బీసీ విద్యార్థి జేఏసీ కాకతీయ యూనివర్సిటీ చైర్మన్ ఆరేగంటి నాగరాజు గౌడ్ నేతృత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేస్తూ, బీసీ విద్యార్థులు ధర్మదీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ధర్మదీక్షను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుండి అన్ని రంగాల్లో వెనుకబడిన బీసీ కులస్తులకు రిజర్వేషన్లు లేని కారణంగా బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడి, అగ్రవర్ణ రాజకీయ పార్టీల జెండాలు మోసే కార్యకర్తలు గాను, ఓట్లు వేసే యంత్రాలుగాను మిగిలిపోయారన్నారు. దేశంలో అన్ని వర్గాల వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉంటే, కేవలం బీసీలకు మాత్రం రిజర్వేషన్లు లేని కారణంగా రాజకీయంగా, ఆర్థికంగా అణచివేతకు గురిచేయబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ విద్యార్థులు చేస్తున్న ధర్మదీక్షతోనైనా కేంద్ర ప్రభుత్వం బీసీలకు రాజ్యాంగపరంగా రిజర్వేషన్లను కల్పించేందుకు ముందుకు రావాలని, లేనియెడల ఉద్యమాన్ని గ్రామస్థాయి నుండి పటిష్టం చేసి, గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరుబాట పట్టి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచుతామని హెచ్చరించారు. కేయూ పాలకమండలి సభ్యులు, బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డా. చిర్ర రాజు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పంతానికి పోయి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును అడ్డుకొని బీసీలకు అన్యాయం చేయొద్దని, బీసీ రిజర్వేషన్లను కల్పిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి పేరు వస్తుందని, బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని ఆయన ఆరోపించారు. అగ్రవర్ణ రాజకీయ పార్టీలలోని నాయకులంతా పార్టీలకతీతంగా బీసీ ఉద్యమంలో కలిసి రాకపోతే వారికి రాజకీయ భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు. కొందరు అగ్రవర్ణ పార్టీలకు తలొగ్గిన నేతలు బీసీ ఉద్యమాన్ని నీరు కార్చేందుకు కుట్రలు చేస్తున్నారని, వారిని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ విద్యార్థులు రిజర్వేషన్లను సాధించేందుకు పోరుబాట పట్టారని, వారి పోరాటం ఉగ్రరూపం దాల్చకముందే కేంద్ర ప్రభుత్వం వెంటనే దిగివచ్చి బీసీలకు జనాభా దామాషా ప్రకారం చట్టసభలలో రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్మదీక్షను తెలుగు డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి మామిడి లింగయ్య నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి బీసీ జేఏసీ వైస్ చైర్మన్లు బోనగాని యాదగిరి గౌడ్, దాడి మల్లయ్య యాదవ్, దొడ్డపల్లి రఘుపతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చు ఆనందం, రాష్ట్ర కార్యదర్శి భీమగాని యాదగిరి గౌడ్, బీసీ నాయకులు బక్కి అవినాష్, ప్రొఫెసర్లు మంద సారంగపాణి, శ్రీనివాసరావు, ఆకుతోట శ్రీనివాస్, సంఘాని మల్లేశ్వర్, కృష్ణ యాదవ్, సంకినేని వెంకన్న, రమేష్, బీసీ విద్యార్థి నాయకులు సుమన్, అజయ్, గణేష్, రాజశేఖర్, రాజ్ కుమార్, నితిన్, సంజీవ్, రాజేష్, అనిల్, వినోద్, సాయి కృష్ణ, మహేష్, నాగరాజ్ యాదవ్, నాగరాజు పటేల్, చిర్ర సుమన్, వేముల మహేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మాతృత్వం మహిళలకు ఒక వరం

**–ప్రతి గర్భిణీ సాధారణ ప్రసవానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.**

**–మాతా శిశు ఆరోగ్య సంరక్షణకు సీమంతాలు తోడ్పాటు**



నాగర్ కర్నూల్ నవంబర్ 10 (వుదయం ప్రతినిధి)భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలు 23నవంబర్ 25 పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సత్యసాయి మందిరంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు సత్యసాయి మహిళల ఆధ్వర్యంలో సోమవారం నాడు నిర్వహించారు.సాయిబాబా దేవాలయం ఆలయ ప్రధాన అర్చకులు వావిలాల రాజశేఖర్ శర్మ వచ్చిన అతిథులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి గైనకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ నీలిమ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మహిళలకు మాతృత్వం ఒక వరమని, గర్భస్థ సమయంలో తీసుకోవలసిన పలు జాగ్రత్తలను వివరించారు.ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు పొందాలని సాధారణ ప్రసవానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. మాతా శిశు సంరక్షణకు ఈ సీమంతాలు గర్భిణీ ఆరోగ్య నికి తోడ్పాటు అవుతాయని అన్నారు. వైద్యులు సూచించిన మేరకు ప్రతి గర్భిణీ వ్యాధి నిరోధక టీకాలు, పోషక ఆహారం, సూచించిన ప్రత్యేక మందులను వేసుకోవాలని అన్నారు. సాయి మందిరంలో 15 మంది చిన్నారులకు అక్షరాభ్యాసాలు, నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ కార్మికులకు నూతన వస్త్రాలు, శాలువలతో ప్రత్యేకంగా సన్మానించారు..జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 45 మంది గర్భిణీలకు సామూహిక సీమంతాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. గర్భిణీలకు నూతన వస్త్రాలు పూలు పండ్లు గాజులు పసుపు కుంకుమలు ఇచ్చి వేద మంత్రో చరణాల మధ్య సామూహిక సీమంతాలను నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాద పంపిణీ సామూహికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హకీమ్ లక్ష్మి కళ , అదనపు జిల్లా కలెక్టర్ అమరేందర్ సతీమణి శ్రీదేవి , స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సౌమ్య, డాక్టర్ కవిత, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి. ప్రసన్న, డాక్టర్ మేఘనా రెడ్డి, గర్భిణీలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి మహిళా కన్వీనర్ మిడిదొడ్డి సువర్ణ, సాయి గీత, సావిత్రి , వీణ , జ్యోతి, సునీత , లావణ్య, యాదమ్మ, శారద, పద్మలత, సునందన, సుప్రజ, కన్వీనర్ హకీం విశ్వప్రసాద్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య, సాయి భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# అందెశ్రీ కి అక్షర నివాళులు!

**–డిజిటియు రాష్ట్ర అధ్యక్షులు కొమురయ్య పెండ్యాల**



హనుమకొండ, నవంబర్ 10 (వుదయం జిల్లా ప్రతినిధి) :ఆదేశ్రీ ఆకస్మిక మరణం పొందిన సందర్భము గా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన కొమురయ్య పెండ్యాల డిజిటియు రాష్ట్ర అధ్యక్షులు మరియు కాకతీయ యూనివర్సిటీ బీఈడీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టరు నల్లారి. శ్రీనివాస్, డాక్టర్ జగన్, డాక్టరు. కోటేశ్వర్ రావు. సుభాష్ రిపోర్టర్ , డాక్టర్ .వంగాల సుధాకర్, రిటైర్డ్ హెడ్మాస్టర్ ముచింతల. హనుమంత రావు, రిటైర్డ్ టీచర్ మొగిలి మరియు తదితరులు పాల్గొని , పూలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది ఈ సందర్భంగా డిజిటీయు రాష్ట్ర అధ్యక్షులు కొమురయ్య పెండ్యాల మాట్లాడుతు. ప్రముఖ రచయిత అందెశ్రీ ఈరోజు ఉదయం లాలాపేటలోని ఆవారి నివాస గృహంలో ఆకస్మికంగా స్పృహ తప్పి పడిపోయారు. కుటుంబ సభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించగా, చికిత్సపొందుతూ మరణించారు. 1961 జూలై 18న ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండల పరిధిలోని రేబర్తి గ్రామం(ప్రస్తుతం సిద్దిపేట జిల్లా)లో జన్మించారు. నిరక్షరాస్యుడైన ఎల్లయ్య పశువుల కాపరిగా జీవితం రంభించారు. తగ గళంతో, కలంతో గొప్ప రచయితగా ఎదిగారు. ఆశు కవితలు చెప్పడలో దిట్ట అయిన ఎల్లయ్య గారు, కలం పేరు అందెశ్రీ తో అనేక పాటలు రాసారు. తెలంగాణా ఉద్యమ గీతాలతో పాటు అనేక సామాజిక గీతాలు రచించారు. యమైపోతున్నడమ్మా మనిషన్నవాడు, కొమ్మ చెక్కితె బొమ్మరా, కొలిచి మొక్కితె అమ్మరా లాంటి పాటలు అందెశ్రీ గారి సామాజిక దృష్టికి ఉదాహరణ గలగల గలగల గల్లు జూడు ఓరుగల్లు అంటూ సుదీర్ఘమైన వరంగల్ జిల్లా చరిత్రను తగ గళంతో ఒక పాటలో వివరించిన గొప్ప సాహితీవేత్త అందెశ్రీ. అందెశ్రీ కలం నుండి మన , తెలంగాణ ఉద్యమాన్ని ఉరకలెత్తించిన జయ జయహే తెలంగాణ గీతం, తెలంగాణా రాష్ట్ర గీతంగా ఎంపికై, ప్రతీ రోజు రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ఆలపించబడుతున్నది. వరంగల్ ఉమ్మడి జిల్లా కు గర్వ కారణం. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన అందెశ్రీ ని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సన్మానించి, కోటి రూపాయలు బహుమతిగా అందజేసింది. ఇది ఆయన నిబద్ధతకు , నిదర్శనం కవులకు దక్కిన గౌరవం అందెశ్రీ సేవలకు,వరించిన గౌరవాలు, పురస్కారాలు కాకతీయ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్, రాష్ట్ర ప్రభుత్వం నంది పురస్కారం, యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, జానకమ్మ జాతీయ పురస్కారం, దాశరథి.కృష్ణమాచార్య సాహితీ పురస్కారం, లోక్ నాయక్ పురస్కారం. మన ఉమ్మడి వరంగల్ జిల్లా అందెశ్రీ ముద్దుబిడ్డ అకాల మరణం విచారకరం. సాహితీ లోకానికి తీరని లోటు. అందెశ్రీ భౌతికంగా మన మధ్య లేకపోయినా, వారి ఉద్యమ స్ఫూర్తి అజరామరం అందరికీ ఆదర్శం అందెశ్రీ మరణం పట్ల డిజిటియు పక్షాన సంతాపం ప్రకటిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నాం వారి ఆశయాలు ఆదర్శనీయం . సమాజం నిండు మనసుతో మీకు నివాళులు అర్పిస్తుంది





# బిజినెస్





## డిజిటల్ పసిడి బాండ్లకు రక్షణ లేదు..!

ఆన్‌లైన్‌లో విక్రయిస్తోన్న పసిడి బాండ్లు తమ నియంత్రణ పరిధిలోకి రావని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) స్పష్టం చేసింది. అలాంటి డిజిటల్ గోల్డ్ ఉత్పత్తులు ప్రస్తుత చట్టాల ప్రకారం అవి సెక్యూరిటీలు గానీ, కమోడిటీ డెరివేటివ్‌లు కావని తెలిపింది. కాబట్టి వాటికి సెబీ నియంత్రణ వర్తించదని.. అవి పూర్తిగా సెబీ వెలుపల పని చేస్తాయని పేర్కొంది. అలాంటి ఉత్పత్తులకు సెక్యూరిటీల మార్కెట్ పరిధిలోని పెట్టుబడిదారుల రక్షణ విధానాలు ఏవీ లేవని హెచ్చరించింది. బంగారంలో పెట్టుబడుల కోసం చాలా మంది ఇటీవల కాలంలో డిజిటల్ గోల్డ్‌పై ఆధారపడుతున్నారు. ముఖ్యంగా దంతెరస్, అక్షయతృతీయ లాంటి రోజున ఫిన్‌టెక్ వేదికలు రూ.100 నుంచే డిజిటల్ పసిడిని ఇంటి వద్ద నుంచే కొనుగోలు చేయవచ్చని వినియోగదారులను ఊరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ వినియోగదారులను అప్రమత్తం చేస్తూ ఈ ప్రకటన విడుదల చేసింది. డిజిటల్ లేదా ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో లభించే గోల్డ్ ఉత్పత్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మదుపర్లను హెచ్చరించింది. దీనివల్ల ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందంటూ తెలిపింది. డిజిటల్ గోల్డ్‌లో కౌంటర్ పార్టీ, ఆపరేషనల్ రిస్కులు పొంచి ఉంటాయని హెచ్చరించింది. అంటే సదరు ప్లాట్‌ఫామ్ తిరిగి డబ్బు చెల్లించలేకపోవడం, నిర్వహణపరమైన ఇబ్బందులకు ఆస్కారం ఉంటుందని తెలిపింది.

## రూ.10,000 కోట్ల ఐపీఓలు.. లిస్ట్‌లో ఫిజిక్స్ వాలా వంటి దిగ్గజ కంపెనీలు




స్టాక్ మార్కెట్‌లో పబ్లిక్ ఇష్యూల సందడి కొనసాగుతూనే ఉంది. ఈ వారం సైతం పలు కంపెనీల ఐపీఓలు సబ్‌స్క్రిప్షన్ ప్రారంభిస్తున్నాయి. మొత్తం 5 ఐపీఓలు ఉండగా అన్నిలో మూడు మెయిన్ బోర్డు కేటగిరీ నుంచి రెండు ఎస్ఎంఈ సెగ్మెంట్ నుంచి ఉన్నాయి. ఆయా కంపెనీల సబ్‌స్క్రిప్షన్లు నవంబర్ 11 నుంచి 14వ తేదీ మధ్య జరగనున్నాయి. ఈ ఐదు కంపెనీలు మొత్తం కలిపి రూ.10,000 కోట్లకు పైగా సమీకరించే లక్ష్యంతో ఉన్నాయి. ఎడ్యుకేషన్, హరిత ఇంధనం నుంచి ఆటోమోటివ్ టెక్నాలజీ, ఫార్మా రంగాల వరకు ఈ కంపెనీలు విస్తరించి ఉన్నాయి. మెయిన్ బోర్డు నుంచి వస్తున్న ఎడ్‌టెక్ కంపెనీ ఫిజిక్స్ వాలా పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 11న మొదలై 13వ తేదీ వరకు కొనసాగుతుంది. షేర్ల ప్రైస్ బ్యాండ్ రూ.103-109గా నిర్ణయించారు. ఐపీఓ ద్వారా రూ.3480 కోట్లు సమీకరించనుంది. బీఎస్ఈ, ఎన్ఎస్ఈ రెండింటిలోనూ లిస్టింగ్ కానుంది. కోటక్ మహీంద్రా క్యాపిటల్ ఈ పబ్లిక్ ఇష్యూను నిర్వహిస్తోంది. ఆటోమోటివ్ సిస్టమ్స్ లీడర్ టెన్నెకో క్లీన్ ఎయిర్ ఇండియా పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.3,600 కోట్లు సమీకరించే లక్ష్యంతో ఉంది. మొత్తంగా ఆఫర్ ఫర్ సేల్ ద్వారానే షేర్లు విక్రయిస్తోంది. ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 12న మొదలై 14వ తేదీ వరకు కొనసాగనుంది. ఒక్కో షేరుకు రూ.378-397గా నిర్ణయించారు. ఎమ్వీ ఫోటోవోల్టాయిక్ పవర్ కంపెనీ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.2900 కోట్లు సమీకరించనుంది. ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 11న మొదలవుతోంది. నవంబర్ 13వ తేదీ వరకు కొనసాగుతుంది. ఒక్కో షేరుకు రూ.206-217గా నిర్ణయించారు. ఎస్ఎంఈ విభాగం నుంచి వస్తున్న ప్రముఖ కంపెనీల్లోమహామాయ లైఫ్ సైన్సెస్ ఐపీఓ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 11న ఓపెన్ అవుతోంది. నవంబర్ 13వ తేదీ వరకు అందుబాటులో ఉంది. ఈ పబ్లిక్ ఇష్యూ ప్రైస్ బ్యాండ్ రూ.108-114గా నిర్ణయించారు. ఈ ఐపీఓ ద్వారా రూ.70.44 కోట్లు సమీకరించనుంది. టెక్ సొల్యూషన్స్ సేవల సంస్థ వర్క్ మేట్స్ కోర్ 2 క్లౌడ్ సొల్యూషన్ సంస్థ ఈ వారం ఎస్ఎంఈ నుంచి వస్తున్న మరో ఐపీఓ. పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.69.84 కోట్లు సమీకరించనుంది. ఇక సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 11న మొదలై 13వ తేదీ వరకు కొనసాగుతుంది. ఒక్కో షేరు ధర రూ.200-204గా నిర్ణయించారు.




## అదానీ చేతికి జైప్రకాశ్ అసోసియేట్స్!

జైప్రకాశ్ అసోసియేట్స్ లిమిటెడ్ (జేఏఎల్)ను దివాలా పరిష్కార ప్రక్రియ ద్వారా కొనుగోలు చేయడంలో విజయవంతమైన బిడ్డర్‌గా నిలిచే అవకాశం అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్‌కు ఉందని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అయిదేళ్లలో చెల్లింపులు చేస్తామని వేదాంత బిడ్ వేయగా.. రెండేళ్లలోనే కొనుగోలు మొత్తాన్ని చెల్లిస్తామనే అదానీ ఆఫర్ మెరుగ్గా ఉందని చెబుతున్నారు. వాస్తవానికి సెప్టెంబరు ప్రారంభంలో, జేఏఎల్ రుణదాతలు నిర్వహించిన వేలంలో రూ.12,505 కోట్ల నికర ప్రస్తుత విలువ (ఎన్‌పీవీ) ఆఫర్‌తో వేదాంతా గ్రూప్ ముందు నిలిచింది. తదుపరి వేదాంతాతో పాటు జేఏఎల్ కోసం పోటీపడిన అదానీ, దాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్, జిందాల్ పవర్ లిమిటెడ్, పీఎన్‌సీ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్‌తోనూ రుణదాతలు చర్చలు జరిపి, బిడ్ విలువ పెంచాలని కోరారు. అక్టోబరు 14న ఈ సంస్థలన్నీ సీలు చేసిన కవర్లలో కొత్తగా పరిష్కార ప్రణాళికలు సమర్పించాయి. వీటిపై చర్చించడానికి, సాధ్యాసాధ్యాలు అంచనా వేయడానికి జేఏఎల్ రుణదాతల కమిటీ (సీఓసీ) గత వారం సమావేశమైంది. మూల్యాంకనం తర్వాత అదానీ ఎంటర్‌ప్రైజెస్ పరిష్కార ప్రణాళికకు అత్యధిక స్కోరు ఇచ్చినట్లు సమాచారం. ఆ తర్వాత దాల్మియా సిమెంట్ (భారత్), వేదాంతా లిమిటెడ్ ఈ రేసులో ఉన్నాయని తెలుస్తోంది. వచ్చే రెండు వారాల్లో పరిష్కార ప్రణాళికను సీఓసీ ఓటింగ్‌కు పెట్టే అవకాశాలున్నాయి. రుణదాతలకు రెండేళ్లలోపు చెల్లింపులు చేస్తామని ఆఫర్ ఇచ్చిన అదానీ గ్రూప్, విజయవంతమైన బిడ్డర్‌గా నిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.


## పీపీఎఫ్, సుకన్య సమృద్ధి సహా బెస్ట్ పోస్టాఫీస్ స్కీమ్స్

సంప్రదాయ పెట్టుబడిదారులు పెద్దగా రిస్క్ కోరుకోరు. ఎలాంటి రిస్క్ లేకుండా గ్యారెంటీ రిటర్న్స్ అందించే పెట్టుబడి పథకాలను ఎంచుకుంటారు. ఇక్కడ బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లతో పాటు పోస్టాఫీస్ స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్ వంటివి ఉంటాయి. ఇక్కడ నిర్దిష్ట పెట్టుబడి ప్రకారం.. నిర్ణీత కాల వ్యవధికి కచ్చితమైన రిటర్న్స్ అందుకోవచ్చు. ఎలాంటి రిస్క్ ఉండదు. చాలా చిన్న మొత్తాల్లో కూడా ఇక్కడ ఇన్వెస్ట్ చేసేందుకు అవకాశం ఉంటుంది. వీటిల్లో వార్షిక ప్రాతిపదికన 7-8 శాతం మధ్య వడ్డీ రేట్లు ఉన్నాయి. వీటిల్లో నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ నుంచి పీపీఎఫ్ (పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్), సుకన్య సమృద్ధి అకౌంట్, సీనియర్ సిటిజెన్స్ సేవింగ్స్ స్కీమ్ వంటివి బాగా ఆదరణ పొందాయి. పీపీఎఫ్- ఇందులో ప్రస్తుతం వడ్డీ రేటు వార్షిక ప్రాతిపదికన 7.10 శాతంగా ఉంది. ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ. 500 నుంచి గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు ఇన్వెస్ట్ చేయొచ్చు. ఇక్కడ ఏడాదిలో ఒకేసారి లేదా ఇన్‌స్టాల్‌మెంట్లలో చెల్లించొచ్చు. ఇక్కడ పాత పన్ను విధానంలో ట్రిపుల్ టాక్స్ బెనిఫిట్స్ ఉంటాయి. పెట్టుబడి, వడ్డీ, మెచ్యూరిటీ రాబడిపై టాక్స్ వర్తించదు. వరుసగా 15 ఏళ్లు ఇందులో ఇన్వెస్ట్ చేయాలి. సుకన్య సమృద్ధి యోజన- ఇందులో వడ్డీ రేటు 8.20 శాతంగా ఉంది. కనీసం ఆర్థిక సంవత్సరంలో రూ. 250 నుంచి గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు పెట్టొచ్చు. ఇక్కడ కూడా పన్ను ప్రయోజనాలు పొందొచ్చు. ఇది ఆడపిల్లల కోసమే ఉద్దేశించింది. పాప వయసు పదేళ్లలోపే ఇందులో చేరాల్సి ఉంటుంది. ఇక్కడ కూడా వరుసగా 15 ఏళ్లు డబ్బులు కట్టాలి. కిసాన్ వికాస్ పత్ర- ఇక్కడ వడ్డీ రేటు 7.5 శాతంగా ఉంది. 115 నెలల్లో పెట్టుబడి కచ్చితంగా డబుల్ అవుతుంది. కనీసం రూ. 1000 నుంచి ఇన్వెస్ట్ చేయొచ్చు. గరిష్ట పరిమితి లేదు. మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ వడ్డీ రేటు 7.50 శాతంగా ఉంది. ఇక్కడ కనీసం రూ. 1000 నుంచి గరిష్టంగా రూ. 2 లక్షల వరకు పెట్టుబడి పెట్టొచ్చు. ఇక్కడ టెన్యూర్ 2 సంవత్సరాలుగా ఉంది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్- ఇందులో వడ్డీ రేటు 7.7 శాతంగా ఉంది. ఇక్కడ కూడా గరిష్ట పెట్టుబడి పరిమితి లేదు.




ఇక్కడ ఐదేళ్ల టెన్యూర్ ఉంటుంది. నేషనల్ సేవింగ్స్ టైమ్ డిపాజిట్ అకౌంట్- ఇక్కడ వడ్డీ రేట్లు వార్షిక ప్రాతిపదికన 6.9 శాతం నుంచి 7.5 శాతంగా ఉన్నాయి. గరిష్ట పెట్టుబడి పరిమితి లేదు. ఇక్కడ 1, 2, 3, 5 సంవత్సరాల పరిమితితో ఉంటాయి. సీనియర్ సిటిజెన్స్ సేవింగ్స్ స్కీమ్ విషయానికి వస్తే వడ్డీ రేట్లు 8.20 శాతంగా ఉన్నాయి. ఇక్కడ కనీసం రూ. 1000 నుంచి గరిష్టంగా రూ. 30 లక్షల వరకు ఇన్వెస్ట్ చేయొచ్చు. ఇక్కడ కూడా ఐదేళ్ల పరిమితి ఉంటుంది. నిర్దిష్ట వడ్డీ రేటు ప్రకారం.. ప్రతి 3 నెలలకు ఓసారి వడ్డీ వస్తుంది. 60 ఏళ్లు పైబడిన వారు ఇందులో చేరేందుకు అర్హులు.

## నిఫ్టీ 25,600కు రికవరీ అవ్వచ్చో




ఈ వారం స్టాక్ మార్కెట్లు సానుకూల ధోరణితో, పరిమిత శ్రేణిలో కదలాడొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. నిఫ్టీ-50 సూచీ 25,500-25,600 స్థాయులకు రికవరీ అయ్యే అవకాశాలున్నాయని అంటున్నారు. 'ఈవారం 25,300-25,800 స్థాయిలో నిఫ్టీ కదలాడొచ్చు. ప్రస్తుత స్థాయులు కొనుగోళ్లకు ఆకర్షణీయంగా ఉన్నాయ'ని సాంకేతిక నిపుణులు చెబుతున్నారు. '50 రోజుల చలన సగటు కంటే దిగువన ట్రేడింగ్ అవుతుండడంతో, స్వల్పకాలంలో బలహీనతలు కనిపిస్తున్నాయి. నిఫ్టీ 25,600 నిరోధ స్థాయి దిగువన చలించినంత కాలం.. పెరిగినపుడల్లా విక్రయించే వ్యూహాన్ని అనుసరించొచ్చ'ని అంటున్నారు. నిఫ్టీ-50 కంపెనీల్లో బజాజ్ ఫైనాన్స్, ఓఎన్‌జీసీ ఫలితాలు సోమవారం వెలువడనున్నాయి. దేశీయంగా ద్రవ్యోల్బణ గణాంకాలు, అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ పరిణామాలూ ప్రభావం చూపొచ్చు. విదేశీ పోర్టుఫోలియో మదుపర్లు (ఎఫ్‌పీఐ) అక్టోబరులో రూ.14,610 కోట్ల నికర కొనుగోళ్లు జరిపినా, ఈ నెలలో ఇప్పటికే రూ.12,569 కోట్ల విక్రయాలు జరిపారు. జనవరి నుంచి చూస్తే, ఎఫ్‌పీఐలు రూ.1.50 లక్షల కోట్ల పెట్టుబడులను ఉపసంహరించినట్లు అయ్యింది.

## ఒలెక్ట్రాకు రూ.49.5 కోట్ల లాభాలు




ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ (ఓజీఎల్) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 4.2 శాతం వృద్ధితో రూ.49.5 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.47.6 కోట్ల లాభాలు నమోదు చేసింది. 2025-26 క్యూ2 ఫలితాలకు ఆ కంపెనీ బోర్డు శనివారం ఆమోదం తెలిపింది. ఈ త్రైమాసికంలో ఒలెక్ట్రా రెవెన్యూ 25.4 శాతం పెరిగి రూ.657 కోట్లకు చేరింది. 2024-25 ఇదే త్రైమాసికంలో రూ.524 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. అయితే మార్జిన్లు మాత్రం 15.5 శాతం నుంచి 13.6 శాతానికి తగ్గాయి. గడిచిన క్యూ2లో 375 వాహనాలను డెలివరీ చేసి నూతన మైలు రాయిని సాధించినట్లు ఒలెక్ట్రా తెలిపింది. ఇప్పటివరకు 3254 వాహనాలు డెలివరీ చేయటంతో పాటు 9818 వాహనాల ఆర్డర్ బుక్‌తో భవిష్యత్ అభివృద్ధికి బలమైన పునాది వేసుకుంది. 'ఒక త్రైమాసికంలో అత్యధికంగా 375 ఎలక్ట్రిక్ వాహనాలు, అందులో 25 ఎలక్ట్రిక్ టిప్పర్లు విజయవంతంగా డెలివరీ చేయడం మాకు గర్వ కారణం. ఆపరేషనల్ సామర్థ్యంపై ఫోకస్ పెట్టడం ద్వారా ఆదాయంలో, లాభంలో గణనీయమైన వృద్ధి సాధించాము. భారతదేశంలో తొలిసారిగా బ్లేడ్ బ్యాటరీ ప్యాక్ సర్టిఫికేషన్ సాధించినందుకు సంతోషిస్తున్నాము.'' అని ఒలెక్ట్రా మేనేజింగ్ డైరెక్టర్ మహేశ్ బాబు పేర్కొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## వెల్లుల్లి రెబ్బలు తింటే పుష్కలమైన ఆరోగ్యం..!



వెల్లుల్లి ఆరోగ్యానికి ఒక సూపర్ ఫుడ్‌గా పరిగణిస్తారు. ఇది ప్రతి ఇంట్లోనూ తప్పనిసరిగా ఉపయోగించే ముఖ్యమైన సుగంధ ద్రవ్యం. పోషకాలు, ఔషధ గుణాలు సమృద్ధిగా ఉన్న వెల్లుల్లిని ప్రతిరోజూ తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం, రోగనిరోధక శక్తి, జీర్ణ ఆరోగ్యం, ఎముకల ఆరోగ్యంతో పాటు పూర్తి శరీరాన్ని సంపూర్ణ ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే, ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి తినడం వల్ల శరీరానికి రెట్టింపు ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు వివరిస్తున్నారు. వెల్లుల్లి ప్రతి భారతీయ వంటగదిలో కనిపించే ఒక సాధారణ కూరగాయ. వంటకాల రుచిని పెంచడానికి దీనిని వంటకాల్లో వాడుతుంటారు.

దీనిని గ్రేవీలలో కూడా ఉపయోగిస్తారు. కానీ, వెల్లుల్లిలో ఔషధ గుణాలు పుష్కలంగా ఉన్నాయని మీకు తెలుసా? ఇందులో విటమిన్ బి6, విటమిన్ సి, మాంగనీస్, సెలీనియం, ఫైబర్ ఉన్నాయి. ఇవి మన ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. అయితే, ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి తినడం వల్ల శరీరానికి రెట్టింపు ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు వివరిస్తున్నారు. వెల్లుల్లి ఒక దివ్యౌషధం. మీరు దానిని ప్రతిరోజూ తినాలి. ఇది రుచికరమైనది, ఔషధం రెండూ విధాలుగా పనిచేస్తుంది. వెల్లుల్లి తినటం వల్ల మీరు ఎప్పుడూ అనారోగ్యానికి గురికాకుండా ఉంటారు. వెల్లుల్లికి మందులు లేకుండానే రోగనిరోధక శక్తిని బలోపేతం చేసే శక్తి ఉంది. వెల్లుల్లి గుండె జబ్బులను నివారించగల చెడు కొలెస్ట్రాల్‌ను కూడా బయటకు పంపడంలో సహాయపడుతుంది. మీ రోగనిరోధక శక్తిని పెంచుకోండి – ప్రతిరోజూ 2 నుండి 3 వెల్లుల్లి రెబ్బలు పచ్చిగా తినడం వల్ల మీ శరీరం రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది – వెల్లుల్లిని క్రమం తప్పకుండా తినడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. ఇది మీ గుండె ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. బరువు తగ్గడం – వెల్లుల్లిలో కొవ్వును కాల్చడానికి సహాయపడే అనేక సమ్మేళనాలు ఉన్నాయి. ఇది మన జీవక్రియను కూడా పెంచుతుంది. కాబట్టి, వెల్లుల్లిని తీసుకోవాలి. జీర్ణక్రియను మెరుగుపరచండి– ఎవరికైనా మలబద్ధకం, అజీర్ణం లేదా గ్యాస్ సమస్య ఉంటే వారు రోజూ వెల్లుల్లి తినాలి. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి తినాలి. తొక్క తీసి 2 నుండి 3 పచ్చి వెల్లుల్లి రెబ్బలు నమిలి తినేయాలి. ఆ తర్వాత ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగొచ్చు. కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలనుకునే వారు వెల్లుల్లిని తేనెలో ముంచి తినాలి.



## వాల్‌నట్స్ ఆహారంలో యాడ్ చేసుకుంటే.. ఆ సమస్యలపై నో వర్రీ..

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ఆహారాల్లో వాల్‌నట్స్ కూడా ఒకటి. వాల్‌నట్స్‌ను నిత్యం ఆరోగ్యంలో భాగం చేసుకుంటే చెడు కొలెస్ట్రాల్‌కు అడ్డుకట్ట వేయవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. దాదాపు 600కిపైగా మందిని పరిగణలోకి తీసుకొని మరీ శాస్త్రవేత్తలు ఈ నిర్ణయానికి వచ్చారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ఆహారాల్లో వాల్‌నట్స్ కూడా ఒకటి. వాల్‌నట్స్‌ను నిత్యం ఆరోగ్యంలో భాగం చేసుకుంటే చెడు కొలెస్ట్రాల్‌కు అడ్డుకట్ట వేయవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. దాదాపు 600కిపైగా మందిని పరిగణలోకి తీసుకొని మరీ శాస్త్రవేత్తలు ఈ నిర్ణయానికి వచ్చారు. వాల్‌నట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని మనందరికీ తెలిసిందే. ఆరోగ్య నిపుణులు కూడా వాల్‌నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకోమని సూచిస్తుంటారు. తాజాగా ఈ విషయాన్ని మరోసారి రుజువు చేశారు స్పెయిన్‌కు చెందిన డి బార్సిలోనా పరిశోధకులు. సుమారు 628 మందిని పరిగణలోకి తీసుకొని మరీ శాస్త్రవేత్తలు ఈ నిర్ణయానికి వచ్చారు.ప్రతిరోజూ అరకప్పు వాల్‌నట్స్‌ను తీసుకోవడం ద్వారా చెడు కొలెస్ట్రాల్‌కు చెక్‌పెడుతూ గుండె ఆరోగ్యాన్ని బాగు చేస్తుందని పరిశోధనల్లో తేలింది. వాల్‌నట్స్‌ను నిత్యం ఆహారంలో భాగం చేసుకున్న వారిలో కొలస్ట్రాల్ స్థాయిలు 8.5 శాతం తగ్గినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు.అమెరికన్ హార్ట్ అసోషియేషన్ ప్రకారం వాల్‌నట్స్‌లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. సాధారణంగా ఇది చేపలలో లభిస్తుంది. ఇది కూడా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీంతో ఎలాంటి గుండె సంబంధిత సమస్యలు రావు. వాల్‌నట్స్ హృదయానికే కాకుండా మెదడు ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా గర్భిణీలు వాల్‌నట్స్ తీసుకోవడం వల్ల పుట్టబోయే చిన్నారి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు.

## బొప్పాయి గింజలు తింటున్నారా..?



బొప్పాయి ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరమైన ఆహారం. పోషకాలకు శక్తివంతమైన ఇది శరీరానికి అవసరమైన పోషకాలను తిరిగి నింపడంలో సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండే బొప్పాయిలో ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, అమైనో ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర పోషక లోపాలను పూరించడానికి సహాయపడతాయి. బొప్పాయిలోని ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. శరీర పనితీరును సరైన రీతిలో నిర్వహిస్తుంది. అయితే, బొప్పాయి మాదిరిగానే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కానీ, మనం బొప్పాయి తిన్న తర్వాత విత్తనాలను పారేస్తాము. మీరు పారేస్తున్న బొప్పాయి గింజలు కేవలం వ్యర్థ పదార్థాలు మాత్రమే కాదు.. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయని మీకు తెలుసా?మీరు మాంసాహారం తినకపోతే ఈ విత్తనాలు మీ శరీరంలోని ప్రోటీన్ లోపాన్ని పూరించడంలో సహాయపడతాయి. ఈ విత్తనాలను తినడం వల్ల పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. వాటిలో ఫైబర్, పపైన్, కార్పైన్ వంటి జీర్ణ ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి సరైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తాయి.బొప్పాయి విత్తనాలలో ఆరోగ్యకరమైన మోనోఅన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ నియంత్రణలో సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.ఈ విత్తనాలలో ఫ్లేవనాయిడ్లు, ఫినాలిక్ సమ్మేళనాలు వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి అవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. బొప్పాయి గింజల్లో మెగ్నీషియం, పొటాషియం, కాల్షియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఆరోగ్యానికి అవసరమైన వివిధ అమైనో ఆమ్లాలు కూడా వీటిలో ఉంటాయి. బొప్పాయి గింజల్లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది రోగనిరోధక శక్తిని బలంగా ఉంచుతుంది. మీరు ఈ విత్తనాలను కూడా తినాలి. బొప్పాయి గింజల్లో యాంటీ–ఆక్సిడెంట్లు, విటమిన్లు మరియు మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి చర్మం, జుట్టు సంబంధిత సమస్యలను దూరం చేయడంలో దివ్యౌషధంగా పనిచేస్తుంది. బొప్పాయి గింజలు తీసుకుంటే ఊబకాయ సమస్య తగ్గుతుంది.


ఈ గింజల నీటిని పరగడపున తాగితే నడుము చుట్టూ పేరుకుపోయిన కొవ్వు కరిగిపోతుంది. కడుపు నిండిన భావన కలిగిస్తుంది. దీని వల్ల జీర్ణశక్తి, జీవక్రియకి మంచిది. మొత్తం బరువుని కంట్రోల్ చేయడంలో తోడ్పడుతుంది.

## బాదం నుండి పిస్తా వరకు.. ఇలా తీసుకుంటేనే మేలు..



డ్రై ఫ్రూట్స్‌లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి మన ఆరోగ్యానికి చాలా రకాలుగా మేలు చేస్తాయి. వీటిని రోజూ తినడం వల్ల గుండె, మెదడు, ఎముకలు బలపడటమే కాకుండా, చర్మం, జుట్టు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. కానీ వాటిని తినేటప్పుడు వాటి పరిమాణాలను గుర్తుంచుకోవడం చాలా ముఖ్యమని చాలా మందికి తెలియదు. ఆరోగ్యంగా ఉండటానికి, పోషకమైన ఆహారాన్ని తినడం మాత్రమే సరిపోదు. వాటిని సరైన పరిమాణంలో తీసుకోవడం ఎంతో ముఖ్యం. డ్రై ఫ్రూట్స్‌కు కూడా ఇది వర్తిస్తుంది. వాటిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి మన ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయి.
అయితే వీటిని ఎక్కువగా తినడం వల్ల కొన్ని సార్లు బరువు పెరగవచ్చు.. అలాగే తక్కువగా తినడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందకపోవచ్చు. కాబట్టి సరైన పరిమాణంలో తీసుకోవడం ముఖ్యం. బాదం: బాదం మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. రోజూ 4 నుండి 7 బాదంపప్పులను రాత్రిపూట నీటిలో నానబెట్టి ఉదయం తినడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. వాటిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఇ, మెగ్నీషియం, ఫైబర్, ప్రోటీన్, ఒమేగా–3 పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెరను నియంత్రిస్తాయి, బరువును నియంత్రనలో ఉంచుతాయి. నానబెట్టిన బాదంపప్పుల చర్మం సులభంగా ఒలిచిపోతుంది, దీని వలన శరీరం వాటి పోషకాలన్నింటినీ పూర్తిగా గ్రహిస్తుంది.
వాల్నట్: వాల్‌నట్స్ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వాటిలో ఒమేగా–3 కొవ్వులు ఉంటాయి, ఇవి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. 3–4 వాల్‌నట్‌లను రాత్రిపూట నానబెట్టి ఉదయం తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది, రక్తపోటు, మధుమేహం, బరువును నియంత్రించవచ్చు. ఎండుద్రాక్ష : ఎండుద్రాక్ష అంటే వీటిని ఎండలో లేదా డీహైడ్రేటర్‌లో ఎండబెట్టవచ్చు. వాటిని పచ్చిగా కూడా తినవచ్చు లేదా నీటిలో నానబెట్టి పాలు, పెరుగు, సలాడ్‌లు లేదా గ్రానోలాలో కలిపి తీసుకోవచ్చు. ఎండుద్రాక్షలో ఫైబర్, ఇనుము, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ప్రతిరోజూ 40%–%60 గ్రాముల ఎండుద్రాక్ష తినడం వల్ల శక్తి స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది.అలాగే మీ జుట్టు, ముఖానికి సహజమైన మెరుపును జోడిస్తుంది.పిస్తాపప్పు : పిస్తాపప్పులు రుచికరంగా, ఆరోగ్యకరంగా ఉంటాయి. వాటిలో యాంటీఆక్సిడెంట్లు, ప్రోటీన్, బరువు తగ్గడానికి, మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి సహాయపడే అనేక ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి . మీరు రోజుకు 25%–%30 పిస్తాపప్పులను స్నాక్‌గా తినవచ్చు. జీడిపప్పు: జీడిపప్పులో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. వీటిని పచ్చిగా లేదా తేలికగా వేయించి తినవచ్చు అలాగే పండ్ల సలాడ్‌లు, డెజర్ట్‌లు లేదా వివిధ రకాల వంటకాల్లో కూడా ఉపయోగించవచ్చు. జీడిపప్పులు మంచి శక్తికి మూలం, ఇవి ఎముకలు, మెదడు, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. రోజుకు 12 నుండి 15 జీడిపప్పులు తినడం ప్రయోజనకరంగా ఉంటుంది.

## ఉదయాన్నే బ్లాక్ కాఫీ తాగుతున్నారా ?



చాలా మంది తమ రోజును కాఫీతో ప్రారంభిస్తారు. కాఫీ తాగడం వల్ల ఉదయం ఉత్సాహంగా ఉంటారు. అన్ని రకాల కాఫీలలో బ్లాక్ కాఫీ అత్యంత ప్రయోజనకరంగా పనిచేస్తుంది. కెఫిన్‌తో పాటు, ఆరోగ్యానికి ప్రయోజనకరంగా భావించే అనేక ఇతర పదార్థాలు ఇందులో ఉన్నాయి. బ్లాక్ కాఫీ తాగడం వల్ల కాలేయ కొవ్వు తగ్గుతుందని, కాలేయ పనితీరు పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మీరు దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించాలనుకుంటే బ్లాక్ కాఫీ తాగడం ప్రారంభించవచ్చు. బ్లాక్ కాఫీ మీ ఆయుష్షును పెంచుతుందని ఒక అధ్యయనం వెల్లడించింది. కాఫీ వినియోగం, మరణాల తగ్గింపు మధ్య బలమైన సంబంధం కనుగొనబడింది. చక్కెర, పాలు లేకుండా బ్లాక్ కాఫీ తాగడం వల్ల మరణ ప్రమాదం తగ్గుతుందని తేలింది. ప్రతిరోజూ 1 నుండి 2 కప్పుల కెఫిన్ కలిగిన కాఫీ తాగేవారికి అన్ని కారణాల వల్ల మరణాల ప్రమాదం, గుండె జబ్బుల వల్ల మరణించే ప్రమాదం తక్కువగా ఉంటుంది. దీని అర్థం బ్లాక్ కాఫీ మీ గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో, మీ ఆయుష్షును పెంచడంలో సహాయపడుతుంది. బ్లాక్ కాఫీ తాగడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. జీర్ణ సంబంధ సమస్యలు ఉంటే మాత్రం కాఫీ ఎక్కువగా తాగొద్దు. కొలెస్ట్రాల్‌ఉదయం ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగితే కొవ్వు కరుగుతుంది. చెడు కొలెస్ట్రాల్ ఉన్నవారు ప్రతిరోజూ ఉదయం బ్లాక్ కాఫీ తాగడం మంచిది. బ్లాక్ కాఫీ శరీరంలో మెటాబలిజం రేటును పెంచుతుంది. తద్వారా కేలరీల ఖర్చు పెరిగి సులువుగా బరువు తగ్గుతారు. అందుకే బరువు తగ్గాలంటే ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగడం మేలు. బ్లాక్ కాఫీ తాగడం వల్ల నాడీ వ్యవస్థ ఉత్తేజితం అవుతుంది. తద్వారా శరీరంలో శక్తి స్థాయి పెరుగుతుంది. రోజంతా ఎనర్జిటిక్‌గా ఉంటారు. రోజూ పరిమిత మోతాదులో బ్లాక్ కాఫీ తాగితే హృదయ సమస్యలు ఉండవు. గుండె నాళాల్లో కొవ్వు పేరుకుపోకుండా ఉంటుంది. బ్లాక్ కాఫీలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మ సమస్యలు నివారిస్తాయి. బ్లాక్ కాఫీ తాగడం వల్ల మూడ్ బాగుంటుంది. ఉత్సాహంగా రోజును ప్రారంభించవచ్చు. చికాకు, ఆందోళన వంటి సమస్యలు ఉండవు. బ్లాక్ కాఫీ లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. ఫ్యాటీ లివర్ వంటి సమస్యల నుంచి కాపాడుతుంది. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడం కోసం ఈ బ్లాక్ కాఫీ తాగడం మేలు. ఉదయాన్నే బ్లాక్ కాఫీ తాగితే మెదడు పనితీరు మెరుగుపడుతుంది. జ్ఞాపకశక్తి బాగుంటుంది. మతిమరుపు రాకుండా కాపాడుకోవచ్చు.

## ద్రాక్షపండ్లు అతిగా తినేస్తే.. అనారోగ్యాన్ని వెంట పెట్టుకున్నట్టే..

ద్రాక్ష తినడం వల్ల శరీరానికి అనేక విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు అందుతాయి. ద్రాక్ష ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. అయితే ద్రాక్షను ఎక్కువగా తినడం వల్ల అనేక నష్టాలు కూడా కలుగుతాయని మీకు తెలుసా. ద్రాక్ష చాలా తియ్యగా ఉంటుంది. ఎక్కువ తింటే కిడ్నీ సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి, మీరు ద్రాక్షను పరిమిత పరిమాణంలో తీసుకోవాలి. బరువు పెరుగుతుంది– ద్రాక్ష పండ్లను ఎక్కువగా తినడం వల్ల ఊబకాయం పెరుగుతుంది. ద్రాక్ష చాలా తియ్యగా ఉంటుంది. ఇందులో కేలరీల పరిమాణం చాలా ఎక్కువ. అధిక కేలరీల తీసుకోవడం బరువు పెరగడానికి దారితీస్తుంది. విటమిన్–కె, థయామిన్, ప్రోటీన్, కొవ్వు, పీచు, కాపర్ ద్రాక్షలో ఉంటాయి. ద్రాక్షను ఎక్కువగా తినడం వల్ల బరువు పెరిగే ప్రమాదం ఉంది. విరేచనాలు– తమకు అవసరమైన దానికంటే ఎక్కువ ద్రాక్షను తినే వ్యక్తులు, విరేచనాలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ద్రాక్ష తియ్యగా ఉండటం వల్ల కడుపు సమస్యలు వస్తాయి. అందుకే కడుపుబ్బరం వచ్చినప్పుడు ద్రాక్షను ఎక్కువ మోతాదులో తీసుకోకూడదని అంటారు. కిడ్నీ సమస్యలు– మధుమేహం, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు ద్రాక్షను ఎక్కువగా తినకూడదు. ఇది దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. డయాబెటిక్ రోగి రక్తంలో చక్కెర స్థాయి పెరగడం ప్రారంభమవుతుంది. ద్రాక్షను ఎక్కువ పరిమాణంలో తినడం వల్ల మూత్రపిండాలు, మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అలర్జీ సమస్య– ద్రాక్షపండ్లను ఎక్కువగా తినేవారికి చేతులు, కాళ్లలో కూడా అలర్జీ సమస్య ఉండవచ్చు. ద్రాక్షలో ద్రవ ప్రోటీన్ బదిలీ ఉంది. ఇది అలెర్జీ సమస్యలను కలిగిస్తుంది. దీని వల్ల ముఖంపై దురద, దద్దుర్లు, వాపులు వస్తాయి. ద్రాక్షను ఎక్కువగా తినడం వల్ల కూడా అనాఫిలాక్సిస్ వస్తుంది. గర్భధారణలో ఇబ్బందులు– ద్రాక్షలో పాలీఫెనాల్ అనే మూలకం ఉంటుంది. దీని కారణంగా, పుట్టబోయే బిడ్డలో ప్యాంక్రియాటిక్ సమస్యలు కనిపిస్తాయి. గర్భధారణ సమయంలో ద్రాక్షను ఎక్కువగా తినడం వల్ల గర్భధారణ మధుమేహం వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది.



# సినిమా




## భగవంత్ కేసరి పోలికలు ఉన్నాయే



రాజకీయ రంగప్రవేశానికి ముందు తన చివరి సినిమాగా విజయ్ ప్రకటించుకున్న జన నాయకుడు నుంచి మొదటి ఆడియో సింగల్ వచ్చేసింది. తెలుగు డబ్బింగ్ ఇంకా అవ్వలేదు కాబట్టి ప్రస్తుతానికి తమిళ వర్షన్ రిలీజ్ చేశారు. అనిరుధ్ రవిచందర్ తనదైన స్టైల్ లో అభిమానులు ఊగిపోయే రేంజ్ లో ట్యూన్ ఇచ్చాడు. సాధారణ ప్రేక్షకులకు ఎలా అనిపిస్తుందనేది ఇంకొద్ది గంటలు ఆగితే క్లారిటీ వస్తుంది. ఈ మధ్య తన స్థాయి పాటలు ఇవ్వలేకపోతున్నాడని అనిరుధ్ మీద కామెంట్స్ ఉన్నాయి. కూలిలో కూడా మౌనికా ఒకటే క్లిక్ అయ్యింది. సో ఇప్పుడు జన నాయకుడు మీద అంచనాలతో పాటు ఒత్తిడి కూడా ఉంటుంది. పాట ఎలా ఉందనేది కాసేపు పక్కనపెడితే జన నాయకుడు ఎంతో కొంత భగవంత్ కేసరి రీమేకనే ప్రచారం నెలల నుంచి జరుగుతూనే ఉంది. సంక్రాంతికి వస్తున్నాం ఈవెంట్ లో నటుడు వీటి గణేష్ ఇదే విషయాన్ని నొక్కి చెబితే అనిల్ రావిపూడి మధ్యలో అడ్డుపడి ఏదో మేనేజ్ చేశాడు. ఇప్పుడీ సాంగ్ లో విజయ్, పూజా హెగ్డే, మమిత బైజు డాన్స్ చేయడం చూస్తుంటే బాలకృష్ణ, కాజల్ అగర్వాల్, శ్రీలీల గుర్తుకు రావడంలో ఎంత మాత్రం ఆశ్చర్యం లేదు. ఆ మధ్య వదిలిన టీజర్ లో విజయ్ ని పోలీస్ ఆఫీసర్ గెటప్ లో చూపించడం ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటే ఒక్కొక్క లింకు కనెక్ట్ అవుతుంది. ఇన్ సైడ్ టాక్ అయితే భగవంత్ కేసరిలోని కేవలం మెయిన్ పాయింట్ మాత్రమే తీసుకుని దర్శకుడు హెచ్ వినోత్ చాలా మార్పులు చేశాడట. వర్తమాన రాజకీయాలకు అనుగుణంగా పొలిటికల్ టచ్ కూడా ఇచ్చారని కోలీవుడ్ టాక్. ఒకవేళ అదే నిజమైతే విజయ్ చివరి సినిమాకు స్టోరీ లైన్ ఇచ్చిన ఘనత రావిపూడికి దక్కుతుంది. ఈ గాసిప్స్ లో ఎంతమేరకు వాస్తవం ఉందో తేలాలంటే జనవరి 9 దాకా ఆగాల్సిందే. వాయిదా వార్తలు తిరుగుతున్న నేపథ్యంలో టీమ్ వాటికీ చెక్ పెడుతూ పోస్టర్లతో పాటు పాటలో కూడా రిలీజ్ డేట్ ని మళ్ళీ ఖరారు చేసింది. సో ప్రభాస్ రాజా సాబ్ తో ఫేస్ టు ఫేస్ క్లాష్ కు రంగం సిద్ధమైనట్టే.


## జాన్వీ కపూర్ నుంచి వాటినెలా ఆశిస్తారు




సోషల్ మీడియాలో ఆసక్తికరమైన ఒక డిబేట్ జరుగుతోంది. అతిలోకసుందరి శ్రీదేవి వారసురాలు జాన్వీ కపూర్ కు తెలుగులో గ్లామర్ హీరోయిన్ పాత్రలే ఇస్తున్నారని, దేవర పెద్దిలో ఎక్కువ స్కిన్ షోనే కనిపించిందని, ఇలా అయితే తనలో బెస్ట్ నటిని చూసే అవకాశం ఎలా దక్కుతుందని ఒక వర్గం చర్చిస్తోంది. అయితే ఇక్కడో ముఖ్యమైన లాజిక్ మిస్సవుతున్నారు. ఇప్పటి జనరేషన్ జాన్వీని ప్రత్యేకంగా పెర్ఫార్మన్స్ కోసం చూడాలనుకోవడం లేదు. ఎందుకంటే టాలీవుడ్ స్టార్ హీరోలతో నటించేటప్పుడు అలాంటి స్కోప్ అరుదుగా దక్కుతుంది. అందుకే రష్మిక మందన్న గర్ల్ ఫ్రెండ్ లాంటి స్టోరీ ఓరియెంటెడ్ మూవీ చేసింది.కానీ జాన్వీ కపూర్ కు సౌత్ లో అలా సాధ్యం కాదు. ఆ మాటకొస్తే తన నటనను ఋజువు చేసుకునే సినిమాలు ఆమె హిందీలో చాలానే చేసింది. గుంజన్ సక్సేనా, మిలి లాంటివి క్రిటిక్స్ ని మెప్పించాయి కానీ కమర్షియల్ గా ఫెయిల్యూర్ గానే నిలిచాయి. కొన్ని ఓటిటిలో నేరుగా రిలీజైనా దర్శకత్వ లోపాల వల్ల నెగటివ్ ఫీడ్ బ్యాక్ తెచ్చుకున్నాయి. అక్కడే చూడనప్పుడు తెలుగులో తన నటనను ఆవిష్కరించడం కోసం డబ్బులు పెట్టే నిర్మాతలు ఎక్కడి నుంచి వస్తారు. అసలు సమస్య తల్లి శ్రీదేవితో పోల్చడం దగ్గర వస్తోంది. కానీ అప్పటి ఇప్పటి పరిస్థితులకు నక్కకు నాగలోకంకు ఉన్నంత తేడా ఉంది. రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ లాంటి టాప్ స్టార్స్ పక్కన జోడిగా నటిస్తున్నప్పుడు ఇంత కన్నా లెన్త్, స్కోప్ దొరకదు. అంతెందుకు ఆర్ఆర్ఆర్ లో అలియా భట్ ఎంతసేపు కనిపిస్తుందని టైం కౌంట్ చేస్తే మహా అయితే పావు గంట దాటదు. కానీ అది రాజమౌళి మూవీ కాబట్టి ఈ క్యాలికులేషన్లు పని చేయవు. అందరూ జక్కన్నలు కారుగా.


అందుకే జాన్వీ కపూర్ నుంచి ఇప్పటికైతే పెర్ఫార్మన్స్ గట్రా ఆశించకుండా చూసి ఎంజాయ్ చేయడమొకటే ఫ్యాన్స్ చేయగలిగింది. భవిష్యత్తులో ఎవరైనా దర్శక నిర్మాతలు తనను సోలో లీడ్ గా పెట్టి ఏదైనా కాన్సెప్ట్ ఓరియెంటెడ్ మూవీ తీసే ధైర్యం చేస్తే అప్పుడా కోరిక తీరుతుంది.

## నన్ను టార్గెట్ చేసి పరువు తీస్తున్నారు..



కొంతమంది ఆకతాయిలు సెలబ్రిటీలతు టార్గెట్ చేస్తూ మార్ఫింగ్ ఫొటోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. స్టార్ హీరోల కానుంచి హీరోయిన్ల వరకు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు.ఇటీవల చిరంజీవి కూడా మార్ఫింగ్ ఫొటోలతో ఇబ్బంది పడ్డారు. తాజాగా, ఇప్పుడు ఓ యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ కు సంబంధించిన మార్ఫింగ్ ఫొటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. అయితే ఇందులో షాకింగ్ ట్విస్ట్ ఒకటి ఉంది. ఇన్నాళ్లు ఇలా చేస్తుంది.. అబ్బాయిలే అని అంతా అనుకున్నారు. కానీ అనుపమ ఫొటోలను మార్ఫింగ్ చేసి వైరల్ చేసింది మాత్రం ఓ 20 ఏళ్ల అమ్మాయి అని తెలిసి అంతా భయపడిపోతున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ అనుపమ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ నోట్ షేర్ చేసింది. "కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో నా పోస్టులు పెడుతున్నారు. ముందు పట్టించుకోలేదు. అయితే నా ఫొటోలను మార్ఫింగ్ చేసి ఏకంగా నా కుటుంబ సభ్యులతో నా స్నేహితులకు, సెలబ్రిటీలకు కూడా షేర్ చేశారని తెలుసుకుని చాలా బాధపడ్డాను. ఆపై ఎలాంటి ఆధారాలు లేకుండానే నా గురించి తప్పుడు సమాచారం వైరల్ చేస్తున్నారు. వాటిని చూసి ఎవరో కావాలనే టార్గెట్ చేసి చేస్తున్నారని తెలుసుకున్నాను. ఒకే వ్యక్తి చాలా అకౌంట్లతో ఈ సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నట్లు తెలిసింది. నేను ఏదైనా పోస్ట్ పెట్టినా తప్పుడు కామెంట్లు చేస్తున్నారు. అందుకే నేను కేరళ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాను. వాళ్ళు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చెపట్టారు. అందులో నిజాలు బయటకు వచ్చాయి. ఇదంతా చేసింది తమిళనాడులో ఓ 20 ఏళ్ల యువతి అని తెలిసి షాక్ అయ్యాను. తన భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ఆమె వివరాలను ప్రపంచానికి చెప్పదలుచుకోలేదు. చట్టం తన పని తాను చూసుకుంటుందని వదిలేస్తున్నాను. యువత మేలుకోవాలనే ఈ విషయాన్ని చెబుతున్నా. చేతిలో ఫోన్, ఉందని సోషల్ మీడియా అకౌంట్ ఉందని ఒకరి పరువు తీసే హక్కు మీకు లేదు. ప్రజలు బాధ్యతాయుతంగా ఉండాలి. చట్టం అందరికీ సమానమే"అని రాసుకొచ్చింది. దీంతో ఈ విషయం తెలిసి యువతులు భయపడిపోతున్నారు.

## 'మోగ్లీ' టీజర్ అప్డేట్ ఇచ్చిన మేకర్స్..




ఎంతోమంది స్టార్ కిడ్స్ ఇండస్ట్రీలో రాణిస్తున్నారు. మరికొందరు తమ టాలెంట్‌తో స్టార్స్‌గానూ ఎదిగారు. ఇక ఇటీవల యాంకర్ సుమ తనయుడు రోషన్ కనకాల హీరోగా ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే.మొదటి ప్రాజెక్ట్ పెద్దగా మెప్పించలేదు. ప్రస్తుతం 'మోగ్లీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. తన రెండో ప్రాజెక్ట్‌గా రాబోతున్న ఈ చిత్రానికి నేషనల్ అవార్డు విన్నర్ సందీప్ రాజ్(%ఝఅవవజూ ఞఖ%) తెరకెక్కిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తుండగా.. ఇందులో సాక్షి సాగర్ మదోల్కర్ హీరోయిన్‌గా నటిస్తోంది. వైవా హర్ష కీలక పాత్రలో నటిస్తున్న ఈ మూవీకి కాల భైరవ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈనేపథ్యంలో.. ప్రమోషనల్ కంటెంట్ పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్న మూవీ మేకర్స్ టీజర్ రాబోతున్నట్లు ప్రకటించారు. 'మోగ్లీ' సినిమాకు సంబంధించిన టీజర్ నవంబర్ 12న రాబోతుందని వెల్లడిస్తూ.. రోషన్ కనకాల ఇంటెన్స్ లుక్‌లో ఉన్న ఆసక్తికర పోస్టర్‌ను షేర్ చేశారు. ఇందులో ఆయన హనుమాన్ గద లాకెట్‌ను చూపిస్తూ క్యూరియాసిటీ పెంచుతున్నారు. "చూచి రమ్మనా.. కాల్చి వచ్చినా.. 'మోగ్లీ'టీజర్‌తో భావోద్వేగాలతో పాటు ఓ ఉప్పెనను అనుభవించడానికి సిద్ధంగా ఉండండి" అనే క్యాప్షన్ జత చేశారు.

## మిమ్మల్ని బాధపెట్టి ఉంటే క్షమించండి..



మెగాస్టార్ చిరంజీవికి వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మ క్షమాపణలు చెప్పారు. వర్మ దర్శకత్వంలో నాగార్జున హీరోగా నటించిన ఒకప్పటి చార్ట్ బస్టర్ సినిమా శివ రీరిలీజ్ కు సిద్ధమైంది.ఈ నెల 14వ తేదీ నుండి ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిరంజీవి సినిమా చూడాలని చెబుతూ ఓ వీడియోను విడుదల చేశారు. అందులో.. తెలుగు సినిమాల్లో ట్రెండ్ సెట్టర్ సినిమా శివ అన్నారు. కొత్త ఒరవడికి ఈ సినిమా నాందిపలికిందన్నారు. ఇప్పటికీ మర్చిపోలేని కల్ట్ సీన్స్ సినిమాలో ఉన్నాయన్నారు. నాగార్జున ఈ సినిమాలో అద్భుతంగా నటించారని అన్నారు. అమల కూడా సినిమాలో అద్భుత నటనతో ఆకట్టుకోవాలన్నారు. జెన్ జీ కచ్చితంగా చూడాల్సిన సినిమా అని ప్రశంసలు కురిపించారు. అంతే కాకుండా రామ్ గోపాల్ వర్మ సినిమాలో హీరోను చూపించడమైనా, కెమెరా యాంగిల్స్ అయినా అద్భుతం అని చెప్పారు. ఆ వర్మ తెలుగు సినిమాకు భవిష్యత్ అనిపించిందని అన్నారు. చిత్రయూనిట్ మొత్తానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఇక చిరంజీవి ప్రశంసలు కురిపించడంపై వర్మ ఎక్స్ లో స్పందించారు. చిరుకు కృతజ్ఞతలు చెబుతూ.. అనుకోకుండా మిమ్మల్ని బాధపెట్టి ఉంటే క్షమించాలని కోరారు.

# గ్రామ సమస్యలను పరిష్కరించాలి.

- విద్యార్థులకు బాత్రూమ్ లేక తీవ్ర ఇబ్బందులు
- షార్ట్ సర్క్యూట్‌కు కారణం అవుతున్న ఎస్సీ కాలనీలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను మరో చోటికి మార్చాలి
- సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.
- నెట్టెంపాడు గ్రామాన్ని సందర్శించిన ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.





గద్వాల నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని నెట్టెంపాడు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను తీర్చి విద్యార్థుల భవిష్యత్తు కోసం వెంటనే మరో ముగ్గురు టీచర్లను నియమించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సమితి నాయకులతో కలిసి ఆయన నెట్టెంపాడు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎనిమిది మంది ఉండాల్సి ఉండగా కేవలం నలుగురు ఉపాధ్యాయులు మాత్రమే పనిచేస్తున్నారని దీంతో పేద విద్యార్థుల విద్యకు ఆటంకం ఏర్పడిందని తెలిపారు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు సరిపోవడం లేదని ఆర్టీఈ చట్టం ప్రకారం ఎనిమిది మంది ఉపాధ్యాయులను నియమించాల్సి ఉండగా కేవలం మూడు శాంక్షన్ పోస్టు ఉన్నాయని ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని వెంటనే మరో ముగ్గురు ఉపాధ్యాయులను నియమించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా చేయాల్సిన పనులను నిలుపుదల చేసి అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని దీంతో విద్యార్థులకు బాత్రూమ్ లేక ఆరు బయటకు వెళ్ళి మూత్ర విసర్జన వెళు_న్నారని మండిపడ్డారు అలాగే విద్యార్థులకు వాష్ రూమ్ లకు తలుపులు లేవని గదుల కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. వంట గది లేక ఆఫీస్ రూమ్ లోనే వంట ఏర్పాటు చేశారని ఇంత ఘోరమైన పరిస్థితి పాఠశాలలో ఏర్పడిందని అన్నారు. గదుల కొరత ఏర్పడడంతో ఒక్క గదిలో మూడు తరగతులు నిర్వహిస్తూ ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్నారని వెంటనే గదుల కొరతను తీర్చాలన్నారు. తాగునీటి సౌకర్యం లేక బయటి నుంచి తాగునీరు తెచ్చుకొని దాహం తీర్చుకుంటున్నామని విద్యార్థులు తెలుపగా పాఠశాల విద్యార్థుల సమస్యలపై త్వరలోనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తామంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీలు ఇస్తున్నాయని అవేవీ అమలు చేయకుండా రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నారని ఆరోపించారు అలాగే ఎస్సీ కాలనీలో విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ తో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీని ద్వారా అనేకసార్లు మూగ జీవాలు మృతి చెంది దాదాపు 2లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని అధికారులు దీనిపై దృష్టి సారించాలన్నారు. వర్షాకాల సమయంలో చుట్టుపక్కల ఉన్న ఇళ్లకు ఎర్త్ రావడం ద్వారా షార్ట్ సర్క్యూట్ వస్తుందని కాలనీవాసులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

విద్యుత్ శాఖ అధికారులు స్పందించి వెంటనే ఎస్సీ కాలనీలో ఉన్న విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ ను తొలగించి ఊరు బయటకు తరలించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ధరూరు మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, మండల ఉపాధ్యక్షులు అడవి అంజానేయులు,మునెప్ప,ఆంజనేయులు, మండల నాయకులు గుడిసె శివన్న, రమేష్, లక్ష్మన్న,మహానంది,నేతన్న, గోపాల్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతు చిత్తు తేమతో పత్తి కొనుగోలులో కొర్రీలు

- దళారులదే పెత్తనమంటూ రైతుల ఆవేదన



లక్షెట్టిపేట, నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి అమ్ముకునే అవకాశం లేకపోవడంతో అన్నదాతలు ఆవేదనకు గురవుతున్నారు. తాము చస్తే గాని పత్తిని కొనుగోలు చేయరా? ఇక్కడే ఆత్మహత్య చేసుకోవాలా? అని తమ దయనీయ పరిస్థితిని పట్టించుకునే వారే లేరంటూ మండిపడుతున్నారు. వాతావరణ ఆకస్మిక మార్పుల వలన తేమ ఏర్పడితే దానికి అన్నదాతను బలి చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం పత్తికి ప్రకటించిన మద్ధతు ధర కాకపోయినా కనీస రేటు ఎందుకు ఇవ్వడం లేదని ఆక్రోశం వెళ్ళగక్కుతున్నారు.ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వర్షానికి తడిసిన పత్తిని కూడా కొనుగోలు చేయాలని, తేమ శాతాన్ని బట్టి రైతులకు సరైన న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే. కానీ సీసీఐ అధికారులు రైతులను అధిక తేమ పేరుతో వేధిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. గత కొన్నిరోజులుగా రైతులు మిల్లుకు తీసుకువచ్చిన పత్తిని అధిక తేమ పేరుతో తూకం వేయకపోవడంతో రోడ్డు పొడవునా పత్తి లోడ్ వాహనాలు బారులు తీరాయి. తక్కువ విస్తీర్ణంలో సాగు చేసిన రైతులకు వ్యాన్ కిరాయి, వేచి ఉండే సమయం, కూలీని భరించడం తడిసిమోపెడు అవుతోంది. ఒకవైపు కొనుగోలు చేయకు మరో వైపు తమ నెంబర్ ఎప్పుడూ వస్తుందో తెలియక రైతన్నలు ఆకలి దప్పులతో మిల్లు వద్దనే పడిగాపులు కాస్తున్నారు.ఇదిలా ఉండగా తమ కంటే వెనుక వచ్చిన నెంబర్ లకు అధికారులు కాంటా చేస్తున్నారని, దళారుల ప్రమేయంతో ఇలా జరుగుతుందని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, తేమ శాతం 8 నుంచి 12 వరకు ఉంటే రూ. 8110 చొప్పున క్వింటాల్ కు చెల్లించాలి. ఒకవేళ తేమ శాతం 14 నుంచి 16 మధ్యలో ఉంటే అసలు సీసీఐ అధికారులు తమను పట్టించుకోవడం లేదని, ఒక వైపు వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ లు 12 కంటే తేమ శాతం ఎక్కువ ఉంటే కూడా కొనుగోలు చేయాలని చెప్పారని రైతులు అంటున్నారు. మంత్రి, కలెక్టర్ మాటలు ఆచరణలో ఎక్కడ కనిపించడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొందరు దళారుల వలన 13 నుంచి 16 శాతం తేమ ఉందని, పత్తిని కొనుగోలు చేయమని చెప్పడంతో రైతులు బయట ప్రైవేట్ వ్యక్తులకు రూ. 6000 నుంచి రూ. 6500 వరకు తప్పనిసరి పరిస్థితిలో అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారు. రైతులకు అండగా నిలువాల్సిన సీసీఐ అధికారులు తమను పట్టించుకోవడం లేదని, పైగా ప్రైవేట్ వ్యక్తుల పత్తి కొనుగోలుకు సహకరిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా కొందరు రాజకీయ నాయకులు, పలుకుబడి కలిగిన వ్యక్తులు తెచ్చిన పత్తిని వెంటనే తూకం వేసి, సీసీఐ అధికారులు మిగతా రైతులను పడిగాపులు కాసేలా చేస్తున్నారని కొందరు రైతులు బాహాటంగా విమర్శిస్తున్నారు.తమకు చదువు రాకపోవడంతో తేమకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియజేయకుండానే సంతకం చేయాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నట్లు మీడియాకు తెలిపారు. కాగా,ఈ విషయమై మార్కెట్ కమిటీ కార్యదర్శి రాజేశ్వర్ ను వివరణ కోరగా, కేవలం కొనుగోలు కేంద్రం ఓపెనింగ్ రోజు మాత్రమే తేమ శాతం 12 కంటే ఎక్కువ ఉంటే కూడా కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు.ఇప్పుడు అలా కొనుగోలు చేయలేమని వెల్లడించారు. రైతులు ఆరోపణల్లో నిజం లేదని కొట్టిపారేశారు.

## పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని ఎఎఎం సబ్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్.పుట్ట మహేందర్ .




నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): ధర్మసాగర్ మండలంలోని పెద్ద పెండ్యాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ,ధర్మసాగర్ ముందు నల్ల రిబ్బన్లు ధరించి మధ్యాహ్నం లంచ్ అవర్ లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ముందట నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు... ఈ సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పెద్ద పెండ్యాల వైద్యాధికారి డాక్టర్. పుట్ట.మహేందర్ రావు మాట్లాడుతూ... సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం సమాన పనికి సమానగ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. గత 2 నెలల వేతనాలు (సెప్టెంబర్ మరియు అక్టోబర్) వేతనాలు చెల్లించకపోవడంతో ఉద్యోగులు పస్తులు ఉంటూ కుటుంబాన్ని పోషించుకోలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల లాగానే వీరికి కూడా ప్రతినెలా 1వ తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు , చెల్లించని పక్షాన ఈ నెల 17 నవంబర్ 2025 సోమవారం రోజున ఉదయం 11 గంటలకు హైదరాబాద్ కమీషనర్ కార్యాలయం హైదరాబాద్ కోటి వద్ద మహాధర్నా చేస్తామని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాము.. పల్లె దవాఖాన కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరు పేద, మధ్య తరగతి చెందినవారు.

ప్రతి నెలా 1వ తేదీన జీతం అందితే తప్ప వారి కుటుంబాలు నడవని పరిస్థితి లేదు. గత 2 నెలలు గా జీతాలు అందకపోవటంతో ఉద్యోగులు పరిస్థితి దయానీయంగా ఉన్నది. ఇంటి కిరాయిలు, పిల్లల ఫీజులు, కుటుంబ పోషణ కష్టంగా ఉన్నది. ఇట్టి విషయమై గతంలో అనేక సందర్భాలు లో జిల్లా స్థాయి అధికారులకు వినతులు ఇవ్వటం జరిగింది. కాని నేటి వరకు కూడా జీతాలు అందలేదు.పై సమస్యలు వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. కావున సహృదయముతో అలకించి మా సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోగలరని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఏ.ఎన్.ఎమ్. రజిత, ఆశా కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పూర్తిగా ఆరిన పత్తిని కూడా కొనడం లేదు.

- తప్పని సత్తయ్య (లక్ష్మిపూర్)



లక్షెట్టిపేట, నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): పత్తిని పూర్తిగా ఆరబెట్టుకొని తెచ్చిన కూడా తేమశాతం ఎక్కువగా వచ్చింది అంటూ మా పత్తిని కొనడం లేదు. ఎండిన పత్తిని కూడా తేమ పేరుతో వెనుకకు పంపిస్తున్నారని అన్నారు. కానీ దళారులు తెచ్చిన పత్తిని మాత్రం కొనుగోలు చేస్తూ, రైతులు తెచ్చిన పత్తిని తేమ పేరుతో వెనుకకు పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తేమ శాతాన్ని పరిశీలించి ఒకసారి 14, మరోసారి 15 అని చెప్పి మీ పత్తిని కొనుగోలు చేయమని రిటర్న్ పంపించడం జరుగుతుందని సంతకం పెట్టమని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు చొరవ తీర్చుకొని రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

## జన్నారం మండల ఇన్చార్జి ఏఓ గా అంజిత్ కుమార్



జన్నారం, నవంబర్ 10(వుదయం విలేకరి) జన్నారం మండల ఇంచార్జ్ వ్యవసాయ శాఖ అధికారిగా గొర్ల అంజిత్ కుమార్ సోమవారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.దండేపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారిగా పనిచేస్తున్న ఆయనను జన్నారం ఏవోగా నియమిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.ఇంతకాలం ఇక్కడ పని చేసిన మండల వ్యవసాయ శాఖ అధికారిణి సంగీత ఇన్ సర్వీస్ కింద పీజీ చదువుకోవడానికి రెండేళ్ల పాటు సెలవుపై వెళ్ళినందున ఆమె స్థానంలో దండేపల్లి ఏవో కు బాధ్యతలను అప్పగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు, విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు.కల్తీ, నకిలీ విత్తనాల పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏఓ కు మండల ఏఈవోలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రి ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



ఖానాపూర్, నవంబర్ 10(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం లోని పెంబి మండలంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని ఖానాపూర్ ఎమ్మెల్యే వేడుమ బొజ్జు పటేల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు సోమవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేసి రోగుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. ప్రభుత్వం అన్ని విధాలుగా సదుపాయాలు కల్పిస్తుందని రోగులకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉంటూ వైద్యం చేయాలన్నారు.ఆ తరవాత స్వయంగా ఎమ్మెల్యే బీపీ చెకప్ చేసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రయివేటు ఆసుపత్రి లకు ధీటుగా ప్రభుత్వ హాస్పిటల్స్ ని అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎయంసి చైర్మన్ భూషణం,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



బెల్లంపల్లి, నవంబర్ 10, (వుదయం ప్రతినిధి): 2025-26 సంవత్సరానికి గాను వరి ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా రైతుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతు సంక్షేమం కోసం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగంగా రైతుల సౌకర్యం కొరకు కంట్రోల్ రూమ్ నం.6303928682 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో 1967, 1800 4250 0333 నెంబర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు అవసరమైన కొనుగోలు కేంద్రాల సమాచారం అందించడంతో పాటు, కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, తేమ యంత్రాలు ఇతర అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జన్నారం ఎఫ్ ఆర్ ఓ గా లక్ష్మీనారాయణ



జన్నారం, నవంబర్ 10(వుదయం విలేకరి): జన్నారం అటవీ రేంజ్ అధికారిగా లక్ష్మీనారాయణ బాధ్యతలు స్వీకరించారు.ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ మమత నుండి ఆయన బాధ్యతలను స్వీకరించారు.కేవలం ఒక నెల రోజులపాటు ఇంచార్జ్ ఎఫ్ ఆర్ ఓ గా మమత బాధ్యతలు నిర్వర్తించారు. లక్ష్మీనారాయణ గతంలో జన్నారం ఎఫ్ ఆర్ ఓ గా పనిచేసి సెలవుపై వెళ్లాడు. కాగా సోమవారం రోజున స్థానిక అటవీ రేంజి కార్యాలయంలో పూర్తి రేంజ్ అధికారి బాధ్యతలను చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ కలప రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీనారాయణకు పలువురు అటవీ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## సూరారం సబ్‌స్టేషన్‌లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



లక్షెట్టిపేట, నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్ అందించడానికి లక్షెట్టిపేట మండలంలోని సూరారం సబ్ స్టేషన్ లో అదనంగా 5ఎమ్ఏ పవర్ గల ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశామని మంచిర్యాల ఎస్పీడీసీఎల్ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ జాడే ఉత్తమ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తక్కువ వోల్టేజీ తో వ్యవసాయ విద్యుత్ మోటార్లు కాలిపోకుండా ఉండడానికి అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశామన్నారు. రైతులు ఆర్థికంగా నష్టపోకుండా, నాణ్యమైన విద్యుత్ అందేలా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ ఎం ఏ కైసర్, డిఈ బానోత్ రాజన్న, ఎం ఆర్ టి ఏ డి ఈ శరత్ కుమార్, లక్షెట్టిపేట ఏ డి ఈ ప్రభాకర్ రావు, అబ్దుల్ కలీం, ఏఈ గణేష్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలి

**- జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు**



నారాయణపేట టౌన్ నవంబర్ 10( వుదయం ప్రతినిధి): బాల్య దశ నుండి విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించేటట్టుగా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం గోవిందరాజులు విద్యార్థులకు సూచించారు. పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్ నారాయణపేటలో పాఠశాలలో టీ శాట్, టీఎస్ జిహెచ్ఎంఏ సంయుక్త ఆధ్వర్యంలో మండల స్థాయిలో విజేతలైన విద్యార్థులందరికీ వ్యాసరచన , ఉపన్యాసం క్విజ్ పోటీలలో జిల్లాస్థాయిలో ప్రతిభా పాటవా పోటీ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఈఓ విచ్చేసి విద్యార్థులలో అణగిమణిగి ఉన్న అంతర్గత ప్రతిభను వెలికితీయుటకు చక్కని అవకాశమని విద్యార్థులు అన్ని రంగాలలో ప్రతిభ సాధించాలని అన్నారు .మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యాపరమైన అంశాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ విద్యార్థులు బాల్య దశ నుండి గొప్పగా రాణించాలని సూచించారు . ఉపన్యాసం పోటీ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ విద్యాసాగర్, సీఎంఓ రాజేందర్, జిల్లా మధ్యాహ్న భోజన పథకం ఇన్చార్జి యాదయ్య శెట్టి, సెక్టోరల్ అధికారి నాగార్జున రెడ్డి, డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ భాను ప్రకాష్, టీఎస్ జిహెచ్ఎంసి జిల్లా అధ్యక్షులు నిజాముద్దీన్,ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, మండల విద్యాధికారులు బాలాజీ, కృష్ణారెడ్డి, అమీరుద్దీన్ , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ ,దత్తురావు , రిటైర్డ్ జిహెచ్ఎం జెట్టి రమేష్ , ఉపాధ్యాయ సంఘాల నాయకులు జనార్దన్ రెడ్డి, వెంకటస్వామి, నరసింహ, హైమావతి, సూర్యచంద్ర, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు క్విజ్ పోటీలో రిజ్వాన్ జెడ్పిహెచ్ఎస్ కోటకొండ, వ్యాసరచనలో కీర్తన జడ్పిహెచ్ఎస్ చిన్నపొర్ల, ఉపన్యాసంలో మహేష్ జెడ్పిహెచ్ఎస్ మొగల్ మడక విద్యార్థులు ఎన్నికైనారు . రాష్ట్రస్థాయికి ఎన్నికైన విద్యార్థులు ఈ నెల 13, 14వ తేదీల్లో టీశాట్ కార్యాలయం హైదరాబాదులో హాజరవుతారని అధ్యాపక బృందం తెలిపారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేసాము




గద్వాల నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తం 81 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గాను ఇప్పటికే 76 ప్రారంభించామని, ఇక్కడ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు వరి ధాన్యం, పత్తి, మొక్కజొన్న ,సోయా, కొనుగోలు కేంద్రాలతో పాటు అకాల వర్షాలతో రైతుల పంటలు దెబ్బ తినడం, ఇతర అంశాలపై సోమవారం హైదరాబాద్ సచివాలయం నుంచి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పలు శాఖల ఉన్నతాధికారులు అన్ని జిల్లాల కలెక్టర్లతో, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్సో సమీక్షించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 8452 ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గాను ఇప్పటికే 6838 ప్రారంభించగా, మిగిలిన కేంద్రాలు కూడా త్వరలోనే ప్రారంభించాలని ఆదేశించారు. ఆయా పిపిసిల వద్ద గత ఏడాది వచ్చిన సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఈ సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ధాన్యం నిలువ చేసేందుకు గోదాముల కొరత లేకుండా అదనపు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వాతావరణ శాఖ అధికారుల అంచనా ప్రకారం నవంబర్ 20వ తేదీన సైక్లోన్ ప్రభావంతో వర్షాలు పడే అవకాశం ఉన్నందున ధాన్యం తడిసిపోకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడి క్లీనర్స్, గన్ని సంచులు, తదితర కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆన్లైన్ ప్రొక్యూర్మెంట్ మేనేజ్మెంట్ సిస్టంతో ధాన్యం అమ్మిన 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అకాల వర్షాలతో చాలా జిల్లాల్లో తీవ్రంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పత్తి తేమ శాతం, స్లాట్ బుకింగ్ నిబంధనలతో కాటన్ రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నట్లు చెప్పారు. సిసిఐ నిబంధనల ప్రకారం ప్రస్తుతం పత్తి కొనుగోలు సజావుగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ, పత్తి స్లాట్ బుకింగ్ ప్రకారం ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు చేయడం జరుగుతుందని, కొనుగోలు విధానంలో మొదట రోజుకు ఒక ఎకరాకు 12 క్వింటాళ్లు కొనుగోలు చేస్తుండగా, ప్రస్తుతం ఏడు క్వింటాల్ కు తగ్గించడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలియజేశారు. ఇప్పటికీ జిల్లాలో రెండు పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా మరొక కేంద్రం కూడా త్వరలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మానవపాడు కలుకుంట్ల క్యాతుర్ వద్ద మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, అలంపూర్, ఐజ, కలుగొట్ల లో కూడా త్వరలో కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారి స్వామి కుమార్, మేనేజర్ విమల, జిల్లా ఇన్చార్జి వ్యవసాయ అధికారి జగ్గు నాయక్, మార్కెటింగ్ అధికారిని పుష్పమ్మ, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, కోఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటేశ్వరరావు, డిఆర్డిఏ ఏపీడి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల పట్ల సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలి జుబేర్ పాషా



గజ్వేల్, 10 నవంబర్ (వుదయం ప్రతినిధి): మైనారిటీలు అంటే కాంగ్రెస్ అని, కాంగ్రెస్ లేనిదే ముస్లిం లు లేరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని రేవంత్ రెడ్డి మైనార్టీల పట్ల చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని ముస్లింలకు క్షమాపణ చెప్పాలని బీఆరెస్ రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు జుబేరు పాషా మరియు పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా డిమాండ్ చేశారు. సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆరెస్ రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు జుబేర్ పాషా మీడియా సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మైనారిటీల పాత్ర కీలకమైందని కొనియాడారు. గత బీఆరెస్ హయాంలో హోమ్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రిగా చేసి మైనారిటీలను గౌరవించ్చిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లింలకు ఒరిగిందేమి లేదని, గొప్పలు తప్ప ఎలాంటి పథకాలను మైనారిటీల కోసం అందించలేదన్నారు ఎంతో మంది సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఉండగా ఎలాంటి అనుభవం లేని అజారుద్దీన్ను మంత్రిగా చేసిందని, కేవలం జూబ్లీహిల్స్ బై ఫోల్ లో మైనారిటీల మెప్పు కోసం ఆ పార్టీ యత్నిస్తుందని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ బై పోల్లో బిఆర్ఎస్ మాంగాటి సునీత గెలుపు ఖాయం అని ధీమావ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాజా విరాసద్ అలీ, సయ్యద్ యూసఫ్ ఉద్దీన్, మాజీ కోఆప్షన్లు ఇక్బాల్, పర్వేజ్ ఉమర్, గులాం, మాజీ ఎంపిటిసి రియాజ్,అహ్మద్, వాజిద్, జమీల్, అల్తాఫ్, బాబా, షేర్ అలీ, పాషా, నవాజ్, జహంగీర్ , అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని కలిసిన డిఎంహెచ్ ఓ డాక్టర్ సంధ్య కిరణ్



గద్వాల నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): సోమవారం రోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల జిల్లా నూతనంగా డిఎంహెచ్ ఓగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సంధ్య కిరణ్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అభినందనలు తెలిపారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన డిఎంహెచ్ ఓ డాక్టర్ సంధ్య కిరణ్ కు అన్ని విధాలా సహకారం అందిస్తామని అన్నారు ఈ సందర్భంగా గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో వివిధ ప్రాంతాలలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన అనుభవం గల డాక్టర్ సంధ్య కిరణ్ నాయకత్వంలో జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో డిఎంహెచ్ ఓ డాక్టర్ సంధ్య కిరణ్ తమ వంతు కృషి చేస్తారని తాము నమ్ముతున్నామన్నారు. డిఎంహెచ్ ఓ డాక్టర్ సంధ్య కిరణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ సంధ్య కిరణ్ మాట్లాడుతూ ప్రజలందరి సహకారంతో ఈ ప్రాంతంలో సామాజిక సామరస్యాన్ని, ప్రజాసేవ కొరకై అంకితభావంతో పనిచేస్తానని డాక్టర్ సంధ్య కిరణ్ స్పష్టం చేశారు.

# భక్తిశ్రద్ధలతో ముగిసిన సాయిబాబా బ్రహ్మోత్సవాలు



బొల్లారం నవంబర్10(వుదయం ప్రతినిధి): బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని కేబీఆర్ కాలనీ సాయి సన్నిధి ఆలయంలో ద్వాదశ బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిశాయి. బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు ఆలయ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డీ కుటుంబ సభ్యులతో కలిసి సమర్థ సద్గురు సాయినాధుని మూలమంత్రం హోమాలు నవగ్రహ హోమాలు సుదర్శన హోమం దుర్గా హోమం తోపాటు త్రిశూల స్నానం పూజలను ఆలయ అర్చకులు నాగార్జున ఆచార్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేద మంత్రాలతో ఆలయ ప్రాంగణాలు దద్దరిల్లిపోయాయి. భక్తులు సాయిబాబాను దర్శించుకొని తరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి నాయకులు నరేందర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు మహిళా భక్తులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రం, గోదాంలకు స్థలం కేటాయించాలని రైతుల వినతి




గుమ్మడిదల నవంబర్ 10(వుదయం ప్రతినిధి) గుమ్మడిదల మండలంలోని రైతు సంఘం నాయకులు కొనుగోలు కేంద్రం, గోదాంల నిర్మాణం కోసం తహసీల్దార్ పరమేశంకి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో విన్నవించారు. రైతుల అభ్యర్థనపై స్పందించిన తహసీల్దార్ పరమేశం గుమ్మడిదల గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 109లో సర్వే నిర్వహించి, సుమారు 10 ఎకరాల భూమిని , కొనుగోలు కేంద్రానికి మరియు గోదాంల నిర్మాణానికి కేటాయించనున్నట్లు తెలిపారు. ఎంపీడీవో ఉమాదేవి, ఏవో శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, రైతుసంఘం అధ్యక్షులు అమ్మగారి సదానందరెడ్డి, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ములగోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ మద్దుల బాల్ రెడ్డి, పడమటిలక్ష్మారెడ్డి, జయపాల్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# ఆలయ చైర్మన్ కు స్వాగతం పలికిన దేవాలయ సిబ్బంది



గద్వాల నవంబర్10 (వుదయం ప్రతినిధి):మల్దకల్ ఆదిశిలా క్షేత్రంలోశ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వ్యవస్థాపక వంశీయులు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు గత జూన్ నెలలో అమెరికా వెళ్ళగా సోమవారం మాతృ దేశమైన ఇండియా రాగా ఆయనకు తాటికుంట మధుసూదన్ రెడ్డి, రామచంద్రారెడ్డి,వీరయ్య, అశోక్, శ్రీనివాసులు,ఆరిగిద్ద రాముడు,వీరారెడ్డి,దేవాలయ సిబ్బంది శీను,చక్రి,ఉరుకుంద,కృష్ణ అభిమానులు పూలమాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.

# ప్రముఖ కవి అందెశ్రీ మరణం పట్ల గద్వాల అఖిలపక్షం తరపున సంతాపం



గద్వాల నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): గద్వాల పట్టణంలోని కృష్ణవేణి చౌక్ లో సాయంత్రం తెలంగాణ గీతా రచయితకు ఘన నివాళులు ప్రజాసంఘాల నాయకులు అర్పించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గీతాన్ని రాసిన అందెశ్రీకి నివాళులు అర్పించడం అంటే ఆయన తన జీవితములో పాటించిన నిక్కచ్చితనం అక్షరాన్ని అమ్ముకోకపోవడం పాలకవర్గాల పంచన చేరి వంచించకపోవడం లాంటి గొప్ప సుగుణాలను ఆయన పాటించాడు ఆయన ఆశయాన్ని ఆయన కలలుగన్న తెలంగాణను నిర్మించడానికి పునరంకితం కావాలని ఆయన సాహిత్యానికి చేసిన సేవకు ఎన్నో పురస్కారాలు లభించాయని ఒక మామూలు పల్లెటూరు అబ్బాయి పశువులు కాసిన అబ్బాయి మానవత్వం గురించి ప్రశ్నిస్తుంటే ఈ సమాజం తలెత్తుకొని తిరగలేకపోయింది మాయమైపోతున్నడన్న మనిషన్నవాడు అని గుండెను పిండే గీతం మనిషిలోని విషయ వలయాన్ని ఛేదించడానికి ఆయన చేసిన ప్రయత్నం అంతా కాదు కొమ్మ చెక్కితే బొమ్మర కొలిసి మొక్కితే అమ్మ రా అంటూ ప్రకృతిని ఆరాధిస్తూ రాసిన గీతం ఉద్రూతలూగింది తెలంగాణ ఉద్యమానికి ఆయన రచించిన గేయాలు ఉద్యమాన్ని రగిలించడానికి ఉపయోగపడిన విషయం అందరికీ తెలిసిందే మొత్తం రాష్ట్రం ఆయన గేయాన్ని రాష్ట్ర గేయంగా ప్రకటించింది అంటే ఎంతటి మహోన్నత గేయాన్ని రచించాడు మనకందరికీ తెలుసు ఆయన మరణం తెలంగాణకు సాహిత్యానికి తీరని లోటని ఆయన సాహిత్యాన్ని కొనియాడారు ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకటరాములు, మధుసూదన్ బాబు, ఆర్ మోహన్, బి.ఆంజనేయులు సిపిఐ, సిపిఎం వెంకటస్వామి, శంకర ప్రభాకర్, ఎం వాల్మీకి ,డ్యాం వెంకటన్న, కురువపల్లయ్య, సి ఐ టి యు నరసింహ, బి ఆర్మీ మేళ్లచెరువు వర్షిత్, స్వేరోస్ కరుణాకర్, టీవీవి నాగన్న, నందిన్న వెంకటేశు,బి. పరమేష్ కొండపల్లి తదితరులు పాల్గొన్నారు

# కోకో లో రాష్ట్ర స్థాయి అవార్డు కైవసం చేసుకున్న లహరి




కల్వకుర్తి నవంబర్ 10 (వు దయం ప్రతినిధి) ఈనెల ఏడు నుంచి తొమ్మిది వరకు పెద్దపల్లి జిల్లాలో జరిగిన స్టేట్ మీట్ 58వ సీనియర్ పురుషులు మహిళల ఖోఖో ఛాంపియన్షిప్ అంతర్ జిల్లాల ఖోఖో క్రీడల్లో పాల్గొన్న కల్వకుర్తి ప్రాంత ముద్దుబిడ్డ లహరి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మహిళల జట్టు బ్రాంజ్ మెడల్ ను కైవసం చేసుకుంది. ఖోఖో స్టేట్ బెస్ట్ డిపెండర్ అవార్డును దక్కించుకున్న ఈ సందర్భంగా మూడు రోజులపాటు జరిగిన క్రీడల్లో హోరా హోరిగా పాల్గొని జిల్లాకు కల్వకుర్తి ప్రాంతానికి గుర్తింపు తెచ్చిన క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సెక్రెటరీ, స్టేట్ ఖోఖో అసోసియేషన్ ట్రెజరర్ విలియం, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఖోఖోఅసోసియేషన్ ట్రెజరర్ మధు కుమార్ ఆర్గనైజర్ గోకమళ్ళ రాజు పీడీలు పురణ్ చంద్, ప్రకాష్, జగన్, రూప క్రీడల్లో క్రీడల్లో క్రీడల్లో క్రీడల్లో క్రీడల్లో క్రీడల్లో క్రీడల్లో క్రీడల్లో రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న కోచ్ లు మేనేజర్ లు బాల్ రాజ్, శ్రీశైలం, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



ధర్మపురి నవంబర్ 10(వుదయం విలేకరి):ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో రేకుర్తి వారి సౌజన్యంతో సోమవారం ఎస్ హెచ్ గార్డెన్ లో డా. భాస్కర్ మడేకర్,రేకుర్తి వైద్యశాల వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభిం చింది. ఈ శిబిరంలో సుమారు100 మంది పాల్గొన్నారు.రేకుర్తి హాస్పి టల్ సిబ్బంది ప్రభాకర్ సహాయం తో శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరిని పరీక్షించి అందులో 47 మందికి మోతే బిందువును గుర్తించి శస్త్ర చికిత్స అవసరమని వారిని గుర్తించి హాస్పిటల్ బస్సు లో తీసుకొని వెళ్లడం జరిగింది. పరీక్షలు నిర్వహించిన తదుపరి వారికి శస్త్ర చికిత్సలు జరిపి తిరిగి బుధవారం వారిని రేకుర్తి బస్సులోనే ధర్మపురిలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి మధ్యాహ్నం ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో సభ్యుల సహ కారంతో పులిహోర పంపిణీ కార్య క్రమం చేపట్టడం జరిగింది. ఈ శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ఎటువంటి ఖర్చు లేకుండా ఉచి తంగా నేత్ర శస్త్ర చికిత్సలు జర పడం జరుగుతుంది. ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్పర్సన్ పిన్న.శ్రీనివాస్, అధ్యక్షుడు మామిడాల రవీందర్, సెక్రటరీ నర్సరావు,కోశాధికారి వప్పుల శ్రీనివాన్,డా. రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్లు వొజాల. మోహన్, రంగ హరినాథ్,కట్ట.శ్రీహరి,ఎల్సి ఎఫ్ కోఆర్డినేటర్ రాపర్తి నరస య్య,క్లబ్ అడ్మినిస్ట్రేటర్ కొండ వినయ్ కుమార్,అప్పల రాజ లింగం తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీ మరణం తెలంగాణ గొంతుకకు తీరని లోటు



గజ్వేల్, 10 నవంబర్ (వుదయం ప్రతినిధి):సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలో సోమవారం అంబేద్కర్ స్టార్చ్ దగ్గర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అందెశ్రీ ఎల్లయ్య ఆత్మ శాంతికి చేకూరాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్, దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి, డి బిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ, మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి, హంస జిల్లా అధ్యక్షుడు బండారు దేవేందర్ సిఐటియు సంద బోయిన ఎల్లయ్య బీసీ సంఘాల నాయకుడు కానుగుల రమణాకర్, సీనియర్ జర్నలిస్ట్ అశోక్ ,బీసీ సంఘ నాయకుడు బాకీ స్వామి, డి బిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు ఆయన చిత్రపటానికి పులమలు వేసి నివాళులర్పించరూ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాహితీ శిఖరం, ప్రజల కవి అందెశ్రీ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని, ఆవేదనను కలిగించింది. ఆయన మరణం సాహితీ లోకానికే కాదు%ా%మన అంధరికి తీరని లోటు.తెలంగాణ ఉద్యమంలో తన అక్షరాన్ని ఇంధనంగా మార్చి ప్రజల్లో నిత్య చైతన్యాన్ని జ్వలింపచేసిన గొప్ప యోధుడు అందెశ్రీ.నిత్యం పేదల పక్షాన గొంతుక వినిపించిన నిస్వార్థ తెలంగాణ మట్టి మనిషి.అందెశ్రీ భౌతికంగా మన మధ్య లేకపోయినా తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతమైన "జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం" గేయంగా నిత్యం ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో కిషోర్, రమేష్, గణేష్, వంశీ, కేదార్ చారి, ప్రజా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.